

పురాతనమైన సమస్తరోగాలకు

ఆయుర్వేద చికిత్స

మూల వ్యాధి, తెల్లమచ్చలు,పక్షవాతములతోపాటు అన్ని రకాల రోగాలకు వనమూలికలతో వైద్యంచేయబడును.

శ్రీ దత్తత్రిలింగేశ్వరాలయము

నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar | సంపుటి :25 | సంచిక :57 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు | మంగళవారం 07 జూలై 2026 | పేజీలు :12 | వెల రూ5 /-


## కేంద్ర కేబినెట్ విస్తరణకు బ్రేక్....

**న్యూఢిల్లీ, జూలై 6:**పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి ముందే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ప్రధాని నరేంద్ర మోదీ చేస్తారని జోరుగా ప్రచారం జరిగింది. మోదీ తన టీమ్‌ను పూర్తిస్థాయిలో మార్చేస్తారని, పనితీరు సరిగ్గా లేని మంత్రులను తొలగించి కొత్త ముఖాలకు, ముఖ్యంగా ఎన్డీయే కూటమి భాగస్వామ్య పక్షాలకు పెద్దపీట వేస్తారని అనుకున్నారు. అయితే, శనివారం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వర్షాకాల సమావేశాల అధికారిక షెడ్యూల్‌ను ప్రకటించడంతో.. ఢిల్లీ పొలిటికల్ సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి. పార్లమెంట్ వేదికగా అత్యంత కీలకమైన సెషన్ నడవబోతున్న తరుణంలో.. ఈ లోపు క్యాబినెట్ విస్తరణ చేపట్టే సాహసం ప్రధాని మోదీ చేయడం లేదని, ఈ మార్పు చేర్పుల



ప్రక్రియను ఆయన వ్యూహాత్మకంగా - మిగతా3లో

## మెట్రో ముందుకు సాగనివ్వండి..

**హైదరాబాద్, జూలై 6:**హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్–II విస్తరణ పనులకు అవసరమైన అనుమతులు మంజూరు చేయడంతో పాటు, మెట్రో ఫేజ్–Iను తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులకు లేఖలు రాశారు. ఈ మేరకు కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, కేంద్ర బొగ్గు– గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిలకు సీఎం రేవంత్ రెడ్డి విడివిడిగా లేఖలు రాసి పంపారు. ఇటీవల ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన ఉన్నత స్థాయి సమావేశాల్లో తీసుకున్న కీలక నిర్ణయాలను ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.గత సమావేశాల నిర్ణయాల ప్రకారం.. మెట్రో ఫేజ్–I ఆస్తుల విలువను నిర్ధారించడం, అధిక వడ్డీ రుణాల పునర్వ్యవస్థీకరణ బాధ్యతలతో



పాటు, హైదరాబాద్ మెట్రో - మిగతా3లో

## కాళేశ్వరం పేరుతో కేటీఆర్ డ్రామాలు చేస్తున్నారు..



### మంత్రి సీతక్క ఎద్దేవా

**మహబూబాబాద్, జులై 6 :** మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం పేరుతో ఆయన డ్రామాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈరోజు (సోమవారం) మహబూబాబాద్‌లో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. కేటీఆర్‌కు అధికార దాహమే తప్ప... ప్రజలపై ప్రేమ లేదని విమర్శించారు.పదేళ్లు అధికారంలో ఉండి ఆయన ఏం చేశారని మంత్రి ప్రశ్నించారు. కాళేశ్వరం కట్టింది.. కూలిపోయింది బీఆర్ఎస్ హయాంలోనే అని ప్రస్తావించారు. కాళేశ్వరం పేరుతో లక్షన్నర కోట్లను వృథా చేశారని ఆరోపించారు. మళ్లీ అధికారం కావాలంటున్నారని.. ఆ ప్రాజెక్టులో నీటిని నిల్వచేస్తే పరివాహక గ్రామాలన్నీ కొట్టుకుపోవాలని కేటీఆర్ చూస్తున్నారా..? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు.

## తెలంగాణ పర్యాటక శాఖపై సీఎం రేవంత్ దృష్టి

### పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు..

**హైదరాబాద్:** తెలంగాణ పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కీలక చర్యలు చేపట్టారు. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం క్యాంపస్‌లో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై వారికి కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని పర్యాటక ప్రాంతాలపై ఫుల్ ఫోకస్ పెట్టారు ముఖ్యమంత్రి. గొల్కొండ సమీపంలోని తారామతి బారాదరిని టూరిజం ప్రాంతంగా మరింత అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దుర్గం చెరువును పూర్తి స్థాయి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లను ఆధునీకీకరించాలని ఆదేశించారు. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం కింద వికారాబాద్‌ను అభివృద్ధి చేయాలన్నారు. వికారాబాద్‌లోని వీరభద్రస్వామి దేవాలయాన్ని డెవలప్ చేసి యాదాద్రి తరహాలో ఆలయానికి కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు.క్యూర్ పరిధిలోని అటవీ శాఖ భూములను పర్యాటక శాఖతో కలిసి ఎకో టూరిజంగా అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. గుర్రంగూడ ఎకో పార్క్ తరహాలో భాగ్యనగరంలో ఎకో పార్కులను తీర్చిదిద్దాలని ఆజ్ఞాపించారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ భూములను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలన్నారు. అర్బన్ ఫారెస్ట్ తరహాలో ఏర్పాట్లు చేయాలని, ఆ ప్రాజెక్టుల కోసం ప్రత్యేక అధికారిని నియమించి పనులను ముమ్మరం చేయాలన్నారు. పురానాపూల్ హెరిటేజ్ బ్రిడ్జిలను అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని, బ్రిడ్జిలపై పర్యాటకుల కోసం ఏర్పాట్లు



చేయాలని సూచించారు. అవకాశం ఉంటే ట్రాఫిక్‌ను మళ్లించి పర్యాటకులకు అవకాశం కల్పించాలన్నారు ముఖ్యమంత్రి. డిసెంబరులో నిర్వహించే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌పైనా కసరత్తు ప్రారంభించాలని, సమ్మిట్ కోసం శాఖల మధ్య సమన్వయం కోసం కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. కాగా, ఈ సమీక్షా సమావేశానికి సీఎం సలహాదారు రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, టూరిజం సెక్రటరీ వాణి ప్రసాద్, టూరిజం కార్పొరేషన్ ఎండీ గౌతమి హాజరయ్యారు.



## కాళేశ్వరం అవినీతిపై మౌనం ఎందుకు..?

**హైదరాబాద్, జూలై 6:**జనసంఘ్ స్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తదితర నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. దేశ సమైక్యత కోసం ముఖర్జీ చేసిన త్యాగాలు మరువలేనివని ఈ సందర్భంగా నేతలు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పొలిటికల్ డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. జాతీయ డ్యాం భద్రతా సంస్థ హెచ్చరించినా మరమ్మతులు చేపట్టకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకుంటే.. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఆ అవినీతిపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని నిలదీశారు.మరోవైపు హైడ్రా కూల్చివేతల తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. హైడ్రా కేవలం పేదల ఇళ్లను టార్గెట్ చేస్తోందని... ఎంఐఎం నేతలకు చెందిన ఫాతిమా విద్యాసంస్థల అక్రమ కట్టడాలపై కోర్టులు తప్పుబట్టినా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

## కాళేశ్వరం చుట్టూ రాజకీయాలు

**కరీంనగర్, జూలై 6:**తెలంగాణలో వర్షాకాలం ప్రారంభమై గోదావరి నదిలోకి వరద నీరు వచ్చి చేరుతున్న తరుణంలో.. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు చుట్టూ మళ్లీ రాజకీయం వేడెక్కింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నేపల్లి పంప్‌హౌస్‌లోని మోటార్లను తక్షణమే ఆన్ చేసి, ఎగువన ఉన్న రిజర్వాయర్లకు నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేస్తూ.. భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన బృందంతో కలిసి మేడిగడ్డ పర్యటనకు సిద్ధమయ్యారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతాంగానికి నీరందించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ఈ టూర్‌ను ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేసింది.గోదావరిలోకి భారీగా ఇన్–ఫ్లో వస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై ఉన్న రాజకీయ కక్షతోనే కాళేశ్వరం మోటార్లను ఆన్ చేయడం లేదని కేటీఆర్ మండిపడుతున్నారు. కన్నేపల్లి పంప్‌హౌస్‌లోని మోటార్లు సురక్షితంగా ఉన్నాయని, వాటిని ఆన్ చేసి నీటిని పంప్ చేస్తే ఎండిపోతున్న ఆయకట్టుకు ప్రాణం పోయవచ్చని బీఆర్ఎస్ వాదిస్తోంది. కేసీఆర్ నిర్మించిన మహా అద్భుత ప్రాజెక్టును పనికిరానిదిగా చిత్రీకరించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందని, దీనిని ఎండగట్టడానికే తాము



క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్తున్నట్లు కేటీఆర్ వర్గం స్పష్టం చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం - మిగతా3లో

## వారం రోజుల పాటు ప్రాజెక్టును కేసీఆర్ కు అప్పగించండి...

### నీరు అందించి చూపిస్తాం: కేటీఆర్



**హైదరాబాద్, జూలై 6:**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాళేశ్వరం పర్యటనలో ఉద్రిక్తత నెలకొంది. హైదరాబాద్ నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కన్నెపల్లి పంప్‌హౌస్‌కు వెళుతున్న కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతల కాన్వాయ్‌ను పోలీసులు పలుచోట్ల అడ్డుకునే ప్రయత్నం చేయడంతో వాగ్వాదం జరిగింది. కాళేశ్వరం వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించుకుని బీఆర్ఎస్ నేతలు పంప్‌హౌస్ వైపునకు దూసుకెళ్లారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో భయం మొదలైందని, అందుకే తమ పర్యటనను అడ్డుకుంటోందని విమర్శించారు. లక్ష క్యూసెక్కుల గోదావరి జలాలు వృథాగా సముద్రంలోకి పోతుంటే, ఎగువన ఉన్న మిడ్ మానేరు, కాళేశ్వరం సహా ఏ రిజర్వాయర్‌లోనూ నీరు లేదని అన్నారు. దీంతో రైతులు విత్తనాలు కూడా వేయలేని దుస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.”కన్నెపల్లి పంప్‌హౌస్‌లోని మోటార్లు ఆన్ చేస్తే తెలంగాణ మొత్తం సస్యశ్యామలం అవుతుంది. మాజీ సీఎం కేసీఆర్ ఆ విధంగా ప్రాజెక్టును డిజైన్ చేశారు. ప్రభుత్వానికి చేతకాకపోతే వారం రోజుల పాటు ప్రాజెక్టును కేసీఆర్‌కు - మిగతా3లో

## ఇక రేవంతు... రంగంలోకి...

**హైదరాబాద్ , జూలరై 6:**31 నెలలుగా ప్రభుత్వాన్ని నడిపిస్తున్న రేవంత్ సర్కారుకు చిన్ని చిన్న ఇబ్బందులు.. ఇరుకున పడిన సందర్భాలు ఉన్నప్పటికి.. తాజాగా రెండు అంశాల మీద ఆయన ప్రభుత్వం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటుందన్న భావన అంతకంతకూ పెరుగుతోంది. అయితే.. ఈ రెండు అంశాల్ని ముఖ్యమంత్రి రేవంత్ కాకుండా..ఆయన మంత్రివర్గంలోని ముఖ్యమైన నేతలు టేకప్ చేయటం గమనార్హం. ఆసక్తికర



అంశం ఏమంటే.. వారం వ్యవధిలోనే ఒకటికి మూడు అంశాలకు సంబంధించి విపక్షం సంధిస్తున్న అస్త్రాలకు సరైన రీతిలో సమాధానాలు చెప్పే పరిస్థితి లేదన్న మాట బలంగా వినిపిస్తోంది గురుకులాల టెండర్లకు సంబంధించి.. అందులో జరిగినట్లుగా బీఆర్ఎస్ అగ్రనేతలు ఆరోపిస్తున్న భారీ స్కాం అంశం రేవంత్ సర్కార్ ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ అంశంపై బహిరంగ చర్చకు సవాలు విసరటం.. - మిగతా3లో

## సంపాదకీయం

# ముప్పేట దాడిలో పాకిస్తాన్

పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్‌లో దశాబ్దాలుగా కొనసాగుతున్న స్వాతంత్ర్య ఉద్యమం ఇప్పుడు కొత్త రూపం తీసుకుంది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) పాకిస్తాన్ భద్రతా దళాలను మాత్రమే కాకుండా, చైనా ప్రయోజనాలను కూడా నేరుగా లక్ష్యంగా చేసుకుంటోంది. ఇటీవలి దాడులు ఈ మార్పును స్పష్టంగా చూపిస్తున్నాయి. చైనా--పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ (సీపీఈసీ) ప్రాజెక్టుల భద్రతపై ఇది తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతోంది.గ్వాదర్ పోర్టు సమీపంలోని జివానీ ప్రాంతంలో జరిగిన ఇటీవలి ఘటనలో బీఎల్ఏ పాకిస్తాన్ సైన్యానికి చెందిన రాడార్ స్టేషన్, ఎయిర్ స్టేషన్ ఔట్‌పోస్టుపై దాడి చేసింది. ఈ ప్రాంతానికి సమీపంలో చైనాకు సంబంధించిన స్థావరం ఉండటం వల్ల ఈ దాడి చైనాపై కూడా ఉద్దేశపూర్వకంగా జరిగినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. గ్వాదర్ పోర్టుకు సుమారు 60 కిలోమీటర్ల దూరంలో జరిగిన ఈ దాడి, హోర్ముజ్ జలసంధికి సమీపంలో ఉండటం వల్ల వ్యూహాత్మక ప్రాధాన్యతను సంతరించుకుంది. బీఎల్ఏ మందుగుండు వాహనంతో ఆత్మాహుతి దాడి చేసినట్లు సమాచారం. దీంతో పాకిస్తాన్ భద్రతా దళాల్లో భారీ ప్రాణనష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఇంతకు ముందు బీఎల్ఏ నాలుగైదు ప్రధాన వంతెనలను పేల్చివేసి, ఇప్పుడు తీర భద్రతా దళాలపై కూడా దాడులు చేస్తోంది. బీఎల్ఏ తన స్వంత నేవీ ఫోర్స్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు ప్రకటనలు వచ్చాయి. గతంలో కోస్ట్ గార్డ్ సిబ్బందిపై దాడులు జరిపి, ముగ్గురిని చంపినట్లు బీఎల్ఏ పేర్కొంది.చైనా ఇప్పటికే పాకిస్తాన్ భద్రతా ఏర్పాట్లపై నమ్మకం కోల్పోయి, తన స్వంత రక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకుంది. అయినప్పటికీ, ఇలాంటి ఘటనలు చైనా పెట్టుబడుల భద్రతను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. చైనా--పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌లో కీలక భాగం. గ్వాదర్ పోర్టు ద్వారా చైనాకు అరేబియన్ సముద్రంలో ప్రత్యక్ష ప్రవేశం లభిస్తుంది. ఈ ప్రాంతంలో దాడులు పెరగడం వల్ల ప్రాజెక్టుల అమలు ఆలస్యం కావడం, ఖర్చులు పెరగడం, పెట్టుబడిదారుల నమ్మకం తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. బీఎల్ఏ దాడులు ఇప్పుడు చైనా నియంత్రణలో ఉన్నట్లు భావించే ప్రాంతాల్లోకి విస్తరించాయి. ఇది చైనా ప్రణాళికలను భంగపరచడమే కాకుండా, పాకిస్తాన్‌తో చైనా సంబంధాలను కూడా పరీక్షిస్తోంది. చైనా ఇప్పటికే ఉలిక్కిపడి, భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేసుకుంటోంది.బీఎల్ఏ దాడులు ఇప్పుడు మరింత సంఘటితంగా, వ్యూహాత్మకంగా మారాయి. గ్వాదర్ పోర్టును తదుపరి టార్గెట్‌గా ఎంచుకోవచ్చని చర్చలు జరుగుతున్నాయి. బీఎల్ఏ తన దాడుల వీడియోలు, సాక్షాలతో సహా విడుదల చేస్తోంది. దీని వల్ల ప్రచారం విస్తృతంగా వ్యాపిస్తోంది. అయితే పాకిస్తాన్ అధికారులు ఈ ఘటనల గురించి బహిరంగంగా మాట్లాడడం లేదు. పత్రికల్లో కూడా విస్తృతంగా కవరేజ్ రావడం లేదు. ఇది ప్రభుత్వం దాడుల పరిమాణాన్ని తక్కువ చేయడానికి లేదా చైనా పెట్టుబడులపై నమ్మకం కల్పించడానికి చేస్తున్న ప్రయత్నంగా కనిపిస్తోంది. అయినప్పటికీ, బీఎల్ఏ ప్రచారం వల్ల వాస్తవాలు సామాజిక మాధ్యమాల్లో వ్యాపిస్తున్నాయి.ఈ దాడుల నేపథ్యంలో అమెరికా బలూచ్ ఉద్యమానికి మద్దతు ఇస్తోందన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇది చైనా ప్రభావాన్ని అడ్డుకోవడానికి భాగంగా ఉండవచ్చని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇవి ఇప్పటికి అనుమానాలే. చైనా బలూచిస్తాన్ నుంచి వెళ్లిపోవాలనే ఉద్దేశంతో బీఎల్ఏ ఈ దాడులు చేస్తోందని కూడా భావన ఉంది. గ్వాదర్ పోర్టు, సమీప ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు కొనసాగితే, చైనా తన ప్రాజెక్టులను పునఃసమీక్షించవచ్చు లేదా భద్రతా ఖర్చులను బాగా పెంచవచ్చు.బలూచిస్తాన్ సమస్య ఇప్పుడు స్థానిక స్థాయిని దాటి ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలను కలిగిస్తోంది. చైనా, పాకిస్తాన్ మధ్య సంబంధాలు బలంగా ఉన్నప్పటికీ, భద్రతా సవాళ్లు రెండు దేశాలను కూడా ఒత్తిడిలోకి తెస్తున్నాయి.జైష్ ఎ మహ్మద్‌కు కేటాయించిన భూమి సుమారు 5 ఎకరాలు. ఒక ఎకరం సుమారు 4,800 గజాలకు సమానం కాబట్టి మొత్తం స్థలం 24,000 గజాలు అవుతుంది. సాధారణంగా ఒక వ్యక్తిని సమాధి చేయడానికి 6 గజాలు సరిపోతాయని పరిగణిస్తే, ఈ భూమిలో సుమారు 4 వేల మంది వరకు సమాధి చేయవచ్చు. ఇంత పెద్ద ప్రాంతాన్ని కేటాయించడం సాధారణం కాదు. ఇది భవిష్యత్తులో ఎక్కువ సంఖ్యలో మరణాలను ఊహించి లేదా ఇప్పటికే జరిగిన పెద్ద నష్టాలను సూచిస్తోంది.ఈ సమాధి స్థలాలు ఆపరేషన్ సిందూర్ అనే సైనిక చర్యతో నేరుగా ముడిపడి ఉన్నాయి. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం లష్కర్ ఎ తోయిబా, హిజ్బుల్ ముజాహిద్దీన్, జైష్ ఎ మహ్మద్‌తోపాటు మరో రెండు ఉగ్రవాద సంస్థలకు చెందిన మొత్తం 11 స్థావరాలపై దాడి చేసింది. బ్రహ్మోస్ క్షిపణులు ఉపయోగించి ఈ దాడులు నిర్వహించారు. నివేదికల ప్రకారం వందల మంది ఉగ్రవాదులు ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఉమర్ అనే ఒక్క వ్యక్తి మాత్రమే బతికి ఉన్నట్లు సమాచారం.ఈ వైరల్ ఫొటోలు, స్థల కేటాయింపులను పరిశీలిస్తే ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాద సంస్థలపై ఎంత బలమైన దెబ్బ తగిలించిందో అర్థమవుతుంది. ఒక్క జైష్ ఎ మహ్మద్‌కే 5 ఎకరాలు కేటాయించడం, మిగతా సంస్థలకు ప్రత్యేక స్థలాలు ఇవ్వడం. ఇవి అన్నీ ఒకేసారి జరిగిన పెద్ద మరణాలను సూచిస్తున్నాయి. 4 వేల మంది వరకు సమాధి చేయగల స్థలం కేటాయించడం అంటే ఆ సంస్థలు తమ సభ్యులను కోల్పోయిన స్థాయి చాలా ఎక్కువగా ఉందని చెప్పవచ్చు. బ్రహ్మోస్ వంటి అధునాతన క్షిపణులతో ఏకకాలంలో బహుళ స్థావరాలపై దాడి చేయడం భారత సైన్యం యొక్క ఖచ్చితత్వం, సామర్థ్యం, ఉగ్రవాద వ్యతిరేక నిబద్ధతను చూపిస్తోంది. ఒక్క ఉమర్ మాత్రమే బతికి ఉండటం మిగతా వారందరూ ఆ దాడిలో చనిపోయినట్లు స్పష్టం చేస్తోంది. ఇది పాకిస్తాన్ భూభాగం నుంచి నడిచే ఉగ్రవాద కార్యకలాపాలకు తీవ్రమైన ఎదురుదెబ్బగా మారింది.అవి ఆపరేషన్ సిందూర్ విజయం, ఉగ్రవాద సంస్థలకు కలిగిన భారీ నష్టానికి సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ఇలాంటి చర్యలు సరిహద్దు ఉగ్రవాదాన్ని అరికట్టడంలో భారత్ తీసుకుంటున్న చర్యల ప్రభావాన్ని మరింత స్పష్టంగా చూపుతాయి.బీఎల్ఏ దాడులు ఇలాగే కొనసాగితే, సీపీఈసీ ప్రాజెక్టుల వేగం మందగించడం, ప్రాంతీయ అస్థిరత పెరగడం తప్పదు. ఈ పరిస్థితి బలూచిస్తాన్‌లోని స్థానిక గుర్తింపు, వనరుల పంపిణీ సమస్యలను పరిష్కరించకపోతే, మరింత తీవ్రమవుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# రకింగ్ కొత్త వ్యాయమం


**హైదరాబాద్, జూలై 6:**ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతిరోజూ వాకింగ్ చేసే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అయితే ఇటీవల ఫిట్‌నెస్ ప్రపంచంలో 'రకింగ్ ' అనే కొత్త వ్యాయామ విధానం ట్రెండ్ అవుతోంది. సైనికులు ఎన్నో ఏళ్ళుగా అనుసరిస్తున్న ఈ పద్ధతి ఇప్పుడు సాధారణ ప్రజల్లోనూ ప్రాచుర్యం పొందుతోంది. ఈ పద్ధతి పాటించడం వల్ల సాధారణ వాకింగ్ కంటే ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఫిట్‌నెస్ నిపుణులు చెబుతున్నారు. అసలేంటీ రకింగ్? దీనిని ఎలా చేయాలి?రకింగ్ అనేది వీపుపై బరువున్న బ్యాక్‌ప్యాక్ ధరించి నడిచే వ్యాయామం. ఇందులో శరీర సామర్థ్యానికి తగ్గట్టుగా బ్యాగ్‌లో బరువు పెట్టుకుని నిర్ణీత దూరం లేదా సమయం పాటు నడుస్తారు. ఇది కార్డియో వ్యాయామంతో పాటు కండరాలపై కూడా ప్రభావం చూపే ఫుల్ బాడీ వర్కౌట్‌గా పరిగణిస్తారు. సాధారణ వాకింగ్‌లో శరీర బరువును మాత్రమే మోస్తూ నడుస్తాం. కానీ రకింగ్‌లో అదనపు బరువును మోయాల్సి ఉండటంతో కాళ్లు, నడుము, వీపు, భుజాలు, పొత్తికడుపు కండరాలు మరింతగా పనిచేస్తాయి. దీనివల్ల శరీరం ఎక్కువ శక్తిని వినియోగించి ఎక్కువ క్యాలరీలను ఖర్చు చేస్తుంది. అందుకే తక్కువ సమయంలోనే మంచి ఫిట్‌నెస్ ఫలితాలు కనిపించే అవకాశం ఉంటుంది.రకింగ్ వల్ల గుండె వేగం క్రమంగా పెరిగి రక్త



ప్రసరణ మెరుగుపడుతుంది. దీని వల్ల గుండె కండరాలు బలపడటంతో పాటు హృదయ సంబంధిత సమస్యల ప్రమాదం తగ్గే అవకాశం ఉంటుంది. ఊపిరితిత్తుల పనితీరు కూడా మెరుగుపడి శరీరంలో ఆక్సిజన్ సరఫరా సమర్థవంతంగా జరుగుతుంది.బరువు తగ్గాలనుకునే వారికి రకింగ్ మంచి ఎంపికగా నిపుణులు సూచిస్తున్నారు. అదనపు బరువును మోస్తూ నడవడం వల్ల సాధారణ వాకింగ్‌తో పోలిస్తే ఎక్కువ క్యాలరీలు ఖర్చవుతాయి. దీంతో కొవ్వు కరుగుదల వేగవంతమై బరువు తగ్గే ప్రక్రియకు సహాయపడుతుంది. అదే సమయంలో కండరాల బలం కూడా పెరగడం దీని మరో ప్రత్యేకత.మొదటిసారి రకింగ్ చేసే వారు భారీ బరువుతో ప్రారంభించకూడదు. వైద్యులు, ఫిట్‌నెస్ నిపుణుల సూచన ప్రకారం శరీర బరువులో 5 నుంచి 10 శాతం వరకు మాత్రమే బరువు ఉన్న బ్యాగ్‌తో ప్రారంభించడం మంచిది. ఉదాహరణకు 60 కిలోల బరువు ఉన్న వ్యక్తి 3 నుంచి 6 కిలోల బరువుతో మొదలు పెట్టవచ్చు. క్రమంగా శరీరం అలవాటు పడిన తర్వాత బరువును కొద్దికొద్దిగా పెంచుకోవచ్చు.రకింగ్ చేసే సమయంలో నాణ్యమైన బ్యాక్‌ప్యాక్‌ను ఉపయోగించాలి. బరువు రెండు భుజాలపై సమానంగా పడేలా బ్యాగ్‌ను సర్దుకోవాలి. నడుస్తున్నప్పుడు శరీరాన్ని నిటారుగా ఉంచి, సరైన భంగిమలో నడవడం అవసరం. మోకాళ్లు, నడుము లేదా వెన్నెముక సమస్యలు ఉన్నవారు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారు వైద్యుల సలహా తీసుకున్న తర్వాతే రకింగ్ ప్రారంభించాలి.ఫిట్‌నెస్‌ను మెరుగుపరచుకోవాలనుకునే వారు, బరువు తగ్గాలనుకునే వారు, సాధారణ వాకింగ్‌ను మరింత సవాలుగా మార్చుకోవాలనుకునే వారికి రకింగ్ మంచి ఎంపిక. అయితే ప్రారంభంలో తక్కువ బరువుతో, తక్కువ దూరం నడిచి క్రమంగా వ్యాయామ తీవ్రతను పెంచుకుంటేనే పూర్తి ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# అమెరికాలో 85 వేలు.. ఇండియాలో రూ. 30

**న్యూఢిల్లీ, జూలై 6:**అమెరికాకు చెందిన లిజ్ అనే మహిళ భారత వైద్య రంగానికి సంబంధించిన ఒక నగ్నసత్యాన్ని ప్రపంచం ముందు ఉంచింది. బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న తన అత్తగారి కోసం అమెరికాలో ఒక్కో టాబ్లెట్‌కు ఏకంగా 85,000 అంటే సుమారు 1,000 డాలర్లు ఖర్చు చేయాల్సి వచ్చేదని.. అదే మందుకు సంబంధించిన జనరిక్ వెర్షన్లు భారతదేశంలో కేవలం 35 నుండి 300 లకే లభిస్తుండటం చూసి ఆమె ఆశ్చర్యానికి లోనైంది. అమెరికాలో మమ్మల్ని నిలువునా దోచుకుంటున్నారు.. కానీ భారతదేశం మాత్రం తన ప్రజలకు అత్యంత చౌకగా, అందుబాటు ధరల్లో ప్రాణదాతగా నిలుస్తోంది అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయి.లిజ్ చెప్పిన ఈ మాటలు అక్షరాలా నిజం. భారతదేశాన్ని ప్రపంచానికి ఫార్మసీ రాజధాని అని పిలుస్తారు. అమెరికా వంటి పాశ్చాత్య దేశాలలో పెద్ద పెద్ద ఫార్మా కంపెనీలు తాము కనిపెట్టిన మందులపై దశాబ్దాల పాటు పేటెంట్ హక్కులను కలిగి ఉండి, వాటిని ఇష్టానుసారంగా ఖరీదైన ధరలకు విక్రయిస్తాయి. కానీ భారతదేశంలో ఉన్న పటిష్టమైన చట్టాలు, పేటెంట్ నిబంధనల సవరణల వల్ల.. అదే ఫార్ములాతో సమానమైన నాణ్యత, సామర్థ్యం కలిగిన జనరిక్ మందులను స్థానిక కంపెనీలు అతి తక్కువ ధరకే తయారు చేయడానికి వీలవుతుంది. దీనివల్ల క్యాన్సర్, కిడ్నీ, గుండె జబ్బుల వంటి ప్రాణాంతక వ్యాధుల మందులు కూడా సామాన్యుడికి అందుబాటులోకి వస్తున్నాయి. అమెరికా, బ్రిటన్ , కెనడా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో కేవలం ఒక సాధారణ డాక్టర్ అపాయింట్‌మెంట్ లేదా స్పెషలిస్ట్ కన్సల్టేషన్ కోసం వారాలు, కొన్నిసార్లు నెలల తరబడి వేచి చూడాల్సి వస్తుంది . కానీ ఇండియాలో ఆ పరిస్థితి లేదు. పాశ్చాత్య దేశాలలో ప్రభుత్వ లేదా ఇన్సూరెన్స్ పరిధిలోని హెల్త్‌కేర్ సిస్టమ్స్ పై విపరీతమైన ఒత్తిడి ఉండటం వల్ల, అత్యవసరమైతే తప్ప సాధారణ తనిఖీలకు అపాయింట్‌మెంట్లు దొరకడం గగనంగా మారుతుంది. దీనికి భిన్నంగా భారతదేశంలో ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ క్లినిక్‌లు, మల్టీ-స్పెషాలిటీ హాస్పిటళ్లు అసంఖ్యాకంగా అందుబాటులో ఉన్నాయి. ఒక రోగి ఉదయం అనుకుంటే.. మధ్యాహ్నానికల్లా దేశంలోనే అత్యుత్తమ వైద్యుడిని నేరుగా కలిసి కన్సల్టేషన్ తీసుకునే వెసులుబాటు, తక్షణ ల్యాబ్ టెస్టుల సౌకర్యం ఇక్కడ ఉంది. ఇదే కారణం వల్ల ప్రస్తుతం భారతదేశం ప్రపంచవ్యాప్తంగా మెడికల్ టూరిజం కు అతిపెద్ద హబ్‌గా అవతరించింది. అమెరికా, యూరప్, ఆఫ్రికా దేశాల నుండి వేలాది మంది విదేశీయులు కేవలం బైపాస్ సర్జరీలు, మోకాళ్ల మార్పిడి, క్యాన్సర్ చికిత్సల కోసం



ఇండియాకు వస్తున్నారు. ఎందుకంటే వారి స్వదేశాల్లో ఇన్సూరెన్స్ ఉన్నప్పటికీ అయ్యే ఖర్చుతో పోలిస్తే.. ఇండియాలో ప్రయాణ ఖర్చులు, లగ్జరీ హాస్పిటల్ స్టే, టాప్ సర్జన్ల ఫీజులు అన్నీ కలిపినా 70 నుండి 80 శాతం తక్కువ ధరకే అంతర్జాతీయ స్థాయి వైద్యం అందుతోంది. లిజ్ ఉదంతం మన దేశీయ వైద్య ఆరోగ్య వ్యవస్థ యొక్క గొప్పతనాన్ని, సామాన్యుడికి అది కల్పిస్తున్న భద్రతను మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది.

# రియాల్టీ రంగంలో కొత్త స్టార్ అలియాబాద్!

**హైదరాబాద్, జూలై 6:**సికింద్రాబాద్-కరీంనగర్ రాజీవ్ రహదారి కి ఆనుకుని ఉన్న శామీర్‌పేట సమీప అలియాబాద్ ప్రాంతం ఉత్తర హైదరాబాద్ స్థిరాస్తి మార్కెట్‌లో సరికొత్త హాట్‌స్పాట్‌గా అవతరిస్తోంది. గతంలో కేవలం ప్రసిద్ధ రత్నాలయ శ్రీ వెంకటేశ్వరస్వామి క్షేత్రంగా, ఆధ్యాత్మిక కేంద్రంగా మాత్రమే సుపరిచితమైన ఈ ప్రాంతం.. ఇప్పుడు వేగంగా పారిశ్రామిక, నివాస హబ్‌గా రూపాంతరం చెందుతోంది. ఇటీవల కాలంలో ఇక్కడ ఇంటర్నేషనల్ స్కూళ్లు, భారీ కమర్షియల్ కాంప్లెక్స్‌లు , గేటెడ్ కమ్యూనిటీ విల్లా ప్రాజెక్టులు వెలుస్తుండటంతో, రాబోయే రోజుల్లో ఇది పశ్చిమ హైదరాబాద్‌లోని మియాపూర్ రేంజ్ కమర్షియల్ వృద్ధిని నమోదు చేయబోతోందని మార్కెట్ వర్గాల తాజా కథనాలు స్పష్టం చేస్తున్నాయి.అలియాబాద్ ప్రాంతానికి ఈ స్థాయి డిమాండ్ పెరగడానికి ప్రధాన కారణం దాని అద్భుతమైన కనెక్టివిటీ, వ్యూహాత్మక లొకేషన్. శామీర్‌పేట జీనోమ్ వ్యాలీ బయోటెక్ హబ్‌కు ఇది అత్యంత సమీపంలో ఉండటం, ఐటీ రంగానికి ప్రత్యామ్నాయంగా ఇక్కడ ఫార్మా, లైఫ్ సైన్సెస్ కంపెనీలు విస్తరిస్తుండటంతో నివాస గృహాలకు గిరాకీ ఒక్కసారిగా పెరిగింది. దీనికి తోడు ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్-7 కు కొద్ది నిమిషాల దూరంలోనే ఉండటంతో.. అటు ఘటకేసర్, ఉప్పల్ వైపు, ఇటు మేడ్చల్, గచ్చిబౌలి కారిడార్లకు ప్రయాణం సులభతరమైంది. ఈ భౌగోళిక సానుకూలతలే అలియాబాద్‌ను సామాన్య ఇన్వెస్టర్లకే కాకుండా మెగా డెవలపర్లకు కూడా ఫేవరెట్ జోన్‌గా మార్చాయి.మరోవైపు, ఈ రీజియన్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం మౌలిక సదుపాయాల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించింది. రాజీవ్ రహదారిని మరింత ఆధునీకరించడం, రీజినల్ రింగ్ రోడ్ కనెక్టివిటీ ప్రతిపాదనలు ఈ ప్రాంత స్థిరాస్తి విలువకు మరింత రెక్కలు తొడిగాయి. ఒకప్పుడు కేవలం వీకెండ్



రిసార్టులకు, ఫామ్‌హౌస్‌లకు మాత్రమే పరిమితమైన శామీర్‌పేట-అలియాబాద్ బెల్ట్.. ఇవాళ కార్పొరేట్ హాస్పిటళ్లు, విద్యాసంస్థలు, వినోద కేంద్రాల ఏర్పాటుతో పూర్తిస్థాయి శాశ్వత నివాస యోగ్యమైన అర్బన్ టౌన్‌షిప్‌గా మారుతోంది.ప్రస్తుతం పశ్చిమ హైదరాబాద్‌లో ఫ్లాట్లు లేదా ప్లాట్ల ధరలు మధ్యతరగతి శ్రేణికి అందుబాటులో లేకుండా పోవడంతో, చాలామంది ఉద్యోగులు ఉత్తర కారిడార్‌లోని అలియాబాద్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఇక్కడ ఇంకా ధరలు రీజనబుల్ రేంజ్‌లోనే ఉండటం, భవిష్యత్తులో స్థిరమైన క్యాపిటల్ అప్రిసియేషన్ గ్యారెంటీగా ఉంటుందనే నమ్మకం ఉండటంతో ఓపెన్ ప్లాట్లకు, గేటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్లకు విపరీతమైన బుకింగ్స్ జరుగుతున్నాయి.

### సిటీలోనూ ఫుల్ డిమాండ్

ఐటీ కారిడార్‌లో ఐటి ప్రాజెక్టుల మందగమనం, మిగిలిపోయిన స్టాక్ అంటూ సాగుతున్న ఈ ప్రచారంపై క్రెడాయ్, నారెడ్కో లెక్కలు భిన్నమైన నిజాన్ని చెబుతున్నాయి. నెట్‌లో సర్క్యులేట్ అవుతున్న ఈ గణాంకాలు క్షేత్రస్థాయి వాస్తవాలకు చాలా దూరంగా ఉన్నాయని, కేవలం సంచలనం కోసమే ఇలాంటి తప్పుడు నెరేటివ్స్ బిల్డ్ చేస్తున్నారు హైదరాబాద్ మార్కెట్‌లో లాంచ్ అవుతున్న హై-రైజ్ ప్రాజెక్టులు, గేటెడ్ కమ్యూనిటీ టౌన్‌షిప్‌లు పూర్తిగా నిర్మాణ దశ పూర్తి చేసుకుని వినియోగంలోకి రావడానికి కనీసం 3 నుండి 5 ఏళ్ల సుదీర్ఘ సమయం పడుతుంది. బిల్డర్లు రేరా నిబంధనల ప్రకారం దశలవారీగా నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తుంటారు. ఈ క్రమంలో ప్రాజెక్ట్ ప్రారంభంలో లేదా నిర్మాణంలో ఉన్న ప్రతి ఫ్లాట్‌ను అమ్ముడుపోని ఖాళీ ఫ్లాట్ గా లెక్కగట్టడం ఏమాత్రం సరైనది కాదు. అవి భవిష్యత్తు అవసరాల కోసం పైప్‌లైన్‌లో ఉన్న సప్లై కిందకు వస్తాయే తప్ప, సిద్ధంగా ఉండి ఎవరూ కొనని ఇళ్లు కావు. మార్కెట్ పతనం అవుతోందంటూ సాగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని, మార్కెట్ ఇప్పటికీ అత్యంత స్థిరంగా , పటిష్టంగానే ఉందని డెవలపర్లు పేర్కొంటున్నారు. గత కొన్ని ఏళ్లుగా దేశంలోని ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్ అద్భుతమైన వృద్ధి రేటును నమోదు చేస్తూ వస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న వ్యాపారం మరియు రిజిస్ట్రేషన్ల వేగం కేవలం హెల్తీ మార్కెట్ కరెక్షన్‌ను మాత్రమే సూచిస్తోందని, కొనుగోలుదారులు ఎవరూ ఇలాంటి ఊహాగానాలకు లోనై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచిస్తున్నారు.నగరాభివృద్ధికి అనుగుణంగా ప్రభుత్వం మౌలిక సదుపాయాలను వేగంగా విస్తరిస్తుండటం, శాంతిభద్రతలు, ఐటీ , కమర్షియల్ స్పేస్ పరంగా వస్తున్న గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్లు హైదరాబాద్ రియాల్టీకి ఎల్లప్పుడూ రక్షణ కవచాలుగా నిలుస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. సోషల్ మీడియాలో వచ్చే నిరాధారమైన రిపోర్టులను నమ్మి నిర్ణయాలు తీసుకోవద్దని, ప్రాజెక్టుల రేరా అప్రూవల్స్, బిల్డర్ల ట్రాక్ రికార్డును పరిశీలించి కొనుగోళ్లు చేసుకోవడమే ఉత్తమం.

# జూలై 17, 18, 19 తేదీల్లో బాగేశ్వర్ సర్కార్ శ్రీ ధీరేంద్ర కృష్ణ శాస్త్రి దివ్య దర్బార్

**భక్తుల కోసం మూడు రోజుల పాటు శ్రీ హనుమాన్ కథ**

**హైదరాబాద్‌లో తొలిసారి బాగేశ్వర్ సర్కార్ శ్రీ ధీరేంద్ర కృష్ణ శాస్త్రి కార్యక్రమం**

**బ్రోచర్ ఆవిష్కరించిన హైదరాబాద్ బాగేశ్వర్ ధామ్ సేవా సమితి సభ్యులు**

హైదరాబాద్ :జూలై 17, 18, 19 తేదీల్లో బాగేశ్వర్ సర్కార్ శ్రీ ధీరేంద్ర కృష్ణ శాస్త్రి దివ్య దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా భక్తుల కోసం మూడు రోజుల పాటు శ్రీ హనుమాన్ కథ ఉంటుంది. హైదరాబాద్‌లో తొలిసారి బాగేశ్వర్ సర్కార్ శ్రీ ధీరేంద్ర కృష్ణ శాస్త్రి కార్యక్రమం నిర్వహించనున్నారు. బాగేశ్వర్ సర్కార్ శ్రీ ధీరేంద్ర కృష్ణ శాస్త్రి తొలిసారిగా హైదరాబాద్‌లో నిర్వహించనున్న మూడు రోజుల కార్యక్రమాల కోసం సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందుకు సంబంధించిన బ్రోచర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నిర్వాహకులు అంజనీ కుమార్ అగర్వాల్, సూర్య కమల్ గుప్తా, సంజయ్ అగర్వాల్, రాకేష్ జలాన్, రాకేష్ నర్సింగ్‌పురియా, సందీప్ మిత్తల్, ఘనశ్యామ్ అగర్వాల్, నవీన్ అగర్వాల్, పవన్ తిబ్రేవాల్, అంకిత్ అగర్వాల్, ధీరజ్ అగర్వాల్, రూపేష్ అగర్వాల్, శుభమ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు జూలై 17, 18, 19 తేదీలలో గగన్ పహాడ్‌లోని పురాన్ సన్స్ ఫార్మ్స్ (ప్రెస్టీజ్ సిటీ గేట్ ఎదురుగా) జరగనున్నాయి. ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని హైదరాబాద్ బాగేశ్వర్ ధామ్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వచ్ఛంద సేవకుల సమావేశంలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు పాటించాల్సిన నియమాలు, సేవా విధానాలు, బాధ్యతల గురించి వారికి విపులంగా వివరించారు. పురాన్ సన్స్ ఫార్మ్స్‌లో పండిత్ సంజయ్ శర్మ ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. అనంతరం జరిగిన స్వచ్ఛంద సేవకుల సమావేశంలో కన్వీనర్ అంజనీ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఇంతటి భారీ స్థాయిలో ఈ తరహా ఆధ్యాత్మిక కార్యక్రమం తొలిసారిగా నిర్వహించబడుతోందన్నారు. అందరూ సమష్టిగా కృషి చేసి ఈ కార్యక్రమాన్ని చారిత్రాత్మక విజయంగా నిలపాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎవరిది నిజం...
# తెలంగాణ అప్పుల ఎంత

**హైదరాబాద్, జూలై 6:**తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పుల లెక్కలపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ యుద్ధం ముదిరింది. ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆరోపిస్తుంటే, మరోవైపు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమే రికార్డు స్థాయిలో అప్పులు చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తోందని బీఆర్ఎస్ ఎదురుదాడికి దిగుతోంది. అసలు రాష్ట్ర అప్పులు రూ.1.86 లక్షల కోట్లా? లేక రూ.8.21 లక్షల కోట్లా? అనే గందరగోళం ప్రజల్లో నెలకొంది. ఇరు పార్టీలు సాక్ష్యాధారాలు, ఆర్బీఐ లెక్కలను తెరపైకి తెస్తూ తామే కరెక్ట్ అని వాదిస్తున్నాయి.మాజీ ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ఆర్బీఐ గణాంకాలను, స్వయంగా ముఖ్యమంత్రి అసెంబ్లీలో చేసిన ప్రకటనలను ఉటంకిస్తూ కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన వాదన ప్రకారం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు భారీగా అప్పులు చేసింది. మంత్రి జూపల్లి కృష్ణారావు వాట్సాప్ లేఖ ప్రకారం ఈ అప్పు రూ.1,77,058 కోట్లు కాగా, 2026 జూన్ 30 నాటికి ఆర్బీఐ అధికారిక లెక్కల ప్రకారం అది రూ.1,86,067 కోట్లకు చేరింది. వివిధ మార్గాల ద్వారా ఈ ప్రభుత్వం మొత్తంగా రూ.4.5 లక్షల కోట్ల వరకు అప్పులు చేసిందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో నేరుగా తీసుకున్న రుణాలు, ప్రభుత్వ గ్యారెంటీతో పొందిన కార్పొరేషన్ రుణాలు కలిపి మొత్తం రూ.4.17 లక్షల కోట్లు మాత్రమేనని అసెంబ్లీ వేదికగా తాము నిరూపించామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. 2026 మార్చి 18న అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఎఫ్ఆర్బీఎం, ఇతర అన్ని రకాల రుణాలు కలిపి రాష్ట్ర అప్పులు రూ.3,47,294 కోట్లుగా ప్రకటించారని, మరి ఇప్పుడు డిప్యూటీ సీఎం ఏకంగా రూ.8.21 లక్షల కోట్లు అని ఏ విధంగా చెప్తారని హరీశ్‌రావు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు సందర్భాన్ని బట్టి అబద్ధపు లెక్కలు మారుస్తున్నారని ఆయన విమర్శించారు.మరోవైపు డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బీఆర్ఎస్ ఆరోపణలను పూర్తిగా తిప్పికొట్టారు. గత ప్రభుత్వం అబద్ధాల పునాదులపై నడిచిందని, సోషల్ మీడియా వేదికగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. 2014 నుంచి 2023 వరకు కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం వివిధ బ్యాంకులు, సంస్థలు, కార్పొరేషన్ల ద్వారా తెచ్చిన రుణాలు, చెల్లించాల్సిన బకాయిలు అన్నీ కలిపి రాష్ట్రంపై ఏకంగా రూ.8,21,651 కోట్ల భారీ భారాన్ని మోపిందిని చెప్పారు. గత ప్రభుత్వం దాదాపు 10 శాతం వరకు అధిక వడ్డీకి అడ్డగోలుగా రుణాలు తెచ్చిందని భట్టి విక్రమార్క



ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక రూ.34 వేల కోట్లుగా ఉన్న వార్షిక వడ్డీ భారాన్ని ప్రణాళికాబద్ధంగా రూ.11 వేల కోట్లకు తగ్గించామని, ఇప్పటికే రూ.2.08 లక్షల కోట్ల పాత అప్పుల బకాయిలను చెల్లించామని వెల్లడించారు.ఇరుపక్షాల వాదనలను పరిశీలిస్తే, లెక్కల వైరుధ్యం ఎక్కడ వస్తోందో స్పష్టమవుతుంది. బీఆర్ఎస్ కేవలం బడ్జెట్ పరిధిలోని అప్పులు, ఎఫ్ఆర్బీఎం పరిమితులను మాత్రమే ప్రామాణికంగా చూపిస్తోంది. అందుకే వారి లెక్క రూ.3.47 లక్షల కోట్ల నుంచి రూ.4.17 లక్షల కోట్ల మధ్య ఉంటోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం బడ్జెటేతర రుణాలు, అంటే కాళేశ్వరం, మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టుల కోసం వివిధ కార్పొరేషన్ల పేరిట తెచ్చిన అప్పులు, సివిల్ సప్లైస్ బకాయిలు, పవర్ డిస్కామ్‌ల నష్టాలు, ఇతర పెండింగ్ బిల్లులన్నింటినీ కలిపి సుమారు రూ.8.21 లక్షల కోట్లుగా లెక్కిస్తోంది.సాంకేతికంగా ఆర్బీఐ నిబంధనల ప్రకారం నేరుగా రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో ఉన్న అప్పుల విషయంలో బీఆర్ఎస్ చూపిస్తున్న రూ.1.86 లక్షల కోట్ల తాజా అప్పుల గణాంకాలు, గత అంచనాలు వాస్తవమే అయినప్పటికీ.. కార్పొరేషన్ల గ్యారెంటీల ద్వారా రాష్ట్రంపై పడిన పరోక్ష అప్పుల భారాన్ని పరిగణనలోకి తీసుకుంటే కాంగ్రెస్ చెబుతున్న రూ.8.21 లక్షల కోట్ల సంఖ్య కూడా వాస్తవ ఆర్థిక భారాన్ని ప్రతిబింబిస్తోంది.

**2014 జూన్ 2న రూ.72,658 కోట్ల అప్పు**

మొదటగా, 2014 జూన్ 2న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పుడు, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం జనాభా ప్రాతిపదికన తెలంగాణ వాటాగా వచ్చిన ప్రారంభ అప్పు రూ.72,658 కోట్లు. అప్పట్లో తెలంగాణ మిగులు బడ్జెట్ కలిగిన రాష్ట్రంగా పటిష్టమైన ఆర్థిక స్థితితో ప్రస్థానాన్ని ప్రారంభించింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేళ్ల పాలన ముగిసి, డిసెంబర్ 2023లో వారు దిగిపోయే నాటికి రాష్ట్ర అప్పులు ఊహించని స్థాయికి చేరాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన అధికారిక శ్వేతపత్రం ప్రకారం.. బడ్జెట్ రుణాలు, ప్రభుత్వ గ్యారెంటీలతో కార్పొరేషన్లు కాళేశ్వరం, పవర్ ఫైనాన్స్ వంటివి తెచ్చిన బడ్జెటేతర రుణాలు అన్నీ కలిపి మొత్తం అప్పు రూ.6,71,757 కోట్లకు చేరింది.ఇక గత రెండున్నరేళ్లుగా అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత అప్పు చేసిందనే దానిపై ఇరు పార్టీల మధ్య పెద్ద యుద్ధమే నడుస్తోంది. మార్చి 2026 బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సర్వే 2026 నివేదిక ప్రకారం.. డిసెంబర్ 2025 నాటికి తెలంగాణ రాష్ట్రం , దాని అనుబంధ సంస్థల మొత్తం అప్పుల భారం రూ.8 లక్షల కోట్లకు చేరింది. అంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన రెండేళ్ల కాలంలో రాష్ట్రం , దాని కార్పొరేషన్ల ద్వారా సుమారు రూ.3,19,179 కోట్ల కొత్త రుణాలను సేకరించారు.

**పాత అప్పులు తీర్చామంటున్న కాంగ్రెస్**

ఇక్కడే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ముఖ్యమైన ఆర్థిక పద్దును తెరపైకి తెస్తోంది. తాము తెచ్చిన రూ.3.19 లక్షల కోట్ల రుణాలలో సింహభాగం సొమ్మును పాత అప్పులు తీర్చడానికే ఉపయోగించామని ప్రభుత్వం చెబుతోంది. గడిచిన రెండేళ్లలో పాత అప్పుల అసలు, వడ్డీల రూపంలో ఏకంగా రూ.3,04,202 కోట్లను తిరిగి చెల్లించినట్లు అధికారిక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇందులో కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గతంలో తెచ్చిన రూ.44,000 కోట్ల రుణాల క్లియరెన్స్ కూడా ఉంది.తెలంగాణ రాష్ట్రంపై నేడు ఉన్న సర్వసమ్మతమైన, అధికారికమైన మొత్తం అప్పుల భారం రూ.8 లక్షల కోట్లు. రాజకీయ నేతలు కేవలం పబ్లిక్ డెట్ ప్రస్తుతం సుమారు రూ.5.03 లక్షల కోట్లు మాత్రమే చూపిస్తున్నారు. కానీ కార్పొరేషన్ల గ్యారెంటీ అప్పులను కూడా కలిపితేనే అసలైన రూ.8 లక్షల కోట్ల నిజం బయటపడుతుంది. గత ప్రభుత్వం భారీ ప్రాజెక్టుల కోసం అప్పులు చేస్తే.. ప్రస్తుత ప్రభుత్వం ఆ పాత అప్పుల రీస్ట్రక్చరింగ్ , వడ్డీలు కట్టడానికే మళ్లీ కొత్త అప్పులు చేయాల్సి వస్తోందని, ఈ చక్రబంధం నుండి తెలంగాణ ఆర్థిక వ్యవస్థ తేరుకోవడానికి మరికొన్నేళ్లు పడుతుందని భావిస్తున్నారు.ఎవరు కరెక్ట్ అన్నది వారు ఏ అప్పులను ప్రామాణికంగా తీసుకుంటున్నారనే దానిపైనే ఆధారపడి ఉంది. ఏదేమైనా, ఈ లెక్కల లడాయి తేలాలంటే ఇరుపక్షాలు సవాళ్లకు పరిమితం కాకుండా, ఒకే వేదికపై శ్వేతపత్రాలతో బహిరంగ చర్చకు రావలసి ఉంది.

## కాళేశ్వరం దోషులను శిక్షించండి కానీ ప్రజలను కాదు

**రైతులను శిక్షించే అధికారం నీకు లేదు రేవంత్ రెడ్డి.**

**ఎల్ నినో వల్ల కరువు వస్తే హైదరాబాద్ కి తాగునీళ్లు కూడా ఉండవు.**

**బేషజాలకు పోకుండా పంపింగ్ మొదలుపెట్టాలి:ఎంపి**

**హైదరాబాద్:** కాళేశ్వరంపై కమిటీలు, కమీషన్ల రూపంలో చర్చోపచర్చలు జరిగాయి అవి పక్కన పెడితే. కన్నెపల్లి పైన ఉన్న అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి డ్యాములు, పంప్ హౌస్లు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయి. కన్నేపల్లి పంప్ హౌస్లో అడ్వాంటేజ్ ఏంటంటే 50 వేల క్యూసెక్కుల నీళ్లు వచ్చిన పంప్ హౌస్ లోపలికి నీళ్లు వస్తాయి. వాటిని పంప్ చేయవచ్చుని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు.సోమవారం అయన మీడియాతో మాట్లాడారు.ఈటల మాట్లాడుతూ ఇప్పుడు లక్ష క్యూసెక్కుల నీళ్లు సముద్రంలో కలుస్తున్నాయని వార్తలు వస్తున్నాయి.. మరోపక్క కరువు రాబోతుంది అనే వార్తలు కూడా వస్తున్నాయి కాబట్టి. బేషజాలకు పోకుండా.. ఎవరిది తప్పు.. ఎవరు దుర్మార్గులు.. అని చర్చ పెట్టకుండా.. కోట్ల రూపాయలతో కట్టబడ్డ ప్రాజెక్టులను ఉపయోగించుకోవాలి. వర్షాలు లేక రైతు విత్తనాలు కూడా వేసుకోలేని పరిస్థితి ఉంది. హైదరాబాదు లాంటి నగరాలు తాగే నీటి కోసం కృష్ణా గోదావరి మీదనే ఆధారపడి ఉన్నాయి. కాబట్టి నీళ్లను పంప్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను. అటు



ప్రభుత్వం ఇటు బిఆర్ఎస్ నాయకులను చూసాము ఇప్పుడు కావాల్సింది విమర్శలు కాదు. ప్రాజెక్టు కుంగిపోయింది, నీళు నిలవనిది వాస్తవం. కన్నేపల్లి కెపాసిటీ 2 ఎవీజ లు అంటే ఇరవై ఐదు వేల క్యూసెక్కుల నీళ్లు వస్తె పని చేస్తాయి కాబట్టి వెంటనే పంపింగ్ మొదలు పెట్టాలి. విచారణ జరిపించండి దోషులను శిక్షించండి కానీ ప్రజలను శిక్షించవద్దు. తెలంగాణ ప్రజలను రైతాంగాన్ని శిక్షించే అధికారం నీకు లేదు. రేవంత్ రెడ్డి విశాల దృక్పథంతో ఆలోచన చేయండి. ఆ ప్రభుత్వం చేసింది కాబట్టి నేను చేయను అనే పద్ధతి తప్పు. ఆరోగ్యశ్రీ పథకాన్ని అప్పటి రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన మంచి పథకం కాబట్టి అన్ని ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. పంట కొనుగోలు కోసం డి సెంట్రలైజ్డ్ పర్చేజ్ సిస్టం ని ఏ ప్రభుత్వం వచ్చినా అమలు చేస్తున్నాము. ఫీజు రీయింబర్స్ ఆచరిస్తున్నాం. అలాగే కాళేశ్వరం పథకం కూడా వినియోగించుకోవాలని అన్నారు. కాలేశ్వరం కుంగిపోయినది ఒక్క బ్యారేజ్ మాత్రమే కాదు దానిలో చాలా ప్యాకేజీలు ఉన్నాయి.. అది కుంగిపోయిందని పేరు చెప్పి మిగతా వాటిని కూడా వినియోగించుకోకపోవడం సరికాదు. మూర్ఖంగా వ్యవహరించవద్దు. తక్షణమే రిపేర్ చేసి నీళ్లు పంపు చేయాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

## వారం రోజుల పాటు ప్రాజెక్టును కేసీఆర్ కు అప్పగించండి...

- మొదటి పేజీ తరువాయి

అప్పగించండి, రైతులకు నీరందిస్తాం" అని కేటీఆర్ సవాల్ విసిరారు. రైతులకు నీళ్లిస్తే యూరియా, మద్దతు ధర, బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే భయంతోనే సీఎం కావాలనే నీటిని వృథా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని, తమను అడ్డుకోవడం ద్వారా తన అసమర్థతను బయటపెట్టుకుంటోందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీటిని వృథాగా సముద్రంలోకి వదులుతోందని ఆరోపిస్తూ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని వివరించేందుకు కేటీఆర్ ఈ పర్యటన చేపట్టారు. సుమారు 40 కార్లతో కూడిన కాన్వాయ్‌ను వరంగల్ జిల్లా పెంబర్తి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఇంత పెద్ద కాన్వాయ్‌కు అనుమతి లేదని చెప్పగా, కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాసేపు వాగ్వాదం అనంతరం కాన్వాయ్ ముందుకు సాగింది.

**నీళ్లొదలండి... ఏదైనా అయితే రాజకీయాలకు గుడ్ బై**

కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ మంత్రులు చేస్తున్న దుష్ప్రచారంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఘాటుగా స్పందిస్తూ ఛాలెంజ్ చేశారు. కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్ ఆన్ చేసి ఇతర జలాశయాలకు నీళ్లు నింపండి. ఒకవేళ దీనివల్ల ప్రాజెక్టుకు ఏమైనా ప్రమాదం తలెత్తితే బాధ్యత తీసుకుని మేం రాజకీయాల నుంచి తప్పుకుంటామంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందుకు సంబంధించి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లేఖ సైతం రాస్తారని స్పష్టం చేశారు. ఆదివారం నాడు కేటీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ నేతల బృందం ప్రొఫెసర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కన్నెపల్లి వద్ద ఉన్న లక్ష్మీ పంప్ హౌస్‌ను పరిశీలించడం తెలిసిందేజగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంపై, ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా నలుగురు మంత్రులపై విమర్శలు గుప్పించారు. 'కాళేశ్వరం ప్రాజెక్టు మోటర్లు ఆన్ చేస్తే రోజుకు 2 ఎవీజల నీటిని ఎత్తిపోయొచ్చు. మేడిగడ్డతో సంబంధం లేకుండానే నీళ్లు ఇవ్వొచ్చని చూపిస్తున్నా, రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ చంద్రబాబు స్క్రిప్ట్ ప్రకారం తెలంగాణను ఎడారిగా మార్చేందుకు నాటకాలు ఆడుతోంది. ఇకనైనా రైతుల పొట్టగొట్టే ఈ దుర్మార్గపు తీరు నశించాలని' అన్నారు. తెలంగాణలోని ఏడు జిల్లాల రైతాంగాన్ని రక్షించేందుకు తక్షణమే కాళేశ్వరం ప్రాజెక్టును వినియోగించాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ ఆదేశాల మేరకు తామంతా క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిస్థితిని సమీక్షించి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ, ప్రభుత్వ మంత్రులు బాధ్యతారాహిత్యంగా స్పందిస్తున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ బిడ్డలమన్న కనీస సోయి కూడా లేకుండా, మంత్రులు పాత రోత మాటలు, బూతు పురాణాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనికిమాలిన మాటలు తప్ప వారి వద్ద కొత్తదనం లేదని, ప్రాజెక్టును వినియోగించాలన్న ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై చేస్తున్న లక్ష కోట్ల అవినీతి ఆరోపణలను జగదీష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు గడిచినా, కనీసం 10 రూపాయల అవినీతిని కూడా నిరూపించలేకపోయారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వం వేసిన విచారణ కమిషన్ నివేదికలను కూడా కోర్టులు తిరస్కరించాయని గుర్తు చేస్తూ, ఇప్పటికైనా అనవసరపు రాజకీయ ఆరోపణలు మాని పనులపై దృష్టి సారించాలని ప్రస్తుత ప్రభుత్వానికి హితవు పలికారురాష్ట్రంలో సాగునీటి కొరతను అధిగమించడానికి తక్షణమే కన్నెపల్లి పంప్ హౌస్‌ను ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. దీనివల్ల రాష్ట్రం సస్యశామలం అవుతుందని, ముఖ్యంగా రాబోయే సూపర్ ఎల్ నినో ప్రమాదం మరియు కరువు పరిస్థితుల నుండి రైతులను కాపాడుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. కరువు వచ్చినప్పుడు ప్రజలను, రైతాంగాన్ని ఆదుకోవాలనే ప్రధాన ఉద్దేశంతోనే కేసీఆర్ కాళేశ్వరం లాంటి ప్రతిష్టాత్మక ఎత్తిపోతల ప్రాజెక్టును నిర్మించారని ఆయన గుర్తు చేశారు.గతంలో ఎన్నడూ సరిగ్గా సాగునీరు చూడని మెదక్, నల్గొండ, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ వంటి జిల్లాలకు ఈ ప్రాజెక్టు నీరు అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రాణహిత నది ఎటువంటి కరువులోనైనా ప్రజలను బతికించే జీవనది అని, అది గోదావరిలో కలిసే చోటనే కేసీఆర్ గారు ఒక గొప్ప విజన్, వ్యూహంతో ఈ ప్రాజెక్టును నిర్మించారని జగదీష్ రెడ్డి గారు వివరించారు. ప్రస్తుతం ఎస్ఆర్ఎస్పీకి నీరు రావడం ఆలస్యమయ్యే అవకాశం ఉన్నందున, కాళేశ్వరం నీటిని వినియోగించుకోవడం ఇప్పుడు అనివార్యం అన్నారు.

## కేంద్ర కేబినెట్ విస్తరణకు బ్రేక్...

- మొదటి పేజీ తరువాయి

వాయిదా వేశారని క్లారిటీ వచ్చిందికేంద్ర కేబినెట్ మార్పుచేర్పుల వాయిదా వెనుక ఒక పక్కా పొలిటికల్ టైమింగ్ దాగి ఉందని తెలుస్తోంది. జూలై 20 నుండి ప్రారంభం కానున్న సమావేశాల ముందుకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన, వివాదాస్పదమైన రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకురాబోతోంది. ముఖ్యంగా పీఎం, సీఎంల ఆటోమేటిక్ డిస్క్వాలిఫికేషన్‌కు సంబంధించిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు పై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ జూలై 17న తన నివేదికను సమర్పించనుంది. దీనితో పాటు వన్ నేషన్ -- వన్ ఎలక్షన్ బిల్లుపై కూడా ఉభయ సభల్లో వాడివేడి చర్చలు జరగనున్నాయి. ఇలాంటి అత్యంత సంక్లిష్టమైన చట్టాలు పాస్ కావాల్సిన సమయంలో క్యాబినెట్‌ను కదిలిస్తే.. ప్రయారిటీ మారిపోతుందని అనుకుంటున్నారు.పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తర్వాత, ఆగస్టు చివరి వారంలో లేదా సెప్టెంబర్ మొదటి వారంలో ఈ మెగా క్యాబినెట్ విస్తరణ , బిజెపి సంస్థాగత మార్పులు ఏకకాలంలో జరిగే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు కూడా క్యాబినెట్ విస్తరణపై మరింత పకడ్బందీగా కసరత్తు చేయాల్సిన అవసరాన్ని ప్రధానికి గుర్తుచేశాయి జూన్ చివరి వారంలో ప్రధాని మోదీ.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అవ్వడం, ఆ తర్వాత వివిధ శాఖల కార్యదర్శులతో వికసిత్ భారత్ రోడ్‌మ్యాప్‌పై సుదీర్ఘ సమీక్షలు నిర్వహించడం వెనుక.. ఏ ఏ మంత్రుల పనితీరు ఎలా ఉందో స్వయంగా నివేదికలు తెప్పించుకోవడానికేనని స్పష్టమవుతోంది. కూటమి ప్రభుత్వ మనుగడ, రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సమీకరణాలను బ్యాలెన్స్ చేయాల్సి ఉన్నందున.. తొందరపడి నిర్ణయాలు తీసుకోవడం కంటే, పూర్తి స్థాయి నివేదికలతో సెప్టెంబర్‌లో రంగంలోకి దిగడమే ఉత్తమమని ప్రధాని డిసైడ్ అయ్యారు.ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర మంత్రివర్గ మార్పులపై వెనక్కి తగ్గలేదు, కేవలం సమయాన్ని మాత్రమే మార్చారు. వర్షాకాల సమావేశాల రూపంలో విపక్షాల నుండి రాబోయే పొలిటికల్ తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొని, తమకు కావలసిన కీలక బిల్లులను పార్లమెంట్‌లో గట్టెక్కించుకోవడమే ప్రస్తుతానికి మోదీ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత. ఆ తర్వాతే.. సెప్టెంబర్ వేదికగా 'టీం మోదీ' లోకి సరికొత్త భారీ మార్పులు, భారీ చేర్పులు ఉండబోతున్నాయనేది ఢిల్లీ వర్గాల అంచనా.

## మెట్రో ముందుకు సాగనివ్వండి..

- మొదటి పేజీ తరువాయి

ఫేజ్-II విస్తరణకు అవసరమైన దీర్ఘకాలిక ఆర్థిక వనరుల సమీకరణపై సమగ్ర అధ్యయనం నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వ నోడల్ ఏజెన్సీ అయిన ఎస్‌బీఐ క్యాప్స్ ను నియమించాలని ఉమ్మడిగా అంగీకరించారు. అయితే, ఈ విషయంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ ను ఖరారు చేయకపోవడం, ఎస్‌బీఐ క్యాప్స్‌కు అధికారికంగా బాధ్యతలు అప్పగించడంలో జాప్యం జరగడంపై సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.ఈ జాప్యం వల్ల హైదరాబాద్ మెట్రో ఫేజ్-I నిర్వహణలో రోజువారీ ఇబ్బందులు, అనిశ్చితి ఎదురవుతున్నాయని, అలాగే ఫేజ్-II డీపీఆర్‌ల ఆమోదం, నిధుల సమీకరణ ప్రక్రియలు ఆలస్యమవుతున్నాయని తన లేఖల్లో రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఫలితంగా ప్రాజెక్టు వ్యయం భారీగా పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ భవిష్యత్ ప్రజా రవాణా అవసరాలకు అత్యంత కీలకమైన హైదరాబాద్ మెట్రో ఫేజ్-×× విస్తరణ పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం కాకూడదని స్పష్టం చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఈ విషయంలో ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, మనోహర్‌లాల్ ఖట్టర్‌లు వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని ఎస్‌బీఐ క్యాప్స్ నియామక ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని కోరారు.జూన్ నెలలో 23న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనం, ఫేజ్-2 విస్తరణపై కేంద్ర మంత్రులతో జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి.. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నివాసంలో దాదాపు 45 నిమిషాల పాటు కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మెట్రో ఫేజ్-1 ఆస్తుల విలువ నిర్ధారణ (వాల్యుయేషన్), స్వాధీనానికి అవసరమైన లోన్ సేకరణ, రుణ సంస్థ ఎంపికతో పాటు, ఫేజ్-2 విస్తరణకు అయ్యే నిర్మాణ వ్యయం, దీర్ఘకాలిక రుణాల సేకరణపై సమగ్ర అధ్యయనం చేసేందుకు ఒక ప్రత్యేక కన్సల్టెంట్‌ను నియమించాలని కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడిగా ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈ నిర్ణయంతో మెట్రో విస్తరణ, స్వాధీన ప్రక్రియలకు ఉన్న ఆటంకాలు తొలిగిపోయాయి.

## కాళేశ్వరం చుట్టూ రాజకీయాలు

- మొదటి పేజీ తరువాయి

ఈ డిమాండ్‌ను పూర్తిగా తోసిపుచ్చింది. మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన పిల్లర్ల వల్ల ప్రస్తుతం అక్కడ నీటిని నిల్వ ఉంచడం ప్రమాదకరమని, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిబంధనల ప్రకారం జూన్ 2027 నాటికి మాత్రమే పునరుద్ధరణ పనులు పూర్తవుతాయని స్పష్టం చేస్తోంది. కేటీఆర్ వ్యాఖ్యలు పూర్తిగా బాధ్యతారాహిత్యంగా, కనీస కామన్ సెన్స్ లేకుండా ఉన్నాయని కొట్టిపారేశారు. "గత బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పుడు డిజైన్ల వల్లే మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. ప్రస్తుతం సెంట్రల్ వాటర్ కమిషన్ , ఎన్‌డీఎస్ఏ నిపుణుల ఆధ్వర్యంలో 13 రకాల కీలక సేఫ్టీ టెస్టులు నడుస్తున్నాయి. ఇలాంటి సాంకేతిక పరీక్షల సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా మోటార్లు ఆన్ చేసి నీటిని నిల్వ చేస్తే.. దిగువన ఉన్న భద్రాచలంతో పాటు 44 గ్రామాలు మునిగిపోయే ప్రమాదం ఉంది. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి రాజకీయం చేయాలని చూస్తే సహించేది లేదు" అని మంత్రి హెచ్చరించారు.కాళేశ్వరం ప్రాజెక్టు మళ్లీ ఉభయ పార్టీల మధ్య ఈ శ్రావణ మాసంలో పొలిటికల్ వార్‌కు కేంద్రీకృతంగా మారింది. బీఆర్ఎస్ తన ఉనికిని చాటుకోవడానికి, కేసీఆర్ మార్క్ ప్రాజెక్టును డిఫెండ్ చేసుకోవడానికి చలో మేడిగడ్డ అస్త్రాన్ని ప్రయోగిస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం టెక్నికల్ సేఫ్టీ రిపోర్టులను ముందుకు తెచ్చి బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిని, నిర్మాణ లోపాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. రాబోయే రోజుల్లో కేటీఆర్ పర్యటనను అడ్డుకుంటారా లేదా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు ఎలా హ్యాండిల్ చేస్తారనేది తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.

## ఇక రేవంతు...రంగంలోకి...

- మొదటి పేజీ తరువాయి

అందుకు స్పందించిన హరీశ్.. తనకు లభించిన అవకాశాన్ని అందిపుచ్చుకొని చర్చకు సిద్ధం కావటం.. ఈ దూకుడును అంచనా వేయటంలో జూపల్లి అండ్ కో ఫెయిల్ కావటంతో.. తదుపరి అడుగు ఎలా వేయాలన్న దానిపై మల్లగుల్లాలు పడుతున్న వేళలో జరగాల్సిన డ్యామేజ్ జరిగిపోయింది వంద రోజుల్లో హామీల పూర్తి.. హైడ్రా.. రైతు రుణమాఫీ.. రైతు భరోసా.. ఇలా పలు అంశాలకు సంబంధించి చికాకులు ఎదురైనప్పటికి.. అవేమీ ప్రభుత్వాన్ని అంతగా ఇరుకున పెట్టింది లేదు. అందుకు భిన్నంగా గడిచిన వారంలో తెర మీదకు వచ్చిన గురుకుల పాఠశాలల టెండర్లలో చోటు చేసుకుందని చెబుతున్న భారీ కుంభకోణం.. రాష్ట్ర అప్పుల వివాదం విషయంలో మాత్రం ఆయా మంత్రుల కారణంగా ప్రభుత్వానికి ఇబ్బందికర పరిస్థితి ఏర్పడినట్లుగా చెబుతున్నారు. రెండున్నరేళ్లలో ఎప్పుడూ లేనంత స్పష్టంగా అధికారపక్షంపైన విపక్షం అధిక్యను ప్రదర్శించినట్లుగా రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. ఇది గులాబీ దళానికి కొత్త ఊపును ఇస్తే.. రేవంత్ ప్రభుత్వం కొత్త తరహా ఒత్తిడిని ఎదుర్కొంటోంది.అంతా తమ ప్రతిభేనంటూ ఎవరికివారు గొప్పలు చెప్పుకోవటం.. జబ్బలు చరుచుకుకోవటం మామూలే. అదే సమస్య ఎదురైనప్పుడు.. ఇబ్బందులు తలెత్తినప్పుడు వాటిని సరిదిద్ది అధికృతను ప్రదర్శించటం అంత తేలికైన విషయం కాదు. గురుకులాలు.. రాష్ట్ర అప్పుల విషయంలో హరీశ్ అండ్ కో లేవనెత్తిన అంశాలకు బలమైన కౌంటర్ ఇచ్చే విషయంలో మంత్రులు నీళ్లు నములుతూ.. బిక్కముఖాలు వేసిన వేళ.. సీఎం రేవంత్ అవసరం ఎంతన్న విషయం కాంగ్రెస్ వర్గాలకు అర్థమైనట్లుగా చెబుతున్నారునెట్టింట హల్‌చల్ ఇప్పటివరకు సింగిల్ హ్యాండ్ తో కేసీఆర్.. కేటీఆర్.. హరీశ్ లకు కౌంటర్లు ఇస్తుంటే.. సీఎం విలువ కాంగ్రెస్ మంత్రులకు అర్థం కాలేదని.. తాజా పరిణామాలతో విషయం అందరికి అవగతమవుతోందన్న మాట వినిపిస్తోంది. ఈ నేపథ్యలో చేజారిన అధికృతను తిరిగి నిలబెట్టుకోవటానికి ఈ రెండు అంశాలను సీఎం రేవంత్ టేకప్ చేయనున్నట్లుగా చెబుతున్నారు. ఒకవేళ.. అనుకున్నట్లే.. ఈ రెండు అంశాల్ని టేకప్ చేసి.. విపక్షాన్ని తన వాదనతో ఉతికి ఆరేస్తే మాత్రం.. రేవంత్ సత్తా మరోసారి నిరూపితమవుతుందన్న మాట వినిపిస్తోంది. మరేం జరుగుతుందో చూడాలి.

వార్తాతరంగాలు
మంగళవారం 07 జూలై 2026

# ధరణిలో 10 వేల ఎకరాల రికార్డుల మాయం

**హైదరాబాద్, జూలై 6:**తెలంగాణ రియల్ ఎస్టేట్ , రాజకీయ వర్గాల్లో ధరణి పోర్టల్ అక్రమాల వ్యవహారం మరోసారి తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌లో అడ్డగోలుగా సాగిన భూ రికార్డుల మార్పులపై తాజా ఫోరెన్సిక్ ఆడిట్‌లో షాకింగ్ నిజాలు బయటపడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10,000 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేటు భూముల యాజమాన్య హక్కులను కొందరు కేటుగాళ్లు తమకు అనుకూలంగా మార్చేసి భారీ కుంభకోణానికి పాల్పడినట్లు ఆధారాలు లభ్యమయ్యాయి.ఈ మెగా ల్యాండ్ స్కామ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. ఈ అక్రమాలపై సమగ్ర విచారణకు ఆదేశించింది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష అనంతరం, ప్రభుత్వం ఈ కుంభకోణంపై దర్యాప్తు చేయడానికి కలెక్టర్లు, ఐటీ నిపుణులు, ఐపీఎస్ అధికారులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని అధికారికంగా నియమించింది. ఈ 10,000 ఎకరాల భూ రికార్డుల మార్పిడి అసలు ఏయే




సమయాల్లో జరిగింది? ఏయే మోడ్యూల్స్ ద్వారా డేటాను ట్యాంపరింగ్ చేశారు? దీని వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరు? అనే కోణంలో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది.ప్రాథమిక విచారణ , ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికల ప్రకారం.. ధరణి పోర్టల్ సిస్టమ్ ఆర్కిటెక్చర్‌లో ఉన్న సాంకేతిక లోపాలను, సెక్యూరిటీ లూప్‌హోల్స్‌ను కొందరు స్వార్థపరులు తమకు అనుకూలంగా వాడుకున్నట్లు తేలింది. గత ప్రభుత్వ హయాంలో పోర్టల్ నిర్వహణ చూసిన కొన్ని ప్రైవేట్ ఏజెన్సీల పాత్ర, అలాగే కొందరు రెవెన్యూ అధికారుల లాగిన్ ఐడీల దుర్వినియోగం దీని వెనుక ఉన్నట్లు అనుమానిస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో ఏకంగా అర్హత లేని వ్యక్తుల పేరిట పట్టా మార్పిడులు చేయడం, విస్తీర్ణాల లెక్కలు మార్చడం వంటి అక్రమాలకు పాల్పడినట్లు అధికారులు గుర్తించారు.ఈ వ్యవహారంపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, భూ రికార్డుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తి లేదని రెవెన్యూ శాఖ స్పష్టం చేసింది. ప్రస్తుతం తెలంగాణలో ధరణి స్థానంలో తీసుకొచ్చిన కొత్త భూ భారతి పోర్టల్ ఆర్కిటెక్చర్‌ను కూడా మరింత పటిష్టం చేయాలని నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ కు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ ప్రత్యేక కమిటీ రాబోయే 15 రోజుల్లోగా తన పూర్తి నివేదికను సమర్పించనుండటంతో.. ఈ భూ దందాకు అడ్డుపడ్డ పెద్దల పేర్లు బయటకు రావడం ఖాయమని, త్వరలోనే లీగల్ గా క్రిమినల్ చర్యలు ఉంటాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# అమాత్యా... వదిలేదెలా అంటున్న రాజగోపాల రెడ్డి....

**నల్గొండ, జూలై 6:**రాజకీయాల్లో అలకలు ఉంటాయి. అవి సత్యభామ లాంటి లాంటి అలకలు. తాను అలిగితే పరమాత్ముడు అంతటి శ్రీ క్రిష్ణుడు వచ్చి మరీ బుజ్జగించి అనుకున్నది నెరవేర్చిన ఉదంతం సత్యభామ వ్యవహారం చెబుతుంది. రాజకీయాల్లో కూడా అలకలు కోరికలు తీర్చుకోవడానికే అని అంటారు. ఆ మాటకు వస్తే అలగని నేతలు బహు తక్కువ. ప్రతీ చోటా ప్రతీ ప్రభుత్వంలో ప్రతీ రాజకీయంలోనూ అలకలు పూనిన వారు ఎంతో మంది కనిపిస్తారు. అయితే అందరి అలకలు తీరాలని ఏమీ రూల్ లేదు, అలా అలకలు ఎక్కువగా ఉన్నా విలువ తగ్గి రొటీన్ అయిపోయే సీన్ కూడా ఉంటుంది. ఇక విషయానికి వస్తే తెలంగాణా కాంగ్రెస్ లో సీనియర్ నేత మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అలకలు ఎపుడూ చర్చనీయాంశం అవుతూనే ఉన్నాయి. సినిమాలో రేంజ్ ప్లాన్ వింటే షాకవుతారు ఆనాడే బీజం పడింది : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణాలో వచ్చి రెండున్నరేళ్ళు దాటింది. మంత్రివర్గంలో తనకు సీటు దక్కుతుందని ఎంతగానో భావించిన రాజగోపాల్ రెడ్డి తనకు చాన్స్ ద క్కకపోవడంతోన అలకపానుపు ఎక్కారు. సగం పాలన పూర్తి అయినా ఆయన అలక పానుపు దిగడం లేదు, అదే సమయంలో ఆయన మంత్రి పదవి ముచ్చట కూడా తీరడం లేదు అని అంటున్నారు. దానికి అనేక కారణాలు ఉన్నాయి. ఒకే జిల్లా నుంచి ఇద్దరు ఒకే సామాజిక వర్గం నేతలు మంత్రులుగా ఉన్నారు. ఉత్తం కుమార్ రెడ్డి, అలాగే కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఈ ఈక్వేషన్ ఇలా ఉంటే కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా రాజగోపాల్ రెడ్డి అన్న. దాంతో ఒకే కుటుంబంలో మంత్రులుగా ఇద్దరికి చాన్స్ అసలు ఇవ్వరు, ఆ విధంగా చూస్తే రాజగోపాల్ రెడ్డికి అసలైన అడ్డంకి ఇంట్లోనే ఉంది అని అంటున్నారు. కాబట్టి తనకు మంత్రి పదవి దక్కాలి అన్నది రాజగోపాల్ రెడ్డి వాదన. అయితే ఎవరు ఏ హామీ ఇచ్చినా మంత్రివర్గం కూర్పు అంటే అనేక ఈక్వేషన్స్ ఉంటాయి. దాంతో ఎంత దగ్గర వారికి అయినా ఒక్కోసారి చాన్స్ దక్కకపోవచ్చు. సొంత అన్నయ్య వెంకటరెడ్డి త్యాగం చేస్తే తప్పకుండా రాజగోపాల్ రెడ్డి కోరిక తీరుతుంది, మరి అది జరుగుతుందా అన్నదే మరో ప్రశ్న. ఇదిలా ఉంటే సమయం వచ్చినపుడల్లా తన అసలైన అలకకు కొత్త విషయాలు జోడించి కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల మీద విమర్శలు చేస్తున్నారు రాజగోపాల్ రెడ్డి, లేటెస్ట్ గా చూస్తే ఆయన ఒక విషయం మీద అలిగారు, ఆగ్రహించారు. తమ జిల్లా పరిధిలోకి వచ్చే యాదాద్రి ట్రస్ట్ బోర్డు నియామకం విషయంలో కనీస మాత్రంగా స్థానిక ఎమ్మెల్యేలతో సంప్రదించకపోవడమేంటి అని గుస్సా అయ్యారు. ఇలా అయితే మేము ఎందుకు అని కూడా లాజిక్ పాయింట్ తీశారు.యాదాద్రి ట్రస్ట్ బోర్డు మీద మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి పాత వారు కాంగ్రెస్ లో ఉంటే వారికి విలువ ఇవ్వడం లేదని ఆక్షేపించారు. అదే సమయంలో కొత్త వారికే



ప్రాధాన్యత ఇస్తున్నారు అని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఒరిజినల్ లీడర్లు అన్న మాట కూడా వాడారు, వారికి న్యాయం జరగడం లేదని కూడా అన్నారు. ఇలా అయితే తమలాంటి వారికి పార్టీలో కొనసాగడం కష్టతరం అవుతుందని కూడా రాజగోపాల్ రెడ్డి క్లారిటీగా మాట్లాడేశారు. అయితే కోమటిరెడ్డి అలక అన్నది ఇపుడు రొటీన్ గా పార్టీ పెద్దలు కానీ ప్రభుత్వం పెద్దలు కానీ తీసుకుంటున్నారా అన్న చర్చ సాగుతోంది. ఆయన సొంత పార్టీలో విపక్ష నేతగా చేస్తున్న కామెంట్స్ ని లైట్ తీసుకుంటున్నారా ఆయన వేదన అంతా అరణ్య రోదన అవుతోందా అంటే ఏమో మరి అని అంటున్నారు.

## కోటి దాటేస్తున్న హైదరాబాద్ జనాభా

**హైదరాబాద్, జూలై 5:**ఉమ్మడి ఏపీలో జనాభా రమారమి ఎనిమిదిన్నర కోట్ల దాకా ఉన్నపుడు 2014లో రెండు తెలుగు రాష్ట్రాలుగా విడిపోయాయి. అందులో ఏపీ జనాభా దాదాపుగా అయిదు కోట్లు ఉంటే తెలంగాణా జనాభా మూడున్నర కోట్లు అని అంచనాలు ఉండేవి. అయితే విభజన తరువాత పుష్కర కాలం గడిచిపోయింది. ఈ క్రమంలో ఇన్నేళ్ళ కాలంలో తెలంగాణా జనాభాలో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయి. పెద్ద ఎత్తున జనాభా పెరిగినట్లుగా తాజా అంచనాలు తెలియచేస్తున్నాయి. ఏకంగా మరో కోటి దాకా జనాభా తెలంగాణాలో కొత్తగా జత చేరుతోందని ప్రాథమిక లెక్కలు తెలియచేస్తున్నాయి. దీంతో తెలంగాణా వేగంగా ఎదుగుతూ తన వైపుగా జనాలను ఆకట్టుకుంటున్న మోస్ట్ పాపులర్ స్టేట్ గా ఎమర్జ్ అవుతోంది అని అంటున్నారు. ఇదిలా ఉంటే జనగణన కేంద్రం ఆదేశాల మేరకు దేశమంతటా జరుగుతోంది. అందులో తొలిదశలో కుటుంబాల విషయం సర్వేగా తీసుకుంటే ఒక లెక్క అయితే బయటకు వస్తోంది. తెలంగాణా రాష్ట్రంలో ప్రస్తుతం అయితే కోటీ పద్నాలుగు లక్షల మంది దాకా కుటుంబాలు నివసిస్తున్నాయని అంటున్నారు. అధికారికంగా దీని మీద అయితే ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది. అదే సమయంలో ఇప్పటికి రెండు సర్వేలు అయితే తెలంగాణాలో జరిగాయి. అందులో ఒకటి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వేలలో చూస్తే కుటుంబాలు తెలంగాణాలో అధికం అయినట్లుగా తెలుస్తోంది. అంతే కాదు దీని ప్రకారం చూస్తే జనాభా కూడా భారీగానే పెరిగింది అని అంటున్నారు. ఇక తెలంగాణా రాజధాని హైదరాబాద్ గోవా వంటి రాష్ట్రంలోని కుటుంబాల కంటే ఎక్కువగా కలిగి ఉందని ప్రాథమిక సమాచారం చెబుతోంది. దీనికి సంబంధించి మే నెలలో 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకూ నిర్వహించిన తొలి దశ కుటుంబ సర్వేలో అధికారులు ఇంటింటికీ వెళ్లి కుటుంబాలు, భవనాలు, ఇళ్లు, ఇతర నిర్మాణాల వివరాలను పక్కాగా నమోదు చేశారు. ఈ లెక్కలను తీసుకుంటే కనుక హైదరాబాద్ లో మొత్తం 36 లక్షల మంది దాకా కుటుంబాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇది గోవా కంటే ఎక్కువ అని అంటున్నారు. ఇక జనగణన కూడా కేంద్ర ప్రభుత్వం చేస్తోంది. కుటుంబాలు ప్రస్తుతం తొలి దశలో లెక్కగా



తేలుతున్నాయి. ఇక రెండవ దశలో వ్యక్తిగత గణన ఉంది. ఆ వివరాలు 2027 ఫిబ్రవరి నుంచి నమోదు చేస్తారు. ఆ వివరాలు కనుక వస్తే మాత్రం తెలంగాణా జనాభా మొత్తం కచ్చితంగా వస్తుందని అంటున్నారు. ఇక్నుటికే తాజాగా కేంద్ర హోంశాఖ అన్ని రాష్ట్రాలకు వ్యకిగత గణన కోసం నోటిఫికేషన్ జారీ చేసింది. కుటుంబాలే తెలంగాణాలో కోటీ 14 లక్షలకు పైగా ఉంటే జనాభా ఎంత అన్న చర్చ మొదలైంది. ఒక్కో కుటుంబంలో కనీసంగా నలుగురు వేసుకున్నా ఈజీగా నాలుగున్నర కోట్ల మంది తెలంగాణా జనాభా ఉంటుందని అంటున్నారు. ఇదిలా ఉంటే తెలంగాణాలో రాష్ట్ర ప్రభుత్వం ఆరేడు నెలల క్రితం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది. అందులో వచ్చిన లెక్క చూస్తే జనాభా మూడు కోట్ల 70 లక్షల దాకా ఉండొచ్చు అని లెక్క తేలింది. అయితే ఈ సర్వేలో మూడు నుంచి నాలుగు శాతం మంది జనాలు పాల్గొనలేదని అంటున్నారు. దాంతో ఈసారి కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జన గణనలో మొత్తం పాల్గొంటారు కాబట్టి కచ్చితంగా ఆ లెక్క చూస్తే నాలుగున్నర కోట్ల పైచిలుకు గా తెలంగాణా జనాభా ఉండొచ్చు అని అంటున్నారు.ఇక ఇప్పటికి పదహారేళ్ళ క్రితం 2010లో ఉమ్మడి ఏపీలో నిర్వహించిన జనాభా లెక్కలు చూస్తే తెలంగాణా జనాభా మూడున్నర కోట్లుగా తెలింది. అలాగే కుటుంబాలు అయితే 83 లక్షలుగా ఆనాడు పేర్కొన్నారు. గడచిన కాలంలో కుటుంబాలు కోటీ 14 లక్షలకు చేరుకున్నాయి అంటే 31 లక్షల దాకా పెరిగింది అని వివరాలు చెబుతున్నాయి. ఇక జనాభా కూడా కచ్చితంగా కోటికి పైగా పెరగవచ్చు అని అంటున్నారు. జనాభా ఎంత అన్నది వచ్చే ఏడాది ప్రథామార్ధంలో కచ్చితమైన లెక్క తేలుతుందని అంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరుమృతి

శంషాబాద్:హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై మరో రోడ్డు ప్రమాదం జరిగింది. శంషాబాద్ సమీపంలో ఔటర్ రింగ్ రోడ్డుపై ఆగి ఉన్న లారీని కారు వెనుక నుండి ఢీకొట్టింది. ప్రమాదంలో కారులోని ఒకరు



అక్కడికక్కడే మృతిచెందగా, మహిళ, చిన్నారి, మరో ముగ్గురు తీవ్ర గాయాలతో బయటపడ్డారు.

## మద్యం మత్తులో ట్రాక్టర్ చోరీ

**కామారెడ్డి:**నలుగురు యువకులు మద్యం మత్తులో గ్రామపంచాయితీ ట్రాక్టర్ ను ఎత్తుకెళ్లారు. కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఫుల్ గా మద్యం సేవించి గ్రామ పంచాయతీకి సంబంధించిన చెత్త ట్రాక్టర్ ను ఎత్తుకెళ్లారు. గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో పార్కింగ్ చేసిన ట్రాక్టర్ ను దొంగతనం చేసి తీసుకెళ్తున్న క్రమంలో గ్రామ పంచాయితీ ప్రహరీ గోడను ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో గోడ ధ్వంసం అయింది. దొంగతనంకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాలలో రికార్డు అయ్యాయి. గ్రామ సర్పంచ్ సాయగౌడ్, గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. దొంగతనం చేసిన వ్యక్తిని పట్టుకొని దేహశుద్ధి చేసారు. మరో ముగ్గురు పరారీలో వున్నారు. మద్యం మత్తులో దొంగతనానికి పాల్పడ్డట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముంబాయి లో భారీ వర్షాలు.. ఆరుగురు మృతి

**ముంబాయి:**ముంబైలో భారీ వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మంఖుర్డ్, జనతా నగర్ ప్రాంతంలో శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో మూడు అంతస్తుల చాల్లోని ఒక భాగం కూలిపోయింది. ఈ ప్రమాదంలో రెండు మూడు ఇళ్లు దెబ్బతినడంతో, నలుగురు మహిళలతో సహా కనీసం ఆరుగురు మరణించారు, ఒకరు గాయపడ్డారు. సమాచారం అందుకున్న సహాయక బృందాలు వెంటనే రంగంలోకి దిగి శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీశాయి.

## రాజకీయంగా ఎదిగేందుకు రాముని పేరు వాడుకున్నారు..

**బీజేపీపై పొన్నం ప్రభాకర్ ఆగ్రహం**

**సిద్దిపేట, జులై 6**: శ్రీరామునికి రామ జన్మభూమిలో రామ మందిరం నిర్మాణానికి ప్రజలు ఎవరి స్థితికి తగ్గట్టు వారు విరాళాలు ఇచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈరోజు(సోమవారం) మీడియాతో మాట్లాడుతూ.. విరాళాల్లో కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని ఆరోపించారు. బీజేపీ



నాయకులు.. రాముని పేరుతో, అక్షింతలపై విరాళాలు అడుక్కున్నారని విమర్శించారు. బీజేపీ నాయకుల అవినీతిని గుర్తించి అయోధ్య ప్రజలే ఆ పార్టీ ఎంపీని ఓడించారన్నారు. ఈ విషయంలో బీజేపీ స్పందించి.. దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా ఎదగడానికి రాముని పేరును కమలం పార్టీ వాడుకుందని ఆరోపించారు. రాజకీయం వేరు, భక్తి వేరని మంత్రి తెలిపారు. ఈ విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా, యూపీ ముఖ్యమంత్రిదే బాధ్యత అని అన్నారు. రాముడి హుండీలోని విరాళాలను ఎత్తుకెళ్లడం దేశ ప్రజలకు అవమానకరమన్నారు. భక్తి పేరుతో, రాముని పేరుతో రాజకీయం చేసే వారి రంగును ప్రజలు గుర్తించాలని తెలిపారు. దేవుడి పేరుపై బీజేపీ స్కాం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.

## 'క్యూర్' వాటర్‌బోర్డులో 965 పోస్టుల భర్తీ!

**హైదరాబాద్ సిటీ, జూలై :** రాజధానిలోని కోర్ అర్బన్ రీజియన్ పరిధి (క్యూర్)లో తాగునీటి సరఫరా చేస్తున్న వాటర్‌బోర్డులో 965 పోస్టులను భర్తీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. ఇందులో ఇప్పటికే 230 వరకు ఇంజనీర్ పోస్టులను భర్తీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.




తాజాగా వాటర్‌బోర్డులో క్షేత్రస్థాయిలో 735 పోస్టుల భర్తీకి అనుమతులిచ్చింది. వాటర్‌బోర్డు ప్రస్తుతం క్యూర్ పరిధిలోని మూడు రీజియన్లు, 60 సర్కిళ్లు, 300 డివిజన్లలో సేవలను అందిస్తోంది. వాటర్‌బోర్డులోని క్షేత్రస్థాయి సిబ్బందిలో ఎక్కువ మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కావడంతో మెరుగైన సేవలు అందడం లేదనే అభిప్రాయాలున్నాయి. క్షేత్రస్థాయిలోని లైన్‌మెన్లు, జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, హెల్పర్లు, సూపర్‌వైజర్లు ఇలా దాదాపు వెయ్యి పోస్టులను మంజూరు చేయాలంటూ వాటర్‌బోర్డు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. వాటిని పరిశీలించిన ప్రభుత్వం 735 పోస్టులను మంజూరు చేసింది. దీంతో ఇంజనీర్ల పోస్టులు 230, క్షేత్రస్థాయి ఉద్యోగాలు 735 కలిపి మొత్తం 965 కొలువులను భర్తీ చేయడానికి ఆర్థిక శాఖ కూడా అనుమతి ఇచ్చినట్లు తెలిసింది. త్వరలోనే టీజీపీఎస్సీ ద్వారా ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టనున్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి చూపాలి

**ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి చూపాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం అమీర్ పేట లోని ధరంకరం రోడ్డులో గల మున్సిపల్ గ్రౌండ్ లో తన సోదరుడు తలసాని శంకర్ యాదవ్ 2 వ స్మారక క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ముందుగా శంకర్ యాదవ్ చిత్రపటం వద్ద పూలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బ్యాట్ పట్టి క్రికెట్ ఆడి విద్యార్థులను ఉత్తేజ పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం చదువు పై శ్రద్ధ చూపడమే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల కోసం కొంత సమయం కేటాయించాలని అన్నారు. క్రీడలను ప్రోత్సహించే విధంగా తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని ప్రకటించారు. పోటీలలో పాల్గొంటున్న టీమ్ లకు సంబంధించిన వివరాలు అందిస్తే క్రికెట్ కిట్ లను అందజేస్తామని చెప్పారు. మూడు రోజుల పాటు జరిగే క్రికెట్ టోర్నమెంట్ లో సుమారు100 టీమ్ లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోష్, సురేష్ గౌడ్, రమేష్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, కూతురు నర్సింహా, కట్టా బలరాం, రాజేష్ ముదిరాజ్, బాబా, ప్రకాష్ గౌడ్, ప్రదీప్ గౌడ్, ఉత్తమ్ సింగ్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రారంభించిన గురుకులాల్లో గిరిజనులకు నాణ్యమైన విద్యా

**: ఎమ్మెల్యే కోవ లక్ష్మి**

**జైనూర్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన గురుకులాల్లో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన అందించారని ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం బుసిమెట్టలోని గిరిజన గురుకుల జూనియర్ కళాశాలలో కంపౌండ్ వాల్



నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన బిడ్డల చదువుకు , భద్రతకు నాటి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కంపౌండ్ వాల్ నిర్మాణం పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్, ఫాక్స్ చైర్మన్ కొడప హన్ను పటేల్, జైనూర్ సర్పంచ్ కొడప ప్రకాష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇంతియాజులాల, ఉపాధ్యక్షుడు శంకర్ కొలం, నాయకులు సతీష్ మండే,మాజీ సర్పంచ్ కొమురం శ్యామ్ రావు, సర్పంచులు. ధ్రువ సింధు, బావ్బావ్ రావు, మిశ్రం నగేష్, ఉప సర్పంచులు కుండలిక్ విశ్వనాథ్ , అధికారులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి రోడ్డుకు మంత్రి పొన్నం శంకుస్థాపన

**హుస్నాబాద్:**ఎల్కతుర్తి జంక్షన్ నుండి మడిపల్లి రోడ్డు కు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేసారు. మంత్రి మాట్లాడుతూఐ ఎల్కతుర్తి జంక్షన్ నుండి మడిపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి, వైస్ చైర్మన్ జిల్లా కలెక్టర్ లకు మా స్థానిక నాయకుల



తరుపున ధన్యవాదాలుని అన్నారు.ఎల్కతుర్తి జంక్షన్ నుండి మడిపల్లి రోడ్డు కు ఈరోజు శంకుస్థాపన చేసుకోవడం జరిగింది.. త్వరగా పనులు పూర్తి చేయాలి. రోడ్డు పూర్తయితే చుట్టుపక్కల భూముల ధరలు కూడా పెరుగుతాయి. ఎల్కతుర్తి లో కోర్టు వస్తుంది,సబ్ స్టేషన్ వస్తుందని అన్నారు.భవిష్యత్ లో ఎల్కతుర్తి అభివృద్ధిలో ముందు ఉంటుంది. ఎల్కతుర్తి జంక్షన్ నుండి మడిపల్లి రోడ్డు పూర్తయితే అన్ని విధాలుగా ఉపయోగపడుతుంది. మండలంలో పెండింగ్ రోడ్డు పనులు పూర్తి చేయాలని అన్నారు.

# రాష్ట్రంలో రాక్షస అవినీతి రాజ్యం...

**నియోజకవర్గంలో ఆర్ఆర్ టాక్స్ వసూల్.**
**బహిరంగ చర్చ నేపథ్యంలో భారీగా పోలీసుల మోహరింపు**



నాగర్ కర్నూల్ జులై 6 (స్కైన్యూస్) రాష్ట్రంలో నియోజకవర్గంలో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు పై బిఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డారు ఆదివారం మార్కెట్ కమిటీ చైర్మన్ మొక్కజొన్న కొనుగోలు సందర్భంలో రైతుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేశారని ఆధారాలతో నిరూపిస్తామని మాజీ జడ్పిటిసి తో పాటు పలువురు ఆరోపించి బహిరంగ చర్చకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు సోమవారం ఉదయం 11 గంటల సమీపంలో అంబేద్కర్ చౌరస్తాకు చేరుకున్న బిఆర్ఎస్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావుతోపాటు ఎమ్మెల్యే ఎమ్మెల్సీల రాక కోసం ఎదురు చూశారు బహిరంగ చర్చల నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించారు ఎంతకీ కాంగ్రెస్ శ్రేణులు రాకపోవడంతో ధర్నా నిర్వహించి రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ కు వినతి పత్రం సమర్పించారు అనంతరం ర్యాలీగా వెళుతున్న నేతలను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి శ్రీశైలం తో పాటు పలువురు లేఖలు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పేరుతో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తుంటే నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు ల ఆధ్వర్యంలో ఆర్ ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో మొక్కజొన్న కొనుగోలులో కోట్ల రూపాయలు అవినీతి జరిగినట్లు ఆధారాలతో జిల్లా కలెక్టర్కు వినతి పత్రం సమర్పించిన చర్యలు తీసుకోకపోవడం వల్లే బహిరంగ సవాలు విసరడం జరిగిందని అనుకున్న విధంగా తాము అంబేద్కర్ చౌరస్తాకు చేరుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు కానీ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిలు హాజరు కాలేదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో రైతు రాజ్యం నడుస్తే రేవంత్ రెడ్డి హయాంలో రాక్షస రాజ్యం నడుస్తుందని విరుచుక పడ్డారు. ఇప్పటికైనా మొక్కజొన్న కొనుగోలులో జరిగిన అవినీతిని సాక్షాలతో సహా నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేకు ఎమ్మెల్సీకి వ్యవసాయ రంగంపై అవగాహన లేదని ఇప్పటివరకు ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శించారు. తమ ప్రభుత్వ ఆయాంలో కరోనా కష్టకాలంలో కూడా పంట పొలాల వద్దకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేశామని నేడు రైతులు కొనుగోలు కేంద్రాలకు దాన్యం తరలించి కాళ్లు మొక్కిన కనుకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో సుమారు 40 లక్షల క్వింటాళ్ల మొక్కజొన్న పంట దిగుబడి వచ్చిందని ముందుగా అధికారులు అంచనా వేసినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే అవసరమైన గన్ని బ్యాగులు ట్రాన్స్పోర్ట్ వ్యవస్థ విఫలమైందని అన్నారు. సుమారు 60 లక్షల గన్ని బ్యాగులు రైతులు ఇతర వ్యక్తుల ద్వారా కొనుగోలు చేయడం జరిగిందని వారికి చెల్లించవలసిన డబ్బులు కూడా నేటికీ అందలేదన్నారు మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ అండదండలతో గన్ని బ్యాగుల డబ్బుల నుండి అవినీతికి పాల్పడ్డారని అవినీతికి పాల్పడకపోతే బహిరంగ చర్చకు ఎందుకు హాజరు కాలేదని మండిపడ్డారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మార్కెట్ శాఖకు సంబంధం లేని అనేక అంశాలపై కూడా తలదూర్చి అవినీతికి పాల్పడ్డారని అన్నారు పెద్ద ముద్దునూరు గ్రామంలో సుమారు 50 లక్షల వరకు అవినీతికి పాల్పడ్డారని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శ్రీశైలం నాయకులు జోగు ప్రదీప్ కొండ కింది మాధవరెడ్డి వెంకటయ్య చంద్రశేఖర్ రెడ్డి మహేష్ రెడ్డి కౌన్సిలర్లు తిమ్మాజీపేట పాండు అర్జున య్యా జేపీ చారి తోపాటు నాగేష్ చారి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబురావు సర్పంచులు ఆనంద్ శంకర్ రాజు రవీందర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అర్థం రవి భాస్కర్ గౌడ్ ఆలూరు నరేందర్ కరణ్ లాల్ అమరేందర్ రెడ్డి చిన్నారెడ్డి నాగార్జున విష్ణు సాగర్ రాజు గౌడ్ కిషోర్ వంశీ తదితరులు పాల్గొన్నారు

## జూలై 10న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి...

**AISF జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్**



**అచ్చంపేట, జూలై 6:**జూలై 10న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలోని ప్రగతి జూనియర్ కళాశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఘాఖాఖీ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయని, వాటి పరిష్కారం కోసం విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున జూలై 10న జరిగే బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చి విద్యార్థులు, తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలను వ్యతిరేకిస్తూ ఈ బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

**వామపక్ష విద్యార్థి సంఘాల ప్రధాన డిమాండ్లు:**

విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి.ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి.విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకురావాలి.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి.నాణ్యమైన, ఉచిత విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలి.జూలై 10న జరిగే విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు మరియు ప్రజాస్వామ్యవాదులు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు మధు, ఆసిఫ్, లక్ష్మణ్ ప్రవీణ్ ప్రవళిక అనూష మరియు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ర్యాలంపాడు భూనిర్వాసితుల ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం...

**ఈ నెల 8 ర్యాలంపాడు ఆర్ అండ్ ఆర్ లో 50 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవానికి గృహ నిర్మాణ (హౌసింగ్) శాఖ మంత్రివర్యులు రాక**

**ర్యాలంపాడు ఆర్ అండ్ ఆర్ లోని నిర్మాణమైన ఇందిరమ్మ ఇళ్లు ను పరిశీలించిన ఎమ్మెల్యే**



**జోగులాంబ గద్వాల, జూలై 6 (స్కై న్యూస్):** గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండలం పరిధిలోని ర్యాలంపాడు ఆర్ అండ్ ఆర్ సెంటర్ భూ నిర్వాసితులు ప్రాంతం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయింది సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ (హౌసింగ్ )శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి లి లిప్రారంభోత్సవానికి విచ్చేస్తున్నారు . సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నిర్మాణమైన ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించడం జరిగింది.

**ఎమ్మెల్యే మాట్లాడుతూ**

గద్వాల నియోజకవర్గంలో ధరూర్ మండల పరిధిలోని ర్యాలంపాడు ఆర్‌డఆర్ సెంటర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇప్పటికీ 256 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది. ఇప్పటికే మంజూరైన వాటిలో మొదటి విడతలు 50 ఇండ్లు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి . 200 ఇండ్లు నిర్మాణం 80 శాతం వరకు పనులు పూర్తి కావడం జరిగింది. త్వరలోనే పూర్తి స్థాయిలో ఆర్ అండ్ ఆర్ సెంటర్ నందు 100% ఇండ్లు నిర్మాణం కావడం జరుగుతుందని పేర్కొన్నారు.అదేవిధంగా గ్రామంలో అన్ని మౌలిక సదుపాయాలను కల్పించారు గ్రామంలో నా వంతు కృషి చేస్తానని తెలిపారు.భవిష్యత్తులో ఈ గ్రామానికి అభివృద్ధికి చేసి ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దే విధంగా నా నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అని తెలిపారు.ఈనెల 8వ తేదీ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీద ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవం జరుగును కాబట్టి ఇట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మనవి.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ వెంకట్రామిరెడ్డి , నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, చిట్టెం పురుషోత్తం రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జోనోసిస్ డే సందర్భంగా పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రాబిస్ టీకాలు




**జోగులాంబ గద్వాల, జూలై 6(స్కై న్యూస్):**ప్రపంచ జోనోసిస్ డే **(World Zoonoses Day)** పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రాంతీయ పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు ఉచిత యాంటీ రాబిస్ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి (ణూనూ) డాక్టర్ జి. వెంకటనారాయణ పెంపుడు జంతువులకు స్వయంగా టీకాలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.?ఈ సందర్భంగా డాక్టర్ జి. వెంకటనారాయణ మాట్లాడుతూ.. జంతువుల నుండి మనుషులకు వ్యాపించే (జోనోటిక్) వ్యాధుల పట్ల ప్రజలు, ముఖ్యంగా పెంపుడు జంతువుల యజమానులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జంతువుల నుండి వ్యాపించే వ్యాధులలో రేబిస్ అత్యంత ప్రమాదకరమైనదన్నారు.?ప్రధానంగా కుక్కల ద్వారా రేబీస్ వ్యాధి వ్యాపిస్తుందని, పెంపుడు కుక్కలకు సకాలంలో యాంటీ రాబిస్ టీకాలు వేయించడం ద్వారా వాటిని వ్యాధి బారి నుండి రక్షించవచ్చని ఆయన తెలిపారు. తద్వారా మన కుటుంబాన్ని, సమాజాన్ని సురక్షితంగా ఉంచవచ్చని పేర్కొన్నారు. పెంపుడు జంతువుల యజమానులు బాధ్యతగా తమ జంతువులకు టీకాలు వేయించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారులు, సిబ్బంది మరియు పెంపుడు జంతువుల యజమానులు పాల్గొన్నారు.

## వ్యాపార నిర్వహణకు 16 లోపు టెండర్ దాఖలు చేయాలి...

**టి జి ఎస్ ఆర్ టి సి డి ఎం యాదయ్య**




**నాగర్ కర్నూల్ జులై 6( స్కై న్యూస్)** డిపో పరిధిలోని నాగర్ కర్నూల్ బిజినేపల్లి తిమ్మాజీపేట బస్టాండ్ ఆవరణలో పలు వ్యాపారం చేసుకొనుటకు టెండర్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని ఆసక్తి కలిగిన వ్యాపారులు ఈనెల 16 లోపు దరఖాస్తులు కార్యాలయంలో స్వీకరించాలని డి ఎం యాదయ్య కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో విస్తృత ప్రచారానికి ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాన్యువల్ టెండర్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని మరిన్ని వివరాలకు 9959342004 మరియు 9959226288 నెంబర్లను సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు

## టీకాలతో రేబిస్ నియంత్రించవచ్చు..

**జంతువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలి**





**నాగర్ కర్నూల్ జులై 6( స్కై న్యూస్)** జంతువుల నుండి మానవులకు సంక్రమించే వ్యాధులను నియంత్రించేందుకు టీకాలు జంతువులకు ఇప్పించాలని జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి జ్ఞాన శేఖర్ సూచించారు పెంపుడు జంతువులైన కుక్కలకు పిల్లలకు ప్రతి సంవత్సరం టీకాలు ఇప్పించడం ద్వారా ప్రాణాంతకమైన రేబిస్ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని వివరించారు సోమవారం ప్రపంచ జోనోసిస్ దినోత్సవం సందర్భంగా ఉచితంగా యాంటీ రేబిస్ టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధులపై ప్రజలకు అవగాహన పెంపొందించి ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా జంతువుల నుండి మానవులకు సుమారు 200 జోనోసిస్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వాటిని వివరించారు. రేబిస్ వ్యాధి నివారణకు ఇచ్చే టీకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు వివరించారు. జంతువులు మనుషులు పర్యావరణం ఆరోగ్యం ఒకదానితో మరొకటి ముడిపడి ఉందని అన్నారు సమావేశంలో మునిసిపల్ కమిషనర్ నాగిరెడ్డి మాట్లాడుతూ పెంపుడు జంతువుల యజమానులు తమ జంతువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించే బాధ్యత తీసుకొని వేయించాలని కోరారు. ప్రభుత్వం ఉచితంగా టీకాలు అందించడం జరుగుతుందన్నారు కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ వ్యాధుల నివారణ ప్రజల చైతన్యంతోనే సాధ్యమవుతుందని వైద్య సిబ్బంది వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. కుక్క కాటుకు గురైన సందర్భంలో వెంటనే గాయాన్ని శుభ్రంగా కడిగి సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ కల్పన వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు

## విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలి...

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్**



**అచ్చంపేట జూలై 6 (స్కై న్యూస్)** రాష్ట్రంలో రోజురోజుకు తీవ్రమావుతున్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 10న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్ కోరారు సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని ప్రగతి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను పూర్తిగా వ్యాపారమయంగా మార్చి ప్రభుత్వం తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతుందని మండిపడ్డారు. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని విద్యారంగంలో సమూల మార్పులు తీసుకురావాలని పెండింగ్లో ఉన్న విద్యార్థుల బకాయిలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో జిల్లా నాయకులు మధు ఆసిఫ్ లక్ష్మణ్ ప్రవీణ్ ప్రవళిక అనూష తదితరులు పాల్గొన్నారు

## బోయిన్ పల్లి గ్రామంలో సీసీ రోడ్లు, హై మాస్ట్ లైట్స్ ప్రారంభించిన ఎంపీ డీకే అరుణ



**జోగులాంబ గద్వాల, జూలై 6 (స్కై న్యూస్);**అనంతరం గ్రామ సర్పంచ్ వెంకటేష్ సహకారంతో ప్రాథమిక పాఠశాల కు కంప్యూటర్లను బహుకరించిన ఎంపీ డీకే అరుణ.కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి , పగడాకుల శ్రీనివాస్ , లక్ష్మీ కాంత్ రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ మంజుల , కౌన్సిలర్ సత్య రఘుపాల్ ,జిల్లా బీజేపీ నాయకులు,కార్యకర్తలు ఎంపీ డీకే అరుణ గ్రామ సర్పంచ్ విజ్ఞప్తి మేరకు, గ్రామంలో బస్ స్టాండ్ నిర్మాణం, పూర్తి సహకారం అందిస్తాను.గ్రామాల్లో అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నాయి. రైతులకు సబ్సిడీ ఎరువులు అందిస్తుంది. మద్దతు ధర కల్పిస్తుంది అని విధాల రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది. గ్రామంలో ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదిగితేనే, దేశం అభివృద్ధి చెందుతుంది. ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత స్థానాల్లో ఉండాలి అంటే శ్రద్ధగా చదువుకోవాలి. SIR పక్రియ కొనసాగుతుంది.ప్రతి ఒక్కరు ఎన్నికల అధికారులకు సహకరించాలి.

## శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానంలో ఘనంగా వర్ణ యాగం



**చిన్న చింతకుంట జులై 6 (స్కై న్యూస్);** తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం కొలిచే వారికి కొంగుబంగారమైన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం లో సోమవారం ఆలయ ప్రధాన అర్చకులు వెంకటయ్య చార్యుల సమక్షంలోవరుణ యాగం పూజాకార్యక్రమం హర్షకులు నిర్వహించారు. ఈ వరుణ యాగం పూజ కార్యక్రమం ఎమ్మెల్యే జి, మధుసూదన్ రెడ్డి, ముక్కెర వంశస్థులైన దేవస్థానం ప్రముఖులు శ్రీరామ్ భూపాల్ దొరవారు ఆదేశానుసారము, శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయంలో పాలకమండలి చైర్మన్ బత్తుల బాలరాజు, ఆలయ పాలకవర్గ సభ్యులు ఆలయ కార్యనిర్వారణ అధికారి ఈవో మదనేశ్వర్ రెడ్డి, హర్షక బృందం, ఆలయ సిబ్బంది సమక్షంలో వరుణ యాగం పూజాకార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 7న తాగునీరు బంద్

**జోగులాంబ గద్వాల, జూలై 6 (స్కై న్యూస్):** గద్వాల జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా రేవులపల్లి,ధరూర్ మండలంలో నీటి శుద్ధి కర్మాగారం శుభ్రపరచడం జరుగుతున్నది.కావున ఈ నెల 7 వ తేదీన నీటి సరఫరా ఉండదని,ఆ తర్వాత యధావిధిగా నీటి సరఫరా చేయడం జరుగుతుందని మిషన్ భగీరథ గ్రిడ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.రవిచంద్ర కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

వార్తాతరంగాలు
మంగళవారం 07 జూలై 2026

# పార్టీ సమస్త గత నిర్మాణాన్ని గ్రామ, బూత్ స్థాయి వరకు బలోపేతం చేసే దిశగా కార్యచరణ చేపట్టాలి

**మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**



**దేవరకద్ర, కౌకుంట్ల జులై 6 (స్కై న్యూస్);** కౌకుంట్ల మండలంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేక సమావేశం.దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల మండల కేంద్రంలో కౌకుంట్ల మండల పరిధిలోని రాజోలి, పుట్టపల్లి, ఇస్రంపల్లి, కౌకుంట్ల గ్రామాల బూత్‌ల వారీగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా చేపట్టాలని, కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంపై ప్రతి కార్యకర్త పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అలాగే పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మరింత బలోపేతం చేసే దిశగా కార్యాచరణ చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పలు కీలక సూచనలు చేస్తూ, బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

# ముఖర్జీ ఆశయాలతో ముందుకు సాగాలి

**ఎంపి డి కే అరుణ**




**నారాయణపేట జూలై 6: (స్కైన్యూస్)** జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో ముందుకు సాగాలని పాలమూరు ఎంపీ డి కే అరుణ కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు.సోమవారం శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా నారాయణపేటలో జరిగిన బిజెపి జిల్లా సమావేశంలో ఆమె ముఖర్జీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరంనారాయణపేట జిల్లా బిజెపి కార్యవర్గ సమావేశంలో జిల్లా నేతలకు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.సమావేశంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు సత్య యాదవ్,బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి, పగడాకుల శ్రీనివాస్, కొండయ్య, లక్ష్మీ కాంత్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ శ్వేతా వైస్ చైర్మన్ మంజుల, జిల్లా జనరల్ సెక్రటరీలు తిరుపతి రెడ్డి ,లక్ష్మీ శ్యామ్ సుందర్ ,జిల్లా ముఖ్య నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అరుణ మాట్లాడుతూ శ్యామ ప్రసాద్ ముఖర్జీ స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోదీ సఫారీ పరిపాలన చేస్తున్నారన్నారు.పార్టీ కార్యక్రమాలు కింది స్థాయి వరకు తీసుకువెళ్లాలన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలనీ సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగట్టాలన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీల పై,రాష్ట్ర ప్రభుత్వం పై ఎన్ని పోరాటాలు చేసిన తక్కువే.నన్నారు.క్షేత్ర స్థాయిలో పోరాటం చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు ఇప్పించుకుం టున్నారన్నారు. అర్హులకు ఇండ్లు వచ్చేలా బీజేపీ కార్యకర్తలు,నాయకులు పోరాటం చేయలన్నారు. పోరాటాలు చేసినప్పుడే అధికారంలోకి రావడం సాధ్యమౌతుంది.పోరాటాలు చేస్తేనే అధికారంలోకి రావడం సాధ్యం అవుతుందన్నారు.రైతులకు, మహిళలకు,యువతకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కొట్లాడుదాం.రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఏం చేస్తుందో వివరించి అన్ని వర్గాలలో విశ్వాసం నింపాలన్నారుబీజేపీ కి ప్రజలు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారనీపార్టీ కార్యక్రమాలు నిబద్ధతతో నిర్వహించాలని పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నాననీ తెలిపారు.

# ఘనంగా ప్రజానాయకుడి జన్మదిన వేడుకలు



**జగిత్యాల జిల్లా/రాయికల్,జూన్06:-** జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. టపాసులు పేల్చి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొండపల్లి రవీంధ ర్ రావు మాట్లాడుతూ, డాక్టర్ సంజయ్ కుమార్ పేద ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తూ ప్రజల ఆదరణ పొందారని, ఇటీవల గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆయన సేవలకు గుర్తింపని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల మధ్య ప్రజానాయకుడిగా నిలిచారని పేర్కొన్నారు.నాయకుడు కోల శ్రీనివాస్ మాట్లాడుతూ, మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, ఆస్పత్రి ఆధునికీకరణతో పాటు వేలాది మందికి సొంతింటి కలను నెరవేర్చడంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కీలక పాత్ర పోషించారని, ప్రజల విశ్వాసంతో రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ ఛైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, ఫా క్స్ ఛైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గంద్ర రమాదేవి, బాపురపు నర్సయ్య, సర్పంచ్‌లు మల్లేశం, బెజ్జంకి మోహన్, సాయిరాజ్, బానోత్ రమేష్,నాయకులు జక్కుల చంద్రశేఖర్, సురేందర్ నాయక్, ప్రసాద్, సామల్ల వేణు, పుప్పోజి మహేంధర్, ముక్కెర ప్రసాద్, అల్లే పురుషోత్తం, అరవింద్, సంతోష్, శ్రీనివాస్, సంగెం రమేష్, రాజేశం, బొద్దుల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగంవచేసుకోవాలి

**ఎంపి డి కే అరుణ**

**నారాయణపేట జూలై 6:( స్కైన్యూస్)** పేద ప్రజలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకో వాలని పాలమూరు ఎంపీ డి కే అరుణ అన్నా రు.సోమవారం ఆమె నారాయణపేట పట్టణానికి చెందిన కమలాబాయి,నారాయణరావు,వెంకటప్ప, సదానంద్ ,రాదాబాయి,విజయలక్ష్మి, మాలే బాలయ్యకు సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.అనారోగ్యంతో బాధపడిన వారికి వైద్య ఖర్చుల నిమి త్తం ప్రభుత్వం పరంగా చెక్కు లు అందజేశారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వ్యక్తి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథ కాలను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయ వాది నందు నామాజీ మాట్లాడుతూ చెక్కు అందజేసిన ఎంపీ డి కే అరుణ కు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జూలై 6 ప్రపంచ జూనోసిస్ దినోత్సవం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డా॥బి. మల్లయ్య**

**ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించిన పశుసంవర్ధక శాఖ**







**చుంచుపల్లి జూలై 6( స్కై న్యూస్):** ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా పశువైద్యశాల కొత్తగూడెం నందు కుక్కలకు టీక వేయు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డా॥బి. మల్లయ్య, సంచాలకులు డా॥ ఎం.రవీంద్రనాథ్ ధాగూర్ ప్రాంతీయ పశువైద్యనశాల ఇంచార్జ్ డా॥ వి సంతోష్ బుచ్చిబాబు ఈరు ఎల్ ఎస్ ఏ పశు గణన సహాయకుడు ఇబ్రహీం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జంతువుల నుంచి మనుషులకు వ్యాపించే వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచాలని పశుసంవర్ధక శాఖ పిలుపునిచ్చింది.జంతువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించడం, పరిశుభ్రత పాటించడం, అనారోగ్యంతో ఉన్న జంతువులకు వెంటనే వైద్య సేవలు అందించడం ద్వారా జూనోటిక్ వ్యాధులను నివారించవచ్చని అధికారులు తెలిపారు.రేబీస్, లెప్టోస్పిరోసిస్, ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా (బర్డ్ ఫ్లూ), క్షయవ్యాధి (ట్యూబర్క్యులోసిస్), నిపా వైరస్ వంటి వ్యాధులు జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే అవకాశం ఉందని పేర్కొన్నారు.జంతువులను నిర్వహించే సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, పాలు, మాంసం, గుడ్లను సరిగా వండి తీసుకోవడం, పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించడం, అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే వెంటనే పశువైద్యులను సంప్రదించాలని సూచించారు. అనారోగ్య జంతువులలో సన్నిహిత సంబంధం. జంతువుల మలం, మూత్రం, లాలాజలం తాకడం కలుషిత నీరు, ఆహారం తీసుకోవడం కాటు వేయడం (కుక్క, పాము, ఎలుక మొదలైనవి)గాలుల ద్వారా వ్యాప్తం (తుమ్మడం, దగ్గడం)సరైన శుభ్రత లేకపోవడం 4. టి.బి. క్షయ వ్యాధి) వైరస్ వల్ల వస్తుంది. కుక్క కాటు, పిల్లి, కోతి, నేయి వంటి జంతువుల ద్వారా వ్యాపిస్తుంది.లక్షణాలు: జ్వరం, తలనొప్పి, నీళ్లు చూసినా భయపడటం, మానసిక ఆందోళన, చివరికి మరణం. నివారణ: కుక్కలను వ్యాక్టీన్ చేయంచండి.కాటు తగిన వెంటనే వైద్యుడిని సంప్రదించండి.సాల్చేనెల్లోసిస్ లెప్ట్‌లా బ్యాక్టీరియా వల్ల వస్తుంది.ఎలుకల మూత్రంతో కలుషితమైన నీరు, మట్టి ద్వారా వ్యాపిస్తుంది.లక్షణాలు: జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, కళ్లు ఎరుపు, వాంతులు,నివారణ: కలుషిత నీరు త్రాగకండి. కాళ్లు కు చెప్పులు ధరించండి, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి.బ్రుసెల్లా బ్యాక్టీరియా వల్ల వస్తుంది. పశువుల ద్వారా మనుషులకు వ్యాపిస్తుంది.లక్షణాలు: దీర్ఘకాలిక జ్వరం, చెమటలు, కీళ్ల నొప్పి, బలహీనతనివారణ: పశువులకు పరీక్షలు చేయించి నియంత్రించండి అని వారన్నారు.

# ఉద్యోగుల సర్వీస్ రూల్స్ అమలు విషయం లో.. హైకోర్టు తీర్పు హర్ష నీయం

**ఆల్ ఇండియా న్యూ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తెలంగాణ అధ్యక్షులు మాచన రఘునందన్**



**హైద్రాబాద్ జులై 6 :**ఉద్యోగుల సర్వీస్ రూల్స్ అమలు విషయం లో.. హైకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల హర్షం వ్యకకస్తున్నట్టు ఆల్ ఇండియా న్యూ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తెలంగాణ అధ్యక్షులు మాచన రఘునందన్ తెలిపారు.సోమవారం నాడు ఆయన హైదరాబాద్ లో మాట్లాడుతూ.. ఉద్యోగుల పట్ల కొందరు అధికారులు ఏక పక్షం గా వ్యవహరించడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం అని ఉన్నత ధర్మాసనం స్పష్టం చేయడం ఎంతో మంది ఉద్యోగులకు విషయం పట్ల అవగాహన వచ్చేలా చేసిందన్నారు.కొందరు ఉన్నతాధికారులు ఉద్యోగుల పట్ల తమ ఇష్టారీతిన నిర్ణయాలు తీసుకోవడం వల్ల ఉద్యోగుల సర్వీస్ లో రిమార్క్ వచ్చే అవకాశం ఉండటమే గాక..వారు పని చేసే ఆయా కార్యాలయాలలో తోటి సిబ్బంది తో పాటు ఇతర అధికారులు చులకన భావం తో..వ్యవహరించే అవకాశం ఉందని రఘునందన్ వివరించారు. ఓ ఉద్యోగి పై చర్య తీసుకునే ముందు..మెమో ,ఆ తర్వాత షో కాజ్ నోటీసు ఇచ్చే నియమ నిబంధన ఉందన్నారు. ఈ సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా..ఉన్నతాధికారులు తమ ఈగో కు ఉద్యోగులను బలి చేయడం సముచితం కాదని రఘునందన్ అభిప్రాయపడ్డారు. తనకు అన్యాయం జరిగింది అని ఉద్యోగులు కోర్టు ను ఆశ్రయించేలా.. ప్రభుత్వాన్ని ప్రశ్నించేలా అవకాశం కల్పిస్తున్నది కొందరు ఉన్నతాధికారుల మితిమీరిన ఈగో నే అని రఘునందన్ అవేదన వ్యక్తం చేశారు.అంతా మా ఇష్టం.మేం చేసేదే కరెక్ట్ అన్న చందాన ఆలోచించడం..ఆ మేరకు వ్యవహరించడం అటు అధికారులు,ఇటు ఉన్నతాధికారులు తమ విచక్షణ తో.. ఒక్క మారు ఆలోచించుకోవాలని రఘునందన్ విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు కోర్టును ఆశ్రయించి న్యాయం కోసం ప్రార్ధన చేసే పరిస్థితి రాకూడదని.రఘునందన్ ఆశా భావం వ్యక్తం చేశారు.

### ప్రభుత్వ నిధులతో నిర్మించిన

# ప్రెస్ క్లబ్ అందరూ జర్నలిస్టులదే

**--అన్ని జర్నలిస్టు సంఘాలకు సమాన అవకాశాలు కల్పించాలి.**

**--కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే (హెచ్-143) వినతి**



**వేములవాడ, జూలై 06**: వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనాన్ని అన్ని జర్నలిస్టు సంఘాల సభ్యులు సమానంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (హెచ్–143) వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలోజిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేములవాడ ప్రెస్ క్లబ్ భవనం ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ప్రభుత్వ నిధులతో నిర్మించబడిన జర్నలిస్టుల అందరి ఆస్తి అని పేర్కొన్నారు. ఈ భవనం ఏ ఒక్క జర్నలిస్టు సంఘానికి మాత్రమే పరిమితం కాకుండా,వేములవాడ ప్రాంతంలోని అన్ని జర్నలిస్టుల వృత్తిపరమైన అవసరాలు, సమావేశాలు,శిక్షణా కార్యక్రమాలు,సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ కోసం ఏర్పాటు చేయబడిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏ ఒక్క సంఘానికే పరిమితం చేయకుండా, గుర్తింపు పొందిన వేములవాడ ప్రాంతంలోని అన్ని జర్నలిస్టు సంఘాల సభ్యులు ఎలాంటి వివక్ష లేకుండా వినియోగించుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.జర్నలిస్టుల ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, సమానత్వం, వివక్ష రహిత విధానం అమలయ్యేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలని టీయూడబ్ల్యూజే (హెచ్–143) విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ సభ్యులు జితేందర్, ఉపాధ్యక్షులు సిహెచ్.దేవరాజు, విష్ణు, జబ్బార్, పంపరి నాగరాజు,ఫాహద్, జిల్లా రమేష్, కముటాల విజయ్, చౌటుపల్లి వెంకటేష్, షబ్బీర్, ఇమ్రాన్, అజర్ లు పాల్గొన్నారు.

# డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత దంత ,నేత్ర వైద్య శిబిరం....




**హైదరాబాద్, (సైదాబాద్) జులై 6:**డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో సైదాబాద్‌లోని ఆనంద మార్గ స్కూల్ ఆశ్రమంలో ఉచిత దంత వైద్య మరియు నేత్ర వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ శిబిరంలో సుమారు 200 మంది విద్యార్థులకు దంత పరీక్షలు, నేత్ర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు మరియు ఆరోగ్య అవగాహన కల్పించారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా నిపుణులైన వైద్యులు తమ సేవలను అందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి తదుపరి చికిత్స కోసం సూచనలు అందించారు. ఈ సందర్భంగా సొసైటీ ఎక్సగ్యూటీ మెంబెర్ జి.మాధవి మాట్లాడుతూ శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన ఆనంద మార్గ స్కూల్ ఆశ్రమం,యాజమాన్యానికి, వైద్య బృందానికి, వాలంటీర్లకు మరియు సేవా కార్యక్రమంలో భాగమైన ప్రతి ఒక్కరికీ ది డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు."ప్రతి చిన్నారి ఆరోగ్యమే మన సమాజ భవిష్యత్తు" అనే సంకల్పంతో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను భవిష్యత్తులో కూడా మరిన్ని ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# పలు వివాహా, శుభకర్యాలలో పాల్గొన్న బండ్ల సాయి సాకేత్ రెడ్డి



**జోగులాంబ గద్వాల, జూలై 6 (స్కై న్యూస్):**మునిసిపల్ ఛైర్పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహులు,గద్వాల చైర్మన్ సుభాన్. గద్వాల నియోజకవర్గం గద్వాల పట్టణం, గద్వాల మండలంలోని పలు గ్రామాలలో జరిగిన పలు వివాహ వేడుకలు, గృహప్రవేశాలకు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు సాయి సాకేత్ రెడ్డి గారితో పాటు తెలుగోనిపల్లి సర్పంచ్ దాసరి బిసన్న, కొండాపురం సర్పంచ్ పవన్, కో ఆప్షన్ గంట రమేష్, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, అశోక్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బిసన్న, భాస్కర్, కేశవ్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, ప్రవీణ్,వెంకటాపురం గోపి, ఆంజనేయులు, శ్రీధర్, జంబూ వెంకటేష్ గ్రామాల నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి



**నారాయణపేట జూలై 6( స్కైన్యూస్)** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 31 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డి.ఆర్.ఓ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో, డి.ఆర్.ఓ.రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వార్తాతరంగాలు

మంగళవారం 07 జూలై 2026

## సంవత్సరం పూర్తయిన
# తేలని పసికందు మృతి

**డాక్టర్ నిర్లక్ష్యానికి డాక్టర్స్ డే రోజున పసికందు మృతి**

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఎఫ్ఐఆర్ నమోదు**

**అడిషనల్ కలెక్టర్ కు డిఎంహెచ్వో కు ఫిర్యాదు**

**గిరిజన జిల్లాలో గిరిజనులకు న్యాయం జరిగేటప్పుడు ?**

**సొంత ప్రైవేట్ హాస్పటల్ లోనే ఉంటూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఫోన్ ద్వారా నర్సులతో వైద్యం చేపిస్తున్న డాక్టర్**





**పాల్వంచ జూలై 6( స్కై న్యూస్)** భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో 2025 జూలై ఒకటో తారీఖున ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ నిండు గర్భిణి కడుపు కోత పలువురిని శోక సముద్రంలో ముంచిన ఘటన జరిగి సంవత్సరం పూర్తయిన నేటికీ విచారణ పూర్తి కాకపోవడం గిరిజన జిల్లాలో గిరిజనులకు న్యాయం జరిగేది ఎప్పుడు అంటూ పలువురు నిలదీసే పరిస్థితి భద్రాద్రి జిల్లాలో ఏర్పడ్డది. పూర్తి వివరాల్లోకి వెళితే 2025 జూలై ఒకటో తారీఖున లక్ష్మీదేవి పల్లి మండలం తోక బంధాల గ్రామానికి చెందిన కరుణ 23 సంవత్సరాలు ప్రసవం కోసం వచ్చిన గర్భిణీని పలు విధాలుగా ఇబ్బందికి గురి చేస్తూ నొప్పులు వస్తున్నాయని తట్టుకోలేక ఆపరేషన్ చేయమని రెండు చేతులు జోడించి ప్రాధేయపడిన కనికరించని డాక్టర్ .డాక్టర్ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యానికి ఆరోగ్యంగా ఉన్న పసికందు మరికొద్ది సేపట్లో లోకాన్ని చూడాల్సిన పసికందు డాక్టర్ నిర్లక్ష్యం కి నిర్జీవంగా బిడ్డను తల్లికి అప్పగించిన సంఘటన ఆనాడు పలువురిని కంటతడి పెట్టించిశీది 2025 లో సంవత్సరంలో కలెక్టర్ భార్య పాల్వంచ దవాఖానలో ప్రసవించడం సంఘటన జిల్లా వాసులందరికీ తెలిసిందే ఒక కలెక్టర్ భార్య పాల్వంచ ఆస్పటల్ కాన్పు అయింది కదా అని భరోసాతో హాస్పిటల్ క్ని 9 నెలలు బిడ్డను మోస్తూ బిడ్డకు జన్మనివ్వాలని ఎంతో ఆశతో వచ్చిన వారికి నిరాశే ఎదురైది. డాక్టర్ హాస్పిటల్ కి రాకుండానే ఫోన్ ద్వారా వారి సొంత ప్రవేట్ హాస్పిటల్ లో ఉంటూ ఫోన్ ద్వారా ట్రీట్మెంట్ ఇస్తూ లోకాన్ని చూడాల్సిన పసికందు ను పొట్టను పెట్టుకున్నారు. నిర్జీవంగా ఉన్న శిశు వును వారికి బహుమతిగా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అందజేసిన సంఘటన. ఉన్నవారికి ఒక తీరుగా లేనివారికి ఒక తీరుగా వ్యత్యాసం చూపిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి తీరుపై పలువురు మండిపడుతున్నారు. బిడ్డను కోల్పోయిన కుటుంబం మరో బిడ్డ ఇలా నిర్లక్ష్యంగా డాక్టర్ల వల్ల చనిపోకూడదని ప్రభుత్వ సిబ్బంది డాక్టర్ అనూష లక్ష్మి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది వెంటనే స్పందించిన పోలీస్ అధికారులు స్టేషన్ ఎస్ఐ సుమన్ ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 226/2025 చేయడం జరిగింది. డ్యూటీలో ఉన్న డాక్టర్ నిర్లక్ష్యం వల్లే బిడ్డ చనిపోయిందని ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు ప్రైవేట్ హాస్పిటల్ నిర్వహిస్తూ అప్పుడప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిని కూడా సందర్శిస్తున్న డాక్టర్లు బిడ్డని కోల్పోయిన తల్లిదండ్రులకు కుటుంబాలకి ఎటువంటి సమాధానం చెబుతారు. ఇటువంటి దారుణమైన సంఘటన జరిగి సంవత్సరం పూర్తయినప్పటికీ కూడా దానిపై ఎటువంటి చర్యలు తీసుకుపోవడం చూస్తుంటే గిరిజన జిల్లాలో గిరిజనులకు ఎట్టి పరిస్థితులు న్యాయం జరగదా అనే సందేహం రాక తప్పడం లేదు నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జరిగిన సంఘటనను ఫిర్యాదును పరిగణంలోకి తీసుకొని డాక్టర్ పై క్రిమినల్ కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్న కుటుంబ సభ్యులు. సంఘటన జరిగిన దానిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ జిల్లా అడిషనల్ కలెక్టర్కు బిఎంహెచ్వో కు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు అయినప్పటికీ నేటి వరకు విచారణ పూర్తికాని పరిస్థితి భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాలో చోటు చసుకుంది మరి ఇప్పటికైనా అధికారులు స్పందించి కోల్పోయిన కుటుంబానికి మునుముందు డాక్టర్ల నిర్లక్ష్యానికి బిడ్డలను కోల్పోకుండా ఉండేవిధంగా డాక్టర్ పై సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న పలువురు కుటుంబ సభ్యులు.

## గురుకుల కళాశాలకు సొంత భవనం నిర్మించాలి...



**నాగర్ కర్నూల్ జులై 6( స్కై న్యూస్)** మండల పరిధిలోని శ్రీపురం గ్రామ శివారులో కొనసాగుతున్న మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల బాలుర కళాశాలకు సొంత భవనం నిర్మించాలని సమస్యలు పరిష్కరించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు డిమాండ్ చేశారు సోమవారం ప్రతినిధుల బృందం కళాశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత



భవనం లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని తెలకపల్లి సింగోటం అంబటిపల్లి ప్రాంతాలలో కొనసాగవలసిన గురుకుల కళాశాలలను ఇక్కడికి తరలించి రేకుల షెడ్డులో విద్యాబోధన చేయడం ద్వారా విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 400 మంది విద్యను అభ్యసిస్తున్న కనీస సౌకర్యాలు కూడా కల్పించకపోవడం దారుణం అన్నారు కళాశాల పరిసరంలో ప్రహరీ గోడ లేకపోవడం వల్ల విష సర్పాలు యదేచ్ఛగా సంచరించడంతో విద్యార్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సురేష్ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు సుల్తాన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**రంగారెడ్డి జిల్లా, జూలై 6 (స్కై న్యూస్):** కొందుర్గు మండల కేంద్రంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. చెరుకుపల్లి గ్రామానికి చెందిన మన్మారి సురేందర్, సోమారంపహాడ్ గ్రామానికి చెందిన బోల యాదయ్యలకు స్థానిక నాయకుల చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, పలువురు సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ లో పునీత ఆంటోనీ చర్చి వార్షికోత్సవానికి ఏర్పాట్లు..



**రంగారెడ్డి జిల్లా, జూలై 6 (స్కై న్యూస్):** షాద్‌నగర్ పట్టణంలోని పునీత ఆంటోనీ చర్చి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చర్చి పరిసరాల్లో పరిశుభ్రత పనులు చేపట్టారు. మున్సిపాలిటీ డోజర్ సహాయంతో పరిసరాలను శుభ్రం చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. ఈ పనులను షాద్‌నగర్ క్రిస్టియన్ మైనార్టీ ఇన్‌చార్జి రవితేజ, చర్చి కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి, బాలు తదితరులు పర్యవేక్షించారు. వార్షికోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## షాద్ నగర్ లో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి వేడుకలు



**రంగారెడ్డి జిల్లా, జూలై 6 (స్కై న్యూస్):** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా షాద్‌నగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య పాల్గొని ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, దేశ సమైక్యత కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370, 35ఏ రద్దుతో ఆయన ఆశయాలను సాకారం చేసిందని పేర్కొన్నారు. అందే బాబయ్య మాట్లాడుతూ, దేశ సమైక్యత కోసం ముఖర్జీ చేసిన సేవలు ప్రతి భారతీయుడికి ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అఖిలపక్ష నాయకుల కౌన్సిలర్ల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు వర్ధంతి



**దేవరకద్ర కొత్తకోట జులై 6 (స్కై న్యూస్);** కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలో సోమవారం బాబు జగ్జీవన్ రావు వర్ధంతి సందర్భంగా ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే బక్క నరసింహులు హాజరై బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లవి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు అయ్యన్న, బోయెజ్, అఖిల సుభాష్ జనంపల్లి ఇబ్రాయిల్, రాములు యాదవ్ పెంటన్న యాదవ్, సత్యం యాదవ్, గంగాధర్ వికాస్, మహేష్, రాజ్ కుమార్, రామస్వామి తో పాటు తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఉట్కూర్ లో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



**ఉట్కూర్ జులై 6 ( స్కై న్యూస్ )** నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంలో సోమవారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన అనంతరం. దళిత సంఘం నాయకులు ఆజమ్మగారు. మాజీ ఉపసర్పంచ్ కొండన్ గోపాల్ గారు మాట్లాడుతూ. బాబు జగ్జీవన్ రామ్ ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు సామాజిక న్యాయవాది భారత దేశ మాజీ ఉప ప్రధానమంత్రి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని దేశ సేవ చేశారు. స్వతంత్రం తర్వాత దాదాపు మూడు దశాబ్దాలకు పైగా కేంద్ర మంత్రిగా వివిధ కీలక శాఖలను నిర్వహించారు. ముఖ్యంగా దళిత్తులు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసి సమాన హక్కులు మరియు సామాజిక న్యాయం కోసం పోరాడాడు. వ్యవసాయం రక్షణ కార్మిక సంక్షేమం వంటి రంగాల్లో విశేష సేవలు అందించారు. ఆయన నిజాయితీ ప్రజాసేవ అంకితభావం కారణంగా భారత రాజకీయ చరిత్రలో గొప్ప నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన దేశానికి చేసిన సేవలు గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆజమ్మ. కొండన్ గోపాల్. కొక్కు నరసింహ. కొండన్ భరత్. తిమ్మప్ప. సహదేవ్. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం దృష్ట్యా విద్యుత్ ప్రమాదాల నివారణకు ఎన్ పి డి సి ఎల్ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలి

**రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి**




**పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జూలై 06. (స్కై న్యూస్ )**వర్షాకాలం దృష్ట్యా తీసుకోవల్సిన ముందస్తు జాగ్రత్తలకు సంభవించి సోమవారం తన ఛాంబర్‌లో టీజీ ఎన్పీడీసీఎల్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి ఖని ఎ డి ఇ గా నూతనంగా భాధ్యతలు స్వీకరించిన గుండు శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ఎన్ పి డి సి ఎల్ వద్ద పరిష్కారం కాకుండా పెండింగ్ లో ఉన్న పలు సమస్యలను ప్రస్తావించారు.పలు చోట్ల రోడ్డు వెడల్పు కు ఆటంకంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ , విద్యుత్ స్తంభాలను వెంటనే తరలించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. గోదావరి ఖని ప్రదాన చౌరస్తా నుండి న్యూ అశోక థియేటర్ వైపు విధ్యుత్ స్తంభాలను తరలించడానికి డిమాండ్ నోట్ ఇవ్వాలని అన్నారు. ఇళ్ల మీద వేలాడుతున్న తీగలను సరిచేయడానికి నగర పాలక సంస్థ చెల్లించిన రూ 17.61లక్షలకు వినియోగ దృవీకరణ పత్రం ఇవ్వాలని అన్నారు. శాలపల్లి రోడ్ లో సోలార్ ప్లాంట్ ప్రక్కన ఉన్న చెట్లకొమ్మలతో తో విధ్యుత్ సరఫరాకు తరచుగా అంతరాయం కలుగుతుందని ఎన్ పి డి సి ఎల్ అధికారులు దృష్టికి తీసుకురాగా మేయర్ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవలసిందిగా ఎన్ టి పి సి అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు . విద్యుత్ సరఫరాలో వర్షాల కారణంగా అంతరాయం ఏర్పడితే తక్షణమే స్పందించేలా 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు. కార్పొరేటర్లను సమన్వయం చేసుకుంటూ డివిజన్ లలో ఏ సమస్య వచ్చినా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎన్ పి డి సి ఎల్ అధికారులు వంశీ , జమీల్ , నారాయణ తదితరులు ఉన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మేయర్ పరిశీలించారు. నాలుగవ డివిజన్ ఉదయ్ నగర్, పవర్ హౌజ్ కాలనీ లో త్వరలో రోడ్డు నిర్మాణం జరపనున్న వీధులను పరిశీలిశీచారు. అనంతరం గోదావరి ఖని బస్ స్టాండ్ వద్ద జరుగుతున్న పరిశుభ్రతా పనులను పరిశీలించారు. సప్తగిరి కాలనీ లోని జ్యోతి బా బి సి సంక్షేమ పాటశాల లో సమస్యలను పరిశీలించి త్వరిత గతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పెద్ద కాలువను పరిశీలించారు . రామగుండం పట్టణంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు , విద్యుత్ స్తంభాల తరలింపు పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు , నగర పాలక సంస్థ ఎ. ఇ . మీర్ , టి పి ఎస్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఏఎన్‌ఎమ్‌లకు సబ్ సెంటర్ల కేటాయింపునకు కౌన్సెలింగ్ నిర్వహణ

**జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్**



**కొత్త గూడెం జూలై 6( స్కై న్యూస్):**తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల ప్రక్రియలో భాగంగా జిల్లాలోని పలు ఆరోగ్య ఉప కేంద్రాల్లో రెగ్యులర్ ఏఎన్‌ఎమ్‌లు విధుల్లో చేరిన నేపథ్యంలో, ఖాళీగా ఉన్న ఉప కేంద్రాలకు ఔట్‌సోర్సింగ్ ఏఎన్‌ఎమ్‌లను కేటాయించేందుకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ మాట్లాడుతూ, కౌన్సెలింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, సీనియారిటీ మరియు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఉప కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.నూతనంగా కేటాయించిన ఉప కేంద్రాల్లో ఔట్‌సోర్సింగ్ ఏఎన్‌ఎమ్‌లు వెంటనే విధుల్లో చేరి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశువులు, చిన్నారులకు అవసరమైన ఆరోగ్య సేవలు, టీకాల కార్యక్రమాలు, కుటుంబ నియంత్రణ సేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.జిల్లాలోని ప్రతి ఆరోగ్య ఉప కేంద్రంలో ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా వైద్య సేవలు అందేలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని డా. తుకారాం రాథోడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ సూపర్డెంట్ డిప్యూటీడెమో నాగలక్ష్మి డిపిఎంవోమోహన్, హెల్త్ సూపర్వైజర్లు శ్రీనివాసరావు, రాంప్రసాద్, జానకి సుశీల ఉమాదేవి విజయలక్ష్మి యూనియన్ నాయకులు పాల్గొన్నారు

## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి బీడు భూములకు సాగునీరు అందించాలి

**పెండింగ్ ప్రాజెక్టుల సాధన- జేపీసీ చైర్మన్ మిద్దెల సత్యనారాయణ..**



**రంగారెడ్డి జిల్లా, జూలై 6 (స్కై న్యూస్):** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేసి బీడు భూములకు నీరు అందించాలని షాద్‌నగర్ పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేపీసీ డిమాండ్ చేసింది. ఈ నెల 19న మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్న విస్తృత రౌండ్ టేబుల్ సమావేశానికి సంబంధించిన కరపత్రాలను షాద్‌నగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేపీసీ చైర్మన్ మిద్దెల సత్యనారాయణ మాట్లాడుతూ పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్, కాలువలు, పంప్‌హౌస్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ప్రాజెక్టులు పూర్తికాక రైతులు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేపీసీ కన్వీనర్ టీజీ శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి, శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి నిర్వహణ



**రంగారెడ్డి జిల్లా, జూలై 6 (స్కై న్యూస్):** చేవెళ్ల మండలంలోని కమ్మెట చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా నాయకులు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ చేవెళ్ల మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ సామాజిక సమానత్వానికి, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జాతీయ సమైక్యతకు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొబ్బిలి కుమార్ గౌడ్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్మదనం గ్రామంలో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం



**రంగారెడ్డి జిల్లా, జూలై 6 (స్కై న్యూస్):** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా కమ్మదనం గ్రామంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించారు. బూత్ నెం. 221 పరిధిలో 730 మంది ఓటర్లకు ఫారాలు పంపిణీ చేయగా, 300 ఫారాలు తిరిగి అందాయి. వాటిలో 50 దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. బూత్ నెం. 220 పరిధిలో 700 మందికి ఫారాలు పంపిణీ చేయగా, 320 ఫారాలు స్వీకరించి, 50 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి, బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి ఓటే పునాది

**ఓటర్ల క్లబ్ అధ్యక్షులు హన్మంత్ రావు**



**హైద్రాబాద్ జులై 6 :** ప్రజాస్వామ్యానికి ఓటే పునాది ని అర్హులైన పౌరులు తప్పిపోకుండా చూసుకుంటూ, మరణించిన, శాశ్వతంగా మార్చబడిన, నకిలీ, పౌరులు కాని ఓటర్ల పేర్లను తొలగించడం ద్వారా భారతదేశం అంతటా ఓటర్ల జాబితాలు కచ్చితమైనవని నిర్ధారించడం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) లక్ష్యం మని ఓటర్ల క్లబ్ అధ్యక్షులు.హన్మంత్ రావు తెలిపారు.ఎం.అశోక్,యూ.రమేష్,పుష్ప లత లతో కలిసి పోలింగ్ బూత్ 288,289 లలో పర్యటించారుఇంటింటికీ వస్తున్న దీూా ఓటర్లకు సంబంధించిన వివరాలను నింపుటకుఈ సహాయం చేస్తారు పౌరులు అందరూ ప్రతిష్ట మైన ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలని కోరారు.

## నాగార్జునసాగర్ ఎమ్మెల్యే ని కలిసిన కుపాసుపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం

**కూపాస్పల్లి పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు**



**హైద్రాబాద్ జులై 6 :**కుపాష్ పల్లి గ్రామంలో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడంలో భాగంగా చేపట్టిన మద్యపాన నిషేధం గురించి గౌరవనీయులు శాసనసభ్యులు శ్రీ కుందూరు జేవి రెడ్డి గారిని కలిసి చర్చించడం జరిగింది. అందుకుగాను ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించి ఇది పూర్తిగా అమలయ్యేలా బాధ్యత వహిస్తే ప్రోత్సాహకం కింద లక్ష రూపాయలను గ్రామ అభివృద్ధికి అందజేస్తానన్నారు. ఎమ్మెల్యే గారి నిర్ణయం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాళ్ళ వేణుగోపాల్ ఉప సర్పంచ్ చింతల లక్ష్మయ్య. వార్డు మెంబర్లు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# కేంద్రం నిధులతోనే అభివృద్ధి

**ఎంపీ.డీకే అరుణ**



**నారాయణపేట జూలై 6: (స్కైన్యూస్)** కేంద్ర ప్రభుత్వం నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్నదని రాష్ట్రం చేసింది ఏమి లేదని పాలమూరు ఎంపి.డి కే అరుణ అన్నారు.సోమవారం ఆమె నారాయణపేట నియోజకవర్గంలోని నారాయణపేట మండలం బోయిన్ పల్లి లో సి సి రోడ్డు పనులను ప్రారంభించి పాతశాలకు కంప్యూటర్ అందజేశారు.అలాగే పాక్ పల్లి,కొల్లంపల్లి గ్రామంలో హై మాస్ట్ లైట్లను ప్రారంబించారు.ధన్వద మండలం మంత్రినిపల్లి లో హై మాస్ట్ లైట్లను,సి సి రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంబించారు.ఈ సందర్భంగా ఎం పి మాట్లాడుతు గ్రామ పంచాయతీల భవ నాలు, అంగన్వాడీ భవనా లు, మహిళా సంఘాల భవనాలు, సీసీ రోడ్లు, ఉపాధి హామీ లో 60శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నదన్నారు.అన్ని అభివృద్ధి పనులలో కేంద్రం నిధులు ఉన్నాయ న్నారు.కృష్ణా మండలానికి రైల్వే స్టాప్ ఏర్పాటు చేయించింది కేంద్ర ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.అమృత్ పథకం లో డ్రైనే జీలు, త్రాగునీరు, చెరువుల పునరుద్ధరణ చేస్తుంది కేంద్ర ప్రభుత్వమే నన్నారు.భూ సేకరణ కాకపోవడం ద్వారానే రైల్వే ప్రాజెక్టుల ఆలస్యం జరుగుతుం దన్నారు.మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులు పోరాటాలు చేసి సాధించుకున్నానన్నారు.పదేళ్లు పాలించిన బి ఆర్ ఎస్, రెండేళ్లలో కాంగ్రెస్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయలేదనీ విమర్శిం చారు.ఆర్ అండ్ ఆర్ పనులు అనేక ప్రాజెక్టుల కింద పెండింగ్ లో ఉన్నాయన్నారుకేసీఆర్ మాదిరిగానే రేవంత్ రెడ్డి మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారనీ విమర్శించారు.ఆరు గ్యారంటీలు అన్నారు.. హామీలు చేసినవి ఎన్ని,ఒక్కో మహిళలకు 75 వేల బకాయిలు పడిందన్నారు.పెన్షన్ల పెంపు,కొత్త పెన్షన్ లు లేవు అన్నారు.ఈ ప్రభుత్వం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత కాంగ్రెస్ మూటగట్టు కుందన్నారు.కళ్యాణ లక్ష్మీ తులం బంగారం, నిరుద్యో గులకు ఉద్యోగాలు ఏది ఇవ్వలేదన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చేసిన అప్పులు,అభివృద్ధి ఎంతో ప్రజలకు చెప్పాలనీ డిమాండ్ చేశారు. పాలమూ రు రంగారెడ్డి ప్రాజెక్ట్ జాతీయ హోదా అని మాట్లాడుతున్నారు.జూరాల నుంచి నార్లపూర్ కు అప్రోచ్ మార్చారనారు.మొదట రూపొందించిన ప్రాజెక్ట్ కానే కాదన్నారు.జూరాల నుంచి నీళ్లు తీసుకొని మహబూబ్ నగర్ పార్లమెంట్ తో పాటు రంగారెడ్డి జిల్లాకు నీళ్ళు ఇవ్వవచ్చు కదా.అన్నారు.పెండింగ్ ప్రాజెక్టులు ఎక్కడి గొంగళి అక్కడే ఉందన్నారు. రెండున్నర ఏళ్ళు అయిపోయింది ఇంకా ఎప్పుడూ చేస్తారు అనే ఆవేదన ప్రజల్లో ఉందన్నారు.పది వేల కోట్లు పెడితే మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో మెజారిటీ గ్రామాల కు రోడ్లు వస్తాయనీ సీఎం గా ఉండి కనీసం అది కూడా చేయలేరా అని ప్రశ్నించారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే .రతంగ్ పాండురెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి,పగుడాకుల శ్రీనివాసులు ,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో “గ్రీన్ & క్లీన్ క్యాంపస్” కార్యక్రమం



**వనపర్తి జులై 6(స్కైన్యూస్ ):**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) వనపర్తి జిల్లా ఆత్మకూరు శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో “గ్రీన్ క్యాంపస్ -- క్లీన్ క్యాంపస్” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణను ఏబీవీపీ కార్యకర్తలు, విద్యార్థులు కలిసి శుభ్రపరిచి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కన్వీనర్ దేవర్ల కార్తీక్ మాట్లాడుతూ, పరిశుభ్రమైన క్యాంపస్ విద్యార్థులకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని కల్పిస్తుందని అన్నారు. క్యాంపస్‌ను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి విద్యార్థి, అధ్యాపకుడు, సిబ్బంది బాధ్యత అని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత వస్తువులను వినియోగించాలని, చెత్తను చెత్తబుట్టల్లోనే వేయాలని సూచించారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించడం, తరగతి గదులు, గ్రంథాలయం, ప్రయోగశాలలు, క్రీడా మైదానాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవవచ్చని తెలిపారు.పరిశుభ్రత కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణతో పాటు వ్యాధుల నివారణకు దోహదపడతాయని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ “నా క్యాంపస్ -- నా బాధ్యత” అనే భావనతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. “స్వచ్ఛమైన క్యాంపస్ -- ఆరోగ్యకరమైన సమాజానికి తొలి అడుగు” అనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి మ్యాతారి గణేష్, అనిల్, నవీన్ పాటు కళాశాల విద్యార్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి

**డాక్టర్ బూర నర్సయ్య గౌడ్**



**హైదరాబాద్ జూలై 6:** డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి జయంతి సందర్భంగా నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వారి చిత్రపటానికి మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ౄవీ విశ్వకర్మ యోజన తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారు స్వతంత్ర భారతదేశ తొలి కేంద్ర మంత్రివర్గంలో పరిశ్రమలు మరియు సరఫరాల శాఖ మంత్రిగా సేవలందించిన మహోన్నత నాయకుడని అన్నారు. దేశ సమగ్రత, జాతీయవాదం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడిగా, భారతీయ జనసంఘ్‌ను స్థాపించి దేశ రాజకీయాలకు జాతీయవాద దిశను చూపిన దార్శనికుడిగా ఆయనను కొనియాడారు జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన విధానాన్ని డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించారని, “ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు ఉండకూడదు” అనే నినాదంతో దేశ ఏకత్వం కోసం ఉద్యమించారని తెలిపారు. ఆ ఉద్యమంలో భాగంగా జమ్మూ కాశ్మీర్‌కు వెళ్లిన సమయంలో అరెస్టై, 1953 జూన్ 23న నిర్బంధంలోనే ఆయన ప్రాణత్యాగం చేశారని పేర్కొన్నారు. దేశ సమగ్రత కోసం ఆయన చేసిన త్యాగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్‌కు సంబంధించిన ప్రత్యేక నిబంధనలను రద్దు చేయడం ద్వారా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి చిరకాల సంకల్పాన్ని సాకారం చేసిందని, ఇది దేశ ఏకత్వాన్ని మరింత బలోపేతం చేసిన చారిత్రాత్మక నిర్ణయమని డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు.డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి దేశభక్తి, త్యాగం, జాతీయ సమగ్రత పట్ల ఉన్న అంకితభావం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని, వారి ఆశయాలను ఆచరణలో కొనసాగించడమే వారికి నిజమైన నివాళి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేటిఆర్ కన్నెపల్లి పంపు హౌస్ దగ్గర కు పోవడానికి సిగ్గు ఉండాలి

**తెలంగాణ సెంటుమెంట్ లేకుంటే మీ కుటుంబానికి అడ్రస్ లేదు**

**కేసీఆర్, కేటిఆర్ పై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం ఫైర్**




**హైద్రాబాద్ జులై 6 :**కేటిఆర్ కన్నెపల్లి పంపు హౌస్ దగ్గర కు పోవడానికి సిగ్గు ఉండాలి కేటిఆర్ యాత్ర చేస్తే 2014 నుండి 2023 వరకు చేసిన అసలు రంగు బయట పెడతాం తెలంగాణ సెంటుమెంట్ లేకుంటే మీ కుటుంబానికి అడ్రస్ లేదు రాహుల్ గాంధీ కాలి గోటికి కూడా కేటీఆర్ సరిపోడు నయిమ్ దోచిన ప్రజల సొమ్ము 2వేల కోట్లు ,భూములు ఎక్కడ పోయాయి నయిమ్ డబ్బు అంతా కేసీఆర్ పామ్ హౌస్ కు పోయింది సచివాలయంలో కట్టే ప్పుడు అండర్ గ్రౌండ్ లో నిజాం పెట్టిన లక్ష కోట్ల బంగారం,వజ్రాలు ఎక్కడ కు చేర్చారు వాటి మీద పై కేసీఆర్ మీద విచారణ చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.సోమవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ కేటిఆర్ దుబాయ్ లో కేదార్ తో 30 వేల కోట్లతో పెట్టుబడి పెట్టాడు లెక్కలలో తేడా వచ్చి దుబాయ్ లో కేటిఆర్, జీవన్ రెడ్డి, లు చంపించారు కేటిఆర్ లండన్, అమెరికాలో వేల కోట్లు ఎక్కడ పెట్టారో కేదార్ కు తెలుసు అందుకే కేదార్ ను చంపించారు కేంద్ర ప్రభుత్వం ఎందుకు విచారణ జరిపించలేదు కేసీఆర్, కేటిఆర్, హరీష్ రావుల దొర కుటుంబమే రాష్ట్రంలో జిమ్మిక్కులు చేస్తున్నారు రాష్ట్రాన్ని దోచుకున్న దొర కుటుంబాన్ని ప్రజలు నమ్మరు కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది, కర్త ,కర్మ క్రియ కేసీఆర్ కేసీఆర్ రైతుల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టలేదు లక్ష కోట్లు మింగడానికి మాత్రమే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాడు రైతులు ఎవరు రోడ్లు ఎక్కడం లేదు దొర కుటుంబం అధికారంలోకి రావాలని బావ, బామ్మర్దులు మాత్రమే బయటకు వస్తున్నారని అన్నారు.దొర కుటుంబాన్ని మళ్ళీ అధికారంలోకి రానియ్యం నామెదడు పెట్టి కట్టాను అన్న కెసిఆర్ 38 వేల కోట్ల అంచనాను లక్ష కోట్లకు పెంచిండు,లక్ష కోట్లు దోచుకుండు మూడు ఏండ్లకే కాళేశ్వరం కూలిపోయింది కన్నెపల్లి పంపు హౌస్ నింపితేఅన్నారం,సుందిళ్ళ కొట్టకపోతుంది 45 గ్రామాలు కొట్టుక పోతుంది,భద్రాచలం దేవాయం కొట్టక పోతుంది అని చీణూూ సీరియస్ గా ప్రభుత్వానికి చెప్పింది 45 గ్రామాలు మునిగిపోతే రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బాధనాం చేయాలని కేటిఆర్ చూస్తుండు చీణూూ నిర్ణయాల మేరకే ప్రభుత్వం కట్టుబడి ఉంది మీరు పది ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు పీసీసి చీఫ్ రేవంత్ రెడ్డిని,కాంగ్రెస్ నేతలను అరెస్ట్ చేశారు మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టి మిమ్ముల్ని అరెస్ట్ చేయలేదు రేవంత్ రెడ్డి,ptc, mlc ,mp mla ముఖ్యమంత్రి అయిన చరిత్ర మేము నిజమైన 38శాతం రైతులకు రైతు భరోసా ఇచ్చాం కేసీఆర్ 70 శాతం సాగు లేని, గుట్టలు చెట్లకు రైతు బంధు ఇచ్చిండు దుబాయ్ పేరుతో దోచుకున్నది కేసీఆర్ చరిత్రమధ్యాహ్నం నుండి రాత్రి దాకా తాగే చరిత్ర కేసీఆర్ ది అన్నారు.

## షాద్‌నగర్‌లో జేపీసీ నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు



**రంగారెడ్డి జిల్లా, జూలై 6 (స్కై న్యూస్):** భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 41వ వర్ధంతి సందర్భంగా షాద్‌నగర్‌లో తాలూకా జేపీసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. బ్లాక్ ఆఫీస్ ఎదుట ఉన్న ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బసవేశ్వర్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ దేశాభివృద్ధికి విశేష సేవలందించిన గొప్ప నాయకుడని కొనియాడారు. జేపీసీ చైర్మన్ మూలే జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్ మాట్లాడుతూ దళిత, బహుజన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, జేపీసీ నాయకులు పాల్గొన్నారు.

వార్తాతరంగాలు



# అమరావతి పేరు మార్పు సాధ్యమా

**విజయవాడ, జూలై 6:**ఆంధ్రప్రదేశ్ రాజధాని మార్పు వ్యవహారంలో జగన్ రెడ్డి వ్యూహాలు రోజుకో కొత్త రూపం దాలుస్తున్నాయి. రాజకీయంగా నినాదాలు ఇవ్వడం సులువే కానీ, వాటికి చట్టబద్ధత కల్పించడం వేరు. అధికారంలోకి వస్తే కేవలం ఒక జీవో ద్వారా లేదా రాష్ట్ర అసెంబ్లీ తీర్మానాల ద్వారా రాజధాని లేదా రాజధాని పేరు మార్చలేరు. ఎందుకంటే పార్లమెంట్‌లో ఉభయ సభల ఆమోదంతో 'ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) చట్టం' ను తీసుకువచ్చింది. ఈ చట్టంలో స్పష్టంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని నగరం పేరు 'అమరావతి' అని లిఖితపూర్వకంగా పొందుపరిచారు. భారత రాజ్యాంగం ప్రకారం ఒకసారి పార్లమెంట్ చట్టం చేసిన తర్వాత, దాని పరిధిలోని అంశాలను మార్చే అధికారం ఏ రాష్ట్ర ప్రభుత్వానికి గానీ, ముఖ్యమంత్రికి గానీ ఉండదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 254 ప్రకారం కేంద్ర చట్టానికి, రాష్ట్ర ప్రభుత్వ చట్టానికి లేదా ఆలోచనకు మధ్య ఘర్షణ వస్తే.. కేంద్రం చేసిన చట్టమే చెల్లుబాటు అవుతుంది. కాబట్టి జగన్ అసెంబ్లీలో మావిగన్ అని తీర్మానం చేసినా, అది పార్లమెంట్ చట్టం ముందు చెల్లకుండా పోతుంది. ఒకవేళ భవిష్యత్తులో జగన్ ముఖ్యమంత్రి అయ్యి, అమరావతి పేరును మార్చాలని పట్టుబడితే.. ఆయన ముందున్న ఏకైక మార్గం ఢిల్లీలోని పార్లమెంట్‌లో మళ్లీ సవరణ బిల్లు పెట్టేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడం.ప్రస్తుత , రాబోయే జాతీయ రాజకీయ సమీకరణాల్లో ఏ కేంద్ర ప్రభుత్వమైనా ఏపీ రాజధాని పేరును మార్చడానికి పార్లమెంట్‌లో మళ్లీ బిల్లు పెట్టే సాహసం అస్సలు చేయదు. ఎందుకంటే అమరావతి అనేది కేవలం ఒక ప్రాంతం పేరు కాదు.. అది అంతర్జాతీయంగా బ్రాండ్ ఇమేజ్ సొంతం చేసుకున్న నగరం. ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ సంస్థలు అమరావతి అనే నిర్దిష్ట పేరుతోనే వేల కోట్ల రూపాయల రుణాల ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఇప్పుడు పేరు మారిస్తే ఆ గ్లోబల్ ఒప్పందాలన్నీ లీగల్ చిక్కుల్లో పడతాయి.ఇక మరో ముఖ్యమైన అడ్డంకి.. సుప్రీంకోర్టు , హైకోర్టుల తీర్పులు.



అమరావతి ల్యాండ్ పూలింగ్ ఒప్పందాలలో రాజధాని నగరం అమరావతి అభివృద్ధి అనేది ఒక ముఖ్యమైన లీగల్ క్లాజ్. పేరు మార్పు అనేది కేవలం అక్షరాల మార్పు కాదు, అది ఒక చట్టబద్ధమైన అస్తిత్వాన్ని మార్చడమే అవుతుంది. పేరు మార్చడం ద్వారా ల్యాండ్ పూలింగ్ ఒప్పందాల ఉద్దేశాన్ని నీరుగార్చాలని చూస్తే.. భూములిచ్చిన 29,000 మంది రైతులు కోర్టును ఆశ్రయించవచ్చు. గతంలో మూడు రాజధానుల పేరుతో జగన్ ప్రభుత్వం చేసిన ప్రయోగాలను కోర్టులు ఎలా నిలిపివేశాయో అందరికీ తెలుసు. మావిగన్ జగన్ తన లాంటి వాళ్లను మభ్యపెట్టడానికి పనికొచ్చే ఒక పొలిటికల్ స్టంట్ మాత్రమే తప్ప.. పార్లమెంట్ చట్టం అనే గట్టి లీగల్ గోడను దాటి అమరావతి పేరును కూడా మార్చడం జగన్ తరం కాదు.

**ట్రంక్ ఇన్‌ఫ్రాకు అడ్డం పడే భూముల సేకరణ**

రాజధాని అమరావతిలో ట్రంక్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల నిర్మాణానికి ఎదురవుతున్న భూ సమస్యల అడ్డంకులను అధిగమించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు భూసమీకరణ విధానంలో తమ స్థలాలను ఇవ్వడానికి నిరాకరిస్తూ మొండిగా వ్యవహరిస్తున్న కొంతమంది నుంచి చట్టపరమైన భూసేకరణ ప్రక్రియ ద్వారా భూములను స్వాధీనం చేసుకోవడానికి సర్కార్ సర్వం సిద్ధం చేసింది. నిర్దిష్ట భూసేకరణ పనులను క్షేత్రస్థాయిలో ప్రారంభించనున్నారు. కొంతకాలంగా సాగుతున్న ఈ వివాదంలో ఇప్పటికే కొంతమంది రైతులు పరిస్థితులను అర్థం చేసుకుని తమ భూములను స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగించారు. అయితే, మిగిలిన కొద్దిమంది మాత్రం తమ భూములు ప్రాజెక్టుల నిర్మాణానికి అత్యంత కీలకం కావడాన్ని ఆసరాగా చేసుకుని, మార్కెట్ ధర కంటే అత్యధిక పరిహారం ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం అత్యంత స్పష్టమైన లైన్ తీసుకుంది. రాజధాని కోసం భూములిచ్చిన ఇతర రైతులకు ఏ రకమైన ప్యాకేజీ ఇచ్చామో, అదే నిబంధనలు వీరికీ వర్తిస్తాయని, అంతకుమించి ఒక్క రూపాయి కూడా అదనంగా ఇచ్చేది లేదని ప్రభుత్వం తేల్చిచెప్పింది.ఈ క్రమంలో భూసమీకరణ , భూసేకరణ ల మధ్య ఉన్న వ్యత్యాసాలను అధికారులు రైతులకు స్పష్టం చేస్తున్నారు. ఒకవేళ రైతులు మొండితనం వీడి భూసమీకరణ కు అంగీకరిస్తే.. వారికి చట్టప్రకారం వచ్చే ఏటా కౌలుతోపాటు, రుణమాఫీ , భవిష్యత్తులో కోట్లాది రూపాయల విలువైన పూలింగ్ ప్లాట్స్ దక్కుతాయి. కానీ, ప్రభుత్వం చట్టపరంగా 'భూసేకరణ'కు వెళ్తే మాత్రం.. కేవలం 2013 భూసేకరణ చట్టం ప్రకారం లెక్కగట్టి వన్-టైమ్ సెటిల్‌మెంట్ కింద డబ్బులు మాత్రమే చేతిలో పెడతారు. ఆ తర్వాత వారికి ఎలాంటి పూలింగ్ ప్లాట్స్ గానీ, రాజధాని అభివృద్ధి లబ్ధి గానీ దక్కే అవకాశం ఉండదు.ఇప్పటికీ పట్టుదలకు పోయి నిబంధనలకు అడ్డుపడుతున్న వారిపై సోమవారం నుండి ప్రభుత్వం నిర్బంధ భూసేకరణ అస్త్రాన్ని ప్రయోగించబోతోంది. దీనికి సంబంధించిన లీగల్ నోటిఫికేషన్లు, పరిహారం అవార్డుల ప్రకటన , బాధితుల ఖాతాల్లో నిధులు జమ చేసే ప్రక్రియతో సహా అన్ని రకాల సాంకేతిక, పరిపాలనాపరమైన ఏర్పాట్లను సీఆర్‌డీఏ , రెవెన్యూ యంత్రాంగం ఇప్పటికే పూర్తి చేసింది. దీంతో ట్రంక్ ఇన్‌ఫ్రా రోడ్లు, ఇతర మౌలిక వసతుల నిర్మాణానికి ఉన్న చివరి అడ్డంకి కూడా తొలగిపోనుంది.

# ఏపీలో పోలీసింగ్ విప్లవం..

**సర్కార్ కీలక నిర్ణయం**

**గుంటూరు, జూలై 6:**ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతల పరిరక్షణను మరింత బలోపేతం చేసేందుకు మరియు పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా రక్షణ వ్యవస్థను ఆధునీకరించేందుకు కూటమి ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొత్తగా మరో మూడు పోలీస్ కమిషనరేట్లను ఏర్పాటు చేసేందుకు అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం జిల్లా ఎస్పీల పరిధిలో ఉన్న తిరుపతి, గుంటూరు, రాజమండ్రి జిల్లాలను పూర్తి స్థాయి పోలీస్ కమిషనరేట్లుగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.నగరాల శరవేగవంతమైన విస్తరణ, మారుతున్న నేరాల స్వరూపం, ట్రాఫిక్ సమస్యలను సమర్థవంతంగా అదుపు చేయడమే లక్ష్యంగా ఈ కీలక అడుగు పడింది. ఈ నూతన కమిషనరేట్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలంటూ రాష్ట్ర పోలీస్ బాస్ (డీజీపీ) హరీష్ కుమార్ గుప్తా రంగంలోకి దిగారు. తిరుపతి, గుంటూరు, రాజమండ్రి జిల్లాల ఎస్పీలకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపాదిత కమిషనరేట్లకు సంబంధించిన భౌగోళిక సరిహద్దులు, కొత్తగా ఏర్పాటు చేయాల్సిన ప్రత్యేక పోలీస్ వింగ్స్, శాంతిభద్రతల నిర్వహణకు కావలసిన సిబ్బంది సంఖ్య మరియు మౌలిక వసతుల లభ్యతపై సమగ్రమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.ఈ పూర్తి స్థాయి నివేదికలను వీలైనంత త్వరగా మంగళగిరిలోని పోలీస్ ప్రధాన కార్యాలయానికి పంపాలని డీజీపీ ఆదేశించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రధాన నగరాల్లో మాత్రమే కమిషనరేట్ వ్యవస్థ విజయవంతంగా కొనసాగుతోంది. ఇప్పుడు కొత్తగా తిరుపతి, గుంటూరు, రాజమండ్రి నగరాలు కూడా ఈ జాబితాలో చేరితే పట్టణ ప్రాంతాల్లో పర్యవేక్షణ మరింత సులభతరం కానుంది. కమిషనరేట్ వ్యవస్థ అమలులోకి వస్తే ఐపీఎస్ కేడర్ అధికారులు నేరుగా కమిషనర్‌గా బాధ్యతలు చేపడతారు, దీనివల్ల నిర్ణయాలు వేగంగా తీసుకోవడానికి, ఆధునిక సాంకేతికతతో నేరాలను అదుపు చేయడానికి వీలవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# జోసఫ్ రావణ్ చుట్టూ బిగిస్తున్న ఉచ్చు..

**ఏలూరు, జూలై 6:**ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కూటమి ప్రభుత్వంపై సోషల్ మీడియాలో అడ్డగోలు వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో యూట్యూబర్ బచలకురి జోసఫ్ అలియాస్ ప్రశ్న రావణ్ ను జూలై 1, 2026 న హైదరాబాద్‌లో ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. అప్పట్నుంచి పలు కేసుల్లో అరెస్టవుతూనే ఉన్నారు. ఆయన అరెస్ట్‌ను కొందరు ప్రశ్నించే గొంతుకను నొక్కేస్తున్నారు.. ప్రజాస్వామ్యానికి విఘాతం అంటూ కలరింగ్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఈ ప్రశ్న అనే పేరు పెట్టుకున్న మేధావి ఏం ప్రశ్నించారో ఎవరైనా చెప్పగలరా?అసలు ఈ జోసఫ్ రావణ్ అనే వ్యక్తి తన యూట్యూబ్ ఛానల్‌లో ఏపీ ప్రభుత్వ విధానాలపై ఏమైనా ప్రశ్నించాడా? పవన్ కల్యాణ్ పరిధిలోని పంచాయతీ రాజ్ లేదా అటవీ శాఖల్లోని లోపాలపై సమాచార హక్కు చట్టం ద్వారా నిలదీశాడా? లేక ప్రజాస్వామ్యయుతంగా ప్రజలకు తెలియాల్సిన అంశాలపై చర్చలు జరిపాడా? అని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే షాకింగ్ నిజాలు బయటపడుతున్నాయి. ఈ 'ప్రశ్న రావణ్' ఛానల్ మొత్తం వెతికినా ఎక్కడా ప్రజలకు ఉపయోగపడే ఒక్కటంటే ఒక్క విమర్శనాత్మక ప్రశ్న కూడా కనిపించదు. అన్నీ అయితే దైవదూషణలు..లేకపోతే పవన్ కల్యాణ్‌పై నిందలు. చివరికి టెర్రరిస్టుల్ని కూడా సమర్థించే బాపతు.జూన్ 28న ఏలూరులో జరిగిన ఒక సభలో ఈయన చేసిన వ్యాఖ్యలే ఈ వరుస అరెస్టులకు కారణమయ్యాయి. అక్కడ ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లపై చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య పరిధిని దాటిపోయాయి. ఆయన మాట్లాడిన భాష, వాడిన పదజాలం ఏమాత్రం నాగరిక సమాజం ఆమోదించేలా లేవని సగటు నెటిజన్లు స్క్రీన్‌షాట్లతో సహా ఎండగడుతున్నారు. కేవలం పొలిటికల్ మైలేజ్ కోసం, వ్యూస్ కోసం పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితాన్ని, ఆయన సతీమణిని టార్గెట్ చేస్తూ అత్యంత అసభ్యకరంగా థంబ్‌నైల్స్ పెట్టడం, లైవ్‌లలో బూతులు తిట్టడమే ఈయన నిత్యకృత్యంగా మారిందని రికార్డులు చెబుతున్నాయి.జోసఫ్ రావణ్ కేవలం రాజకీయ నాయకులను మాత్రమే కాదు.. సనాతన ధర్మాన్ని, హిందూ దేవుళ్లను టార్గెట్ చేస్తూ అత్యంత దారుణమైన రీతిలో దైవదూషణలకు పాల్పడిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. మతాల మధ్య చిచ్చు పెట్టేలా, ఒక వర్గాన్ని కించపరుస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలపై గతంలోనూ కేసులు నమోదయ్యాయి. సలు ఎలాంటి నైతికత లేని ఇటువంటి సోషల్ మీడియా అబ్యూజర్‌ను సమర్థిస్తూ.. కొందరు దీనిని ప్రజల గొంతుకను నొక్కేయడం అని అభివర్ణించడం ఘోరమైన విషయం. ప్రశ్న అనే పవిత్రమైన పదానికి ముసుగు వేసి.. మత దూషణలు, బూతుల పురాణం అందుకునే వాళ్లను అరెస్ట్ చేస్తే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడదు.. పైగా మరింత స్వచ్ఛంగా మారుతుంది.

**ఉపా కేసు**

యూట్యూబర్ బచ్చలకూరి జోసెఫ్ అలియాస్ రావణ్ ను గన్నవరం పోలీసులు సాధారణ సోషల్ మీడియా కేసుల్లో అరెస్టు చేయలేదు. ఆయనపై గన్నవరం పోలీస్ స్టేషన్‌లో ఉపా చట్టం కింద కేసు నమోదైంది. ఈ అఫీషియల్ అరెస్ట్ నోటీసు ప్రకారం.. ఉపా చట్టంలోని సెక్షన్ 13 , సెక్షన్ 39 ప్రకారం ఉగ్రవాద సంస్థలకు మద్దతునిచ్చిన కారణంగా ఈ కేసులు పెట్టారు. అత్యంత కఠినమైన దేశద్రోహ ముద్ర కలిగిన సెక్షన్లను చేర్చారు. వీటితో పాటు భారతీయ న్యాయ సంహిత లోని పలు తీవ్రమైన సెక్షన్ల కింద నక్కపల్లి టోల్ ప్లాజా వద్ద పోలీసులు ఈ అధికారిక అరెస్ట్ ప్రక్రియను పూర్తి చేశారు.సాధారణ క్రిమినల్ చట్టాలతో పోలిస్తే ఉపా చట్టం చాలా భిన్నమైనది, అత్యంత పవర్‌ఫుల్ అయినది. సాధారణ కేసుల్లో నిందితుడిని అరెస్ట్ చేసిన 24 గంటల లోపు తప్పనిసరిగా స్థానిక మేజిస్ట్రేట్ లేదా కోర్టు ముందు ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. కానీ, ఉపా చట్టం కింద నిర్బంధించినప్పుడు పోలీసులకు లీగల్ గా అదనపు సమయం , కొన్ని మినహాయింపులు లభిస్తాయి. ఉపా సెక్షన్ల కింద నిందితుడిని కోర్టు అనుమతితో గరిష్టంగా 30 రోజుల వరకు పోలీస్ కస్టడీకి తీసుకునే వెసులుబాటు ఉంటుంది. అలాగే, సాధారణ కేసుల్లో 60 నుండి 90 రోజుల్లోగా చార్జ్‌షీట్ దాఖలు చేయాల్సి ఉండగా.. ఉపా కేసుల్లో దర్యాప్తు సంస్థలకు కోర్టు అనుమతితో 180 రోజుల వరకు చార్జ్‌షీట్ దాఖలు చేసే గడువు లభిస్తుంది.ఈ చట్టం కింద ఒకసారి కేసు నమోదైతే నిందితుడికి అంత సులభంగా బెయిల్ లభించదు. ఉపా చట్టంలోని సెక్షన్ 43ఄ(5) ప్రకారం.. నిందితుడిపై మోపిన ఆరోపణలు ప్రాథమికంగా నిజమే అని కోర్టు భావిస్తే, సదరు నిందితుడికి బెయిల్ నిరాకరించే సంపూర్ణ హక్కు న్యాయస్థానాలకు ఉంటుంది. సాధారణ కేసుల్లో బెయిల్ అనేది ఒక హక్కు, జైలు అనేది మినహాయింపు అనే సూత్రం వర్తిస్తుంది కానీ, ఉపా చట్టం కిందకు వచ్చేసరికి ఆ నిబంధన తలకిందులవుతుంది. అందువల్లనే, ఈ కేసులో నిందితుడి తరఫున వాదించే లాయర్లకు కూడా కోర్టుల్లో తక్షణ ఉపశమనం లేదా బెయిల్ తీసుకురావడం చట్టపరంగా ఒక పెద్ద సవాలుగా మారుతుంది.కూటమి ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకుని సామాజిక మాధ్యమాలలో వాక్స్వాతంత్రం హద్దులు దాటి దేశ సార్వభౌమత్వానికి, సమగ్రతకు భంగం కలిగించేలా వీడియోలు పోస్ట్ చేశారనే ఆరోపణలు ప్రశ్న రావణ్‌పై ఉన్నాయి. ఉగ్రవాదుల్ని సమర్థిస్తూ ఆయన వీడియోలు చేశారు. దేశద్రోహ శక్తుల నుండి, బయటి వ్యక్తుల నుండి అందుతున్న ఫండింగ్ తోనే వ్యవస్థలను బద్నాం చేయడానికి ఇటువంటి కుట్రలు పన్నారనే కోణంలో గన్నవరం పోలీసులు లోతైన దర్యాప్తు ప్రారంభించారు. గత నాలుగు రోజుల్లో వరుసగా ఐదు కేసుల్లో బెయిల్ పొందినప్పటికీ.. ఇప్పుడు ఉపా లాంటి దేశ రక్షణ చట్టం తెరపైకి రావడంతో ఆయన ఇప్పుడల్లా బయటకు రావడం కష్టంగా మారనుంది

# జనసేన విస్తరణ ఆశలు...

**విశాఖపట్టణం, జూలై 6:**ఏపీలో మరో నెల రోజులలో మంత్రి వర్గ విస్తరణ జరుగుతుంది అని ప్రచారం జోరుగా సాగుతోంది. ఆగస్టు నెలలో మంచి ముహూర్తాలు ఉన్నాయని అపుడు విస్తరణ చేపడతారు అని వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం మంత్రి వర్గంలో 24 మంది ఉన్నారు. ఒక బెర్త్ ఖాళీగా ఉంది. అయితే కొత్తగా చేపట్టే విస్తరణరలో కనీసంగా అరడజన్ మందిని తీసుకుంటారు అని వార్తలు వినవస్తున్నాయి. అలాగే కూటమి ప్రభుత్వంలో మిత్ర పార్టీలు అయిన జనసేనకు బీజేపీకి మరింత ప్రాతినిధ్యం లభిస్తుంది అని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జనసేన విషయం తీసుకుంటే రెండు బెర్తులు అదనంగా కేటాయిస్తారు అని అంటున్నారు. జనసేనకు ఇప్పటికే ముగ్గురు మంత్రులు ఉన్నారు. కొత్తగా విస్తరణ తరువాత ఈ సంఖ్య ఐదుకు చేరువ అవుతుందని అంటున్నారు. ఇక జనసేనలో ఇప్పటికే పవన్ ఉప ముఖ్యమంత్రిగా కీలక హోదాలో ఉన్నారు. ఆయనకు అయిదు ప్రాధాన్యత కలిగిన శాఖలను కేటాయించారు. అలాగే మరో రెండు బెర్తులు కూడా ఇచ్చారు. పౌరసరఫరాల శాఖ మంత్రిగా నాదెండ్ల మనోహర్ పనిచేస్తున్నారు. పర్యాటక శాఖ మంత్రిగా కందుల దుర్గేష్ ఉన్నారు. వీరితో పాటు మరో ఇద్దరు జత చేరుతారు అని అంటున్నారు. సీనియర్ నేత అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామక్రిష్ణకు గోల్డెన్ చాన్స్



దక్కుతుందని అంటున్నారు. ఆయనకు మంత్రి పదవి ఇచ్చే విషయంలో పవన్ కళ్యాణ్ అనేక సమీకరణలను చూసి మరీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు అని అంటున్నారు. ఉత్తరాంధ్రాలో ప్రముఖ బీసీ నేతగా కొణతాల ఉన్నారు. విశాఖ జిల్లాలో మూడు నుంచి నాలుగు అసెంబ్లీ అలాగే అనకాపల్లి ఎంపీ సీటుని ప్రభావితం చేసే బలమైన గవర సామాజిక వర్గం నుంచి ఆయన ఎమ్మెల్యేగా ప్రతినిధ్యం వహిస్తున్నారు. ఉత్తరాంధ్రాలో జనసేనను విస్తరించాలని రానున్న కాలంలో జనసేనను ఆ ప్రాంతంలో మరింతగా బలం పెంచేలా చేయాలని పవన్ వ్యూహ రచన చేస్తున్నారు. బీసీల జిల్లాలుగా ఉన్న ఉత్తరాంధ్రా నుంచి వివాద రహితుడు ఉత్తరాంధ్రా సమస్యల మీద పూర్తి అవగాహన ఉన్న రామక్రిష్ణకు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా రానున్న కాలంలో ఉత్తరాంధ్రాలో పట్టు పెంచుకోవాలని పవన్ చూస్తున్నారు అని అంటున్నారు. జనసేన రాజకీయ పరంగా చూస్తే పవన్ కనుక కొణతాలను ఎంచుకుంటే అది వ్యూహాత్మకంగా సరైన నిర్ణయం అవుతుందని అంటున్నారు. జనసేనకు రానున్న రోజులలో ఉత్తరాంధ్రాలో పట్టు మరింతగా పెరిగేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని అంటున్నారు. క్కడ మరో ఆసక్తికరమైన ప్రచారం సాగుతోంది. మెగా బ్రదర్ జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబుకు మంత్రి పదవి దక్కుతుంది అన్నదే ఆ ప్రచారం సారాంశం. ఆయన ఎమ్మెల్సీగా నెగ్గింది మంత్రి కావడానికి అని చెప్పుకున్నారు. ఇక చంద్రబాబు సైతం నాగబాబుని కేబినెట్ లోకి తీసుకుంటామని కూడా గతంలో హామీ ఇచ్చారు. ఆ విధంగా చూస్తే జనసేనకు మరో రెండు మంత్రి పదవులు దక్కినట్లే అని అంటున్నారు. ప్రభుత్వంలోనూ జనసేన వాయిస్ కూడా బాగా పెరుగుతుందని అలాగే పార్టీ పరంగా జనసేన మరింత పటిష్టం అయ్యేందుకు దోహదపడుతుందని అంటున్నారు. మొత్తం మీద చూస్తే కొణతాలకు గోల్డెన్ చాన్స్ దగ్గరలోనే ఉంది అని అంటున్నారు.

# వారం రోజుల పాటు లోకేష్ సౌత్ కొరియా టూర్

**విజయవాడ, జూలై 6:**ఆంధ్రప్రదేశ్‌కు భారీగా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మరో కీలక విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. దక్షిణ కొరియా ప్రభుత్వ అధికారిక ఆహ్వానం మేరకు ఆయన జులై 5 నుంచి వారం రోజుల పాటు ఆ దేశంలో పర్యటించనున్నారు. 11వ తేదీ వరకు సాగే ఈ 7 రోజుల హై-ప్రొఫైల్ పర్యటనలో భాగంగా కొరియా రాజధాని సియోల్ వేదికగా ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలు, ఆటోమొబైల్ , సెమీకండక్టర్ రంగాల ప్రతినిధులతో లోకేశ్ వరుసగా భేటీ కానున్నారు. ఇటీవల ఢిల్లీలో దక్షిణ కొరియా రాయబారి లీ సియోంగ్-హోతో జరిగిన ప్రాథమిక చర్చల కొనసాగింపుగానే ఈ పర్యటన ఖరారైంది.మంత్రి లోకేశ్ దక్షిణ కొరియా పర్యటన షెడ్యూల్ అత్యంత బిజీగా, పక్కా రోడ్‌మ్యాప్‌తో డిజైన్ చేశారు. . జులై 5న సియోల్ చేరుకోనున్న ఆయన, తొలిరోజు అక్కడ నివసిస్తున్న భారతీయ డయాస్పోరా, తెలుగు వారితో ఏర్పాటు చేసే ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారు. అనంతరం జులై 6న కొరియాకు చెందిన టాప్ టెక్ స్టార్టప్స్ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ఏపీలోని అనుకూల వాతావరణాన్ని వివరిస్తారు. అదే రోజు హ్యోసంగ్ భారీ పరిశ్రమల సంఘం ప్రెసిడెంట్ టకేషి యొకోటా, సియోల్ సెమీకండక్టర్స్ వైస్ ప్రెసిడెంట్ టేహ్యూంగ్ లీతో ప్రత్యేకంగా సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులపై కీలక చర్చలు జరుపుతారు.ఈ టూర్ లో అత్యంత కీలకమైన ఘట్టం జులై 7, 8 తేదీల్లో జరగనుంది. ప్రపంచ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎల్జీ ప్రధాన కార్యాలయం ఎల్జీ టవర్స్‌లో కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఎల్జీ కెమ్ గ్లోబల్ స్ట్రాటజీ సెంటర్ ప్రెసిడెంట్ యున్ జు కోహ్ ఏర్పాటు చేసిన ప్రత్యేక విందు సమావేశంలో పాల్గొని, ఎల్జీ అనుబంధ సంస్థల గ్లోబల్ టీమ్స్‌తో ఏపీలో ప్లాంట్ల ఏర్పాటుపై చర్చిస్తారు. జులై 8, 9 తేదీల్లో కొరియన్ మెరైన్ ఎక్విప్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులతో పాటు, కొరియా దేశ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఢ ఇన్వెస్ట్‌మెంట్స్ విభాగాల డిప్యూటీ మంత్రులతో ద్వైపాక్షిక పారిశ్రామిక సంబంధాలపై లోకేశ్ భేటీ అవుతారు.పర్యటన ముగింపు రోజైన జులై 10న కొరియా ఆటో ఇండస్ట్రీ కోఆపరేషన్ ఏజెన్సీ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం లోకేశ్ సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షో నిర్వహించనున్నారు. విశాఖపట్నంలో రాబోయే రోజుల్లో జరగనున్న ప్రతిష్టాత్మక సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ ను విజయవంతం చేయడమే లక్ష్యంగా కొరియా కంపెనీలను



ఆహ్వానిస్తూ ఈ రోడ్ షో సాగనుంది. పర్యటన ముగించుకుని జులై 11న ఆయన తిరిగి ఏపీకి చేరుకుంటారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారిశ్రామిక వేగాన్ని పెంచిన తరుణంలో.. ఎలక్ట్రానిక్స్, ఈవీ వాహనాలు, సెమీకండక్టర్ రంగాల్లో దక్షిణ కొరియా నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వందల కోట్ల మేర భారీ ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉందని పరిశ్రమల శాఖ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# గాదె సాయికృష్ణ కేసుకీలక సాక్ష్యాలు....

**విజయవాడ, జూలై 6:**విజయవాడలో సంచలనం సృష్టించిన గాదె సాయికృష్ణ హత్య కేసు దర్యాప్తులో ఊహించని పరిణామాలు వెలుగులోకి వస్తున్నాయి. కృష్ణలంక పోలీస్ స్టేషన్ టెర్రస్‌పై క్లూస్ టీమ్ మరియు సిట్ అధికారులు జరిపిన తనిఖీల్లో లభించిన మానవ ఎముకల అవశేషాలు, బూడిద, ఒక స్టీల్ బ్రాస్‌లెట్, కాలిన వస్తువులను కేసులో అత్యంత కీలకమైన సాక్ష్యాలుగా గుర్తించారు. నిందితులు నేరాన్ని కప్పిపుచ్చుకోవడానికి పోలీస్ స్టేషన్ భవనంపైనే సాయికృష్ణ శవాన్ని దహనం చేశారనే అనుమానాలు బలపడుతున్న నేపథ్యంలో, దొరికిన ఆధారాలు చట్టపరంగా నిలబడేలా చేసేందుకు న్యాయాధికారి (మెజిస్ట్రేట్) సమక్షంలో వాటికి పక్కాగా సీల్ వేసి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ కి తరలించారు.ఈ కేసులో లభించిన శరీర అవశేషాలు మరియు ఎముకలు ఖచ్చితంగా గాదె సాయికృష్ణవేనా కాదా అనే విషయాన్ని శాస్త్రీయంగా నిరూపించడం పోలీసులకు ఇప్పుడు అతిపెద్ద సవాలుగా మారింది. ఎముకలు పూర్తిగా కాలిపోయి ఉండటంతో కేవలం ఫోరెన్సిక్ నివేదిక ద్వారానే అసలు నిజాలు బయటకు రానున్నాయి. టెర్రస్‌పై దొరికిన స్టీల్ బ్రాస్‌లెట్ సాయికృష్ణ ధరించేదేనని ప్రాథమికంగా భావిస్తున్నప్పటికీ, కోర్టులో నిందితులకు శిక్ష పడాలంటే పక్కా సైంటిఫిక్ నివేదిక అవసరం కాబట్టి సిట్ అధికారులు ఫోరెన్సిక్ విశ్లేషణపైనే పూర్తి నిఘా పెట్టారు.అవశేషాల గుర్తింపును వంద శాతం చట్టబద్ధంగా ఖరారు చేసేందుకు సిట్ అధికారులు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి యొక్క డీఎన్ఏ నమూనాలను సేకరించి, వాటిని కృష్ణలంక పీఎస్ టెర్రస్‌పై లభించిన ఎముకల నుంచి తీసే డీఎన్ఏతో సరిపోల్చాలని యోచిస్తున్నారు. ఈ డీఎన్ఏ రిపోర్ట్ గనుక మ్యాచ్ అయితే, పోలీస్ స్టేషన్ భవనంపైనే హత్య లేదా శవదహనం జరిగిందనే భయంకరమైన నిజం అధికారికంగా నిర్ధారణ అవుతుంది. ఈ ఫోరెన్సిక్ మరియు డీఎన్ఏ నివేదికల ఆధారంగానే సిట్ అధికారులు తదుపరి చార్జ్‌షీట్ దాఖలు చేయనున్నారు.

## బిజినెస్

### ఆ 'ఏడు' యాప్స్‌ను వెంటనే తొలగించండి.. గూగుల్, ఆపిల్‌కు కేంద్రం నోటీసులు ..!



సాంకేతిక దిగ్గజ సంస్థలైన గూగుల్, ఆపిల్ కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార మంత్రిత్వ శాఖ నోటీసులు పంపింది. ఎలక్ట్రానిక్ రిక్షాలు, వాహనాలకు సమస్యలు తెస్తూ.. వాటి పాలిట విలన్‌లా మారిన 'ఏడు' యాప్స్‌ను వెంటనే తొలగించాలని ఈ రెండు సంస్థలను కోరింది. ఈ-రిక్షాలు, ఎలక్ట్రానిక్ వాహనాల బ్యాటరీల పనితీరును దెబ్బతీస్తున్న ఈ యాప్స్‌ను తమ ఆండ్రాయిడ్, ఐఓఎస్ యాప్ స్టోర్ నుంచి తీసేయాలని గూగుల్, యాపిల్ కంపెనీలకు విజ్ఞప్తి చేసింది. ఈమధ్య ఎలక్ట్రానిక్ రిక్షాలు, ఈవీ వాహనాల వాడకం ఎక్కువైంది. అదే సమయంలో గూగుల్, యాపిల్‌కు సంబంధించిన యాప్స ఈవీ వాహనాల బ్యాటరీ వ్యవస్థను పనితీరును దెబ్బతీస్తున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయి. దాంతో, ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార మంత్రిత్వ శాఖ గూగుల్, యాపిల్ సంస్థలకు నోటీసులు ఇచ్చింది. ఈవీ రిక్షాలు, ఈవీ వాహనాల బ్యాటరీలను అకస్మాత్తుగా ఆగిపోయేలా చేస్తున్న దీూ-దీమీ, ూహీూ=ు దీమీ, ూూూ×ౡ వంటి ఏడు యాప్స్‌ను వెంటనే తొలగించాలని నోటీసుల్లో పేర్కొంది. ఇటువంటి యాప్స సాయంతో ఈవీ వాహనదారుల ప్రమేయం, అనుమతి లేకుండానే వాహనాలను నిలిపివేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసిన ప్రభుత్వం.. తక్షణమే వీటిని తమ యాప్స స్టోర్, ఐఓఎస్ నుంచి తొలగించాలని కోరింది. అయితే.. ప్రభుత్వం నోటీసులపై గూగుల్, యాపిల్ సంస్థలు స్పందించాల్సి ఉంది.ల

### బీవోబీ, జీఐసీలపై ఆర్బీఐ జరిమానా



**ముంబై :** బ్యాంక్ ఆఫ్ బరోడా (బీవోబీ), జీఐసీ హౌసింగ్ ఫైనాన్స్‌లకు రిజర్వు బ్యాంక్ గట్టి షాకిచ్చింది. న్యాయమైన విధానాల నియమావళి, కేవైసీ నిబంధనలోని కొన్ని అంశాలను పాటించకపోవడంతో బీవోబీపై రూ.63.6 లక్షలు జరిమానా విధించిన సెంట్రల్ బ్యాంక్..జీఐసీపై రూ.3.1 లక్షలు విధించింది. ఖాతాదారుడితో బీవోబీ నిర్దిష్ట రుణ ఖాతాలపై ఒప్పందం కుదుర్చుకున్న వడ్డీరేటు కంటే అధిక వడ్డీని వసూలు చేసినట్టు ఆర్బీఐ గుర్తించింది. దీంతో బీవోబీ ఈ భారీ జరిమానా విధించింది.

# రైల్వే రికార్డ్.. రైలెక్కిన 63.81 కోట్ల మంది



దేశ ఆర్థిక వృద్ధికి ఇంజిన్‌గా నిలుస్తూ భారతీయ రైల్వే జూన్ 2026లో సరకు రవాణా, ప్రయాణికుల సేవల్లో గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది. అధిక సరకు లోడింగ్, పెరిగిన ప్రయాణికుల రద్దీ, ఆధునిక సేవల విస్తరణతో సౌకర్యవంతమైన ప్రయాణానికి, సరకు రావాణా వృద్ధికి మొత్తంగా ఆర్థిక వృద్ధికి రైల్వే తోడ్పడుతోంది.

**ప్రయాణికుల రద్దీలోనూ జోరు**

జూన్ 2026లో ప్రయాణికుల రద్దీ సైతం స్థిరంగా పెరిగింది. గతేడాది ఇదే నెలలో 62.37 కోట్ల మంది ప్రయాణించగా, ఈసారి 63.81 కోట్ల మంది రైళ్లలో ప్రయాణించారు. స్వల్ప, దూర ప్రయాణాలకు ప్రయాణికులను చేరవేసే నాన్--సబర్బన్ విభాగంలో 3.9 శాతం వృద్ధి నమోదైంది. ప్రయాణికుల సంఖ్య 28.90 కోట్ల నుంచి 30.04 కోట్లకు పెరిగింది. సబర్బన్ విభాగంలోనూ 0.9శాతం వృద్ధితో 33.46 కోట్ల నుంచి 33.77 కోట్లకు చేరినట్లు రైల్వే వివరించింది. ప్రీమియం రైలు సేవల విస్తరణతో భారతీయ రైల్వే ప్రయాణికుల సేవలను ఆధునీకరిస్తోంది. వందేభారత్ సర?వసుల సంఖ్య 164కు చేరింది. సామర్థ్య పెంపు, కార్యాచరణ సామర్థ్యం మెరుగుదల, ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని చేపట్టే కార్యక్రమాల ద్వారా సమర్థవంతమైన లాజిస్టిక్స్, నమ్మదగిన ప్రయాణికుల సేవలు, ఆధునిక రైల్వే మౌలిక సదుపాయాలను అందించడానికి భారతీయ రైల్వే కట్టుబడి ఉందని కేంద్ర రైల్వే శాఖ వెల్లడించింది. జూన్ 2026లో భారతీయ రైల్వే 142.21 మిలియన్ టన్నుల సరకు రవాణా చేసింది. గతేడాది ఇదే నెలలో 136.71 మిలియన్ టన్నులు రవాణా కాగా, ఈసారి 4 శాతం వృద్ధి నమోదైంది. సరకు రవాణా ద్వారా జూన్ 2025తో పోలిస్తే సుమారు రూ.430 కోట్ల అదనపు ఆదాయం వచ?చంది, ఇది 3 శాతం ఎక్కువ అని కేంద్ర రైల్వే శాఖ గురువారం ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రధాన వస్తువుల్లో గణనీయమైన వృద్ధి కనిపించింది. ఎరువుల లోడింగ్ 19.1శాతం, ఇతర వస్తువుల రవాణాలో 17.3 శాతం వృద్ధి సాధించింది. ఇనుప ఖనిజం(9.4 శాతం), దేశీయ బొగ్గు(4.9శాతం), క్లింకర్ (7.2 శాతం) రవణాలోనూ వృద్ధిని కనబర్చింది. ఇది ఆర్థిక వ్యవస్థలోని ప్రధాన రంగాల నుంచి కొనసాగుతున్న డిమాండ్‌ను ప్రతిబింబిస్తోందని మంత్రిత్వశాఖ తెలిపింది. మొదటి త్రైమాసికంలో 419.08 మిలియన్ టన్నుల సరకు లోడ్

2026--27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం(ఏప్రిల్--జూన్)లో రైల్వే 419.08 మిలియన్ టన్నుల సరకును లోడ్ చేసింది. 2025--26 ఇదే కాలంలో 413.05 మిలియన్ టన్నులు కాగా, ఈసారి స్వల్ప వృద్ధి నమోదైంది. ఇనుప ఖనిజం లోడింగ్ 7.44 శాతం, క్లింకర్ 6.54 శాతం, ఇతర వస్తువుల రవాణా 12.16% పెరిగినట్లు రైల్వేశాఖ పేర్కొంది. వేసవి కాలంలో థర్మల్ పవర్ స్టేషన్ల అవసరాలను తీర్చేందుకు గతేడాది జూన్‌తో పోలిస్తే ఈ జూన్‌లో పవర్ ప్లాంట్లకు 7 శాతం ఎక్కువ దేశీయ బొగ్గును రైల్వే సరఫరా చేసింది. దీంతో దేశవ్యాప్తంగా నిరంతర విద్యుత్ ఉత్పత్తికి సహకారం అందినట్లు హర్షం వ్యక్తం చేసింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్.. సెన్సెక్స్ 261 పాయింట్లు లాభం

భారత స్టాక్ మార్కెట్ శుక్రవారం లాభాల్లో ముగిసింది. వరుసగా మూడో రోజు లాభంతో ఈ వారం ట్రేడింగ్ ముగిసింది. సెన్సెక్స్ 261 పాయింట్లు, నిఫ్టీ 95 పాయింట్లు లాభపడ్డాయి. మార్కెట్‌లో అస్థిరత, లాభాల స్వీకరణ కొనసాగినప్పటికీ చివరకు ట్రేడింగ్ లాభాల్లో ముగియడం విశేషం. ఉదయం 9.15 గంటలకు మార్కెట్ లాభాల్లో ప్రారంభమైంది. ఉదయం బీఎస్ఈ సెన్సెక్స్ దాదాపు 450 పాయింట్ల లాభంతో 77,950 వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 150 పాయింట్ల లాభంతో 24,300 వద్ద ప్రారంభమైంది. చివరకు సెన్సెక్స్ 261 పాయింట్ల లాభంతో 77,763 వద్ద, నిఫ్టీ 95 పాయింట్ల లాభంతో 24,270 వద్ద ముగిసింది. శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు భారీగా దూసుకెళ్లాయి. ఈ సంస్థ షేర్లు దాదాపు 5.80% దూసుకెళ్లాయి. టెక్ మహీంద్రా 1.81%, బజాజ్ ఫిన్‌సర్వ్ 2.13%, భారతీ ఎయిర్‌టెల్ 1.81%, సన్‌ఫార్మా 1.77% లాభపడ్డాయి. నిఫ్టీ రియాల్టీ షేర్లు, ఐటీ, ఎఫ్ఎంసీజీ, మెటల్, ఫార్మా షేర్లు కూడా లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్ షేర్లలో యాక్సిస్ బ్యాంక్ అత్యధికంగా 1.56% నష్టపోయింది. ఎస్బీఐ 1.13%, మహీంద్రా అండ్ మహీంద్రా 1.1%, లార్సన్ అండ్ టర్బో 0.83% నష్టపోయాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 71 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 95.22గా ఉంది. బంగారం ఔన్స్ ధర అంతర్జాతీయ మార్కెట్‌లో 4,179 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మరోవైపు ఆసియా మార్కెట్లు శుక్రవారం స్వల్పంగా లాభాల్లో ముగిశాయి. దక్షిణ



కొరియా కోస్పి 1.4 శాతం, జపాన్ నిక్కీ 0.3 శాతం లాభపడ్డాయి.

# భారత్‌తో రెండో టీ20.. ఇంగ్లండ్ తుది జట్టు ప్రకటన!

మాంచెస్టర్ వేదికగా శనివారం భారత్‌తో జరగనున్న రెండో టీ20 కోసం ఇంగ్లండ్ తమ తుది జట్టును ప్రకటించింది. తొలి టీ20కు విశ్రాంతి తీసుకున్న స్టార్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ తిరిగి ప్లేయింగ్ ఎలెవన్‌లోకి వచ్చాడు. పేసర్లు ల్యూక్ వుడ్, సాకిబ్ మహమూద్ స్థానాల్లో జోఫ్రా ఆర్చర్, జోష్ టంగ్‌లకు తుది జట్టులో చోటు దక్కింది. ఈ మ్యాచ్‌తో జోష్ టంగ్ ఇంగ్లండ్ తరపున టీ20 అరంగేట్రం చేయనున్నాడు. టంగ్ ఇప్పటికే టెస్ట్ జట్టులో రెగ్యులర్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ఈ రైట్ ఆర్మ్ పేసర్ ఇప్పటివరకు ఇంగ్లండ్ తరపున 12 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. టీ20ల్లో మాత్రం అతడికి పెద్దగా అనుభవం లేదు. ఇప్పటివరకు కేవలం 21 టీ20లు మాత్రమే ఆడాడు. అతడి పేరిట 29 టీ20 వికెట్లు ఉన్నాయి.

**సాకిబ్‌పై వేటు**

కాగా తొలి మ్యాచ్‌లో సాకిబ్ మహమూద్ 33 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టినప్పటికి.. ఆర్చర్ కోసం అతన్ని పక్కన పెట్టడం గమనార్హం. 2026 టీ20 ప్రపంచకప్ తర్వాత ఆర్చర్‌కు ఇదే మొదటి అంతర్జాతీయ టీ20 మ్యాచ్. కచ్చితంగా పవర్‌ప్లేలో అతడి నుంచి భారత బ్యాటర్లకు కఠిన సవాల్ ఎదురు కానుంది.



**ఇంగ్లండ్ తుది జట్టు**

ఫిల్ సాల్ట్, జోస్ బట్లర్, హ్యారీ బ్రూక్ (కెప్టెన్), జాకబ్ బెథెల్, టామ్ బాంటన్, సామ్ కరన్, విల్ జాక్స్, లియామ్ డాసన్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, జోష్ టంగ్.

### వరసగా నాలుగోసారి 16వ రౌండ్‌కు స్విట్జర్లాండ్.. అల్జీరియా ఖేల్‌ఖతం..!

ఫిఫా వరల్డ్‌కప్ 2026 నాకౌట్ దశలో స్విట్జర్లాండ్ దుమ్మురేపింది. ఉత్కంఠ రేపిన 32వ రౌండ్‌లో సాంకేతికంగా బలమైన అల్జీరియాను చిత్తుగా ఓడించింది. ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా 2-0తో గెలుపొందిన స్విస్ టీమ్ 16వ రౌండ్‌కు దూసుకెళ్లింది. ఫిఫా వరల్డ్‌కప్‌లో నాలుగోసారి స్విట్జర్‌లాండ్ ఈ రౌండ్‌లో ప్రవేశించింది. స్విట్జర్‌లాండ్ జట్టు 16వ రౌండ్‌లో అడుగుపెట్టింది. శుక్రవారం జరిగిన 32వ రౌండ్‌లో అల్జీరియాపై సంపూర్ణ ఆధిపత్యం చెలాయించిన స్విస్ టీమ్ 2-0తో ముందంజ వేసింది. మెగా టోర్నీలో గొప్పగా రాణిస్తున్న అల్జీరియా వ్యూహాల్ని స్విట్జర్‌లాండ్ సమర్థంగా తిప్పికొట్టింది. ఆట మొదలైన 10వ నిమిషంలోనే జోహన్ మన్జాంబి గోల్ అందించాడు. అల్జీరియా ఆటగాళ్ల నుంచి చాకచక్యంగా బంతిని తప్పించిన జోహన్.. ఎడమవైపు నుంచి బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపాడు. రెండో అర్ధ భాగం ఆరంభంలోనే డాన్ డోయో మరో గోల్ కొట్టగా స్విట్జర్‌లాండ్ 2-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఊహించని ఓటమితో అట్లాస్ లయన్స్ ఇంటిదారి పట్టగా.. ఆ జట్టు కెప్టెన్



రియాజ్ మహ్రేజ్ అంతర్జాతీయ కెరీర్ సైతం ముగిసినట్టైంది.

## స్పోర్ట్స్

### వైభవ్ సూర్యవంశీ అరంగేట్రంపై రచ్చ.. స్పందించిన బీసీసీఐ



టీమిండియా తరపున అరంగేట్రం కోసం యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ నిరీక్షణ కొనసాగుతోంది. ఐర్లాండ్ సిరీస్‌లో రెండు మ్యాచ్‌లకు బెంచ్‌కే పరిమితమైన వైభవ్.. ఇప్పుడు ఇంగ్లండ్ టూర్‌లోనూ డెబ్యూ చేసే సూచనలు కనిపించడం లేదు. వర్షం కారణంగా రద్దు అయిన తొలి టీ20లో వైభవ్‌కు భారత తుది జట్టులో చోటు దక్కలేదు. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్‌లనే ఓపెనింగ్ జోడీగా టీమ్ మేనేజ్‌మెంట్ కొనసాగిస్తోంది. సంజూ వరుసగా మూడు మ్యాచ్‌లలో విఫలం కావడంతో సూర్యవంశీకి తుది జట్టులో చోటు కల్పించాలన్న డిమాండ్లు ఎక్కువగా వినిపిస్తున్నాయి. హెడ్ కోచ్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌లు మాత్రం సీనియర్ ప్లేయర్లకే మద్దతు ఇస్తున్నారు. దీంతో గంభీర్, అయ్యర్ తీరుపై చాలా మంది మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా కీలక వ్యాఖ్యలు చేశారు. కెప్టెన్, కోచ్ విమర్శలు చేయడం సరికాదని శుక్లా అన్నారు. వైభవ్ సూర్యవంశీకి అద్భుతమైన టాలెంట్ ఉంది. అందులో ఎలాంటి సందేహం లేదు. ఐపీఎల్‌లో ఇప్పటికే తనను తాను నిరూపించుకున్నాడు. జట్టు మేనేజ్‌మెంట్‌పై వస్తున్న విమర్శలు నా వరకు వచ్చాయి. నేను ఒక్క విషయం స్పష్టం చేయాలనుకుంటున్నాను. మ్యాచ్ పరిస్థితిని బట్టి కోచ్, కెప్టెన్ తుది నిర్ణయం తీసుకుంటారు. సరైన సమయం వచ్చినప్పుడు వైభవ్‌కు ఖచ్చితంగా అవకాశం లభిస్తుంది. అంతవరకు ఇలాంటి అనవసర విమర్శలు చేయడం ఆపాలి." అని 'టైమ్స్ నౌ'తో శుక్లా పేర్కొన్నారు.

# బేబీ బంప్‌తో వర్కౌట్ చేస్తున్న సమంత



స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు సోషల్ మీడియాలో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న తాజా ఫోటో డంప్‌లో వర్కౌట్ చేస్తున్న వీడియో అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా వీడియోలో ఆమె లుక్‌పై నెట్టింట విస్తృతంగా చర్చ జరుగుతోంది.తాజా వీడియోలో సమంత జిమ్‌లో అప్పర్ బాడీ వ్యాయామాలు చేస్తూ కనిపించింది. ఫిట్‌నెస్‌కు ఎప్పుడూ ప్రాధాన్యం ఇచ్చే సమంత, కఠినమైన వ్యాయామాలను ఎంతో నిబద్ధతతో పూర్తి చేస్తున్నట్లు వీడియోలో కనిపిస్తోంది. ప్రతి సెట్ అనంతరం కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటూ మళ్లీ వ్యాయామం కొనసాగించింది. అయితే, ఈ వీడియో నేపథ్యంలో సోషల్ మీడియాలో సమంత వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అనేక ఊహాగానాలు కూడా వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఆమె గర్భవతిగా ఉన్నారనే ప్రచారం కొద్ది రోజులుగా జరుగుతూ రాగా, దీనిపై సామ్ క్లారిటీ ఇచ్చింది. ఇటీవల మా ఇంటి బంగారం సక్సెస్ మీట్‌లో తాను ప్రగ్నెంట్ చెప్పుకొచ్చింది. అయితే ఫిట్‌నెస్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, గర్భధారణ సమయంలో వ్యాయామం చేయాలనుకునే వారు తప్పనిసరిగా వైద్యుల సూచనలు, పర్యవేక్షణలోనే తగిన వ్యాయామాలు చేయాలి. ప్రతి వ్యక్తి ఆరోగ్య పరిస్థితి భిన్నంగా ఉండటంతో, ఒకరికి అనుకూలమైన వ్యాయామం మరొకరికి సరిపోవాల్సిన అవసరం లేదు. మరోవైపు, సమంత తన కెరీర్‌లో వరుస ప్రాజెక్టులతో బిజీగా కొనసాగుతోంది. నటిగా మాత్రమే కాకుండా నిర్మాతగానూ కొత్త అడుగులు వేస్తూ విభిన్న కథలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడంపై దృష్టి సారిస్తోంది. ప్రస్తుతం ఆమె పంచుకున్న ఫిట్‌నెస్ వీడియో మాత్రం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అభిమానుల ప్రశంసలు అందుకుంటోంది.

# 'బ్లాస్ట్' దర్శకుడితో సినిమా?

తమిళ యాక్షన్ థ్రిల్లర్ 'బ్లాస్ట్' చిత్రంతో తొలి ప్రయత్నంలోనే టాలెంటెడ్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్నారు సుభాష్ కె రాజ్. అర్జున్, అభిరామి, ప్రీతి ముకుందన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించింది. ప్రస్తుతం ఓటీటీలో సైతం ఆదరణ చూరగొంటున్నది. దర్శకుడు సుభాష్ కె రాజ్ ఎంచుకున్న కాన్సెప్ట్, మేకింగ్‌స్టైల్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. ఈ యువ దర్శకుడితో హీరో నాని ఓ సినిమా చేయబోతున్నారని వార్తలొస్తున్నాయి. ఇప్పటికే ప్రాథమిక చర్చలు పూర్తయ్యాయని, త్వరలో అధికారిక ప్రకటన రానుందని ఫిల్మ్‌నగర్ టాక్. ఇదిలావుండగా నాని తాజా చిత్రం 'ది ప్యారడైజ్' షూటింగ్ తుదిదశకు చేరుకుంది. ఆగస్ట్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది. దీని తర్వాత ఆయన సుజీత్ దర్శకత్వంలో 'బ్లడీ రోమియో' సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే.







# సుకుమార్ - దేవిశ్రీ ప్రసాద్ కాంబోకి బ్రేక్.. రామ్ చరణ్ సినిమా నుండి డీఎస్పీ ఔట్?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, క్రేజీ డైరెక్టర్ సుకుమార్ కలయికలో రూపుదిద్దుకోబోతున్న అత్యంత ప్రతిష్ఠాత్మక పాన్-ఇండియా చిత్రం చ=జ17 మ్యూజిక్ డైరెక్టర్ మార్పుకు సంబంధించి ఇండస్ట్రీలో ఒక సంచలన వార్త చక్కర్లు కొడుతోంది. ఈ భారీ ప్రాజెక్ట్ నుండి సుకుమార్ ఆస్థాన సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ తప్పుకున్నట్లు ఫిలిం నగర్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ హిట్ 'రంగస్థలం' తర్వాత రాబోతున్న సినిమా కావడంతో, దేవిశ్రీ ఈ ప్రాజెక్ట్‌లో లేరనే ప్రచారం మెగా అభిమానులతో పాటు సినీ ప్రియులను తీవ్ర ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ షాకింగ్ మార్పు వెనుక ఇటీవల విడుదలైన 'పుష్ప 2: ది రూల్' చిత్రం సమయంలో తలెత్తిన కొన్ని క్రియేటివ్ డిఫరెన్సెస్ ఉన్నట్లు తెలుస్తోంది. పుష్ప 2 బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ (దీ+వీ) మరియు రీ-రికార్డింగ్ పనులలో అనుకున్న సమయానికి అవుట్‌పుట్ రాకపోవడం, ఆ కారణంగా ఇతర మ్యూజిక్ డైరెక్టర్ల సేవలను సుకుమార్ ఉపయోగించుకోవాల్సి రావడం వంటి పరిణామాల వల్లే దేవిశ్రీతో సుకుమార్ బంధానికి బ్రేక్ పడిందని ఇండస్ట్రీ టాక్. ఈ క్రమంలోనే దేవిశ్రీ ప్రసాద్ స్థానంలో సరికొత్త సంగీతాన్ని అందించేందుకు బాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ శాశ్వత్ సచ్‌దేవ్‌తో పాటు కోలీవుడ్ యంగ్ సెన్సేషన్స్ హర్షవర్ధన్ రామేశ్వర్ లేదా సాయి అభ్యంకర్ ల పేర్లను సుకుమార్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. 2024 హోలీ సందర్భంగా ఈ సినిమాను అధికారికంగా ప్రకటించినప్పుడు పోస్టర్‌పై దేవిశ్రీ ప్రసాద్ పేరే ఉన్నప్పటికీ, తాజా మార్పులపై మైత్రీ మూవీ మేకర్స్ లేదా సుకుమార్ టీమ్ నుండి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ప్రస్తుతం సుకుమార్ స్క్రిప్ట్ వర్క్‌ను పక్కాగా సిద్ధం చేసే పనిలో ఉండగా, రామ్ చరణ్ తన ప్రస్తుత చిత్రం 'పెద్ది' పూర్తయిన తర్వాత దసరా సీజన్ ముగిశాక ఈ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించే అవకాశం ఉంది, అప్పటివరకు ఈ మ్యూజిక్ డైరెక్టర్ సస్పెన్స్‌కు తెరపడకపోవచ్చు.

# మళ్లీ గ్యాప్ తీసుకుంటే మా ఇంటికొచ్చి కొట్టండి



అక్కినేని కుటుంబం నుంచి హీరోగా ఎంట్రీ ఇచ్చిన అఖిల్ అక్కినేని కెరీర్‌లో ఇప్పటివరకు ఆశించిన స్థాయి విజయం అందుకోలేకపోయినా, కొత్త ఉత్సాహంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన నటించిన తాజా చిత్రం లెనిన్ జూలై 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అఖిల్ తన కెరీర్, మూడు సంవత్సరాల విరామం, భవిష్యత్ ప్రణాళికలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మూడు సంవత్సరాలుగా తన నుంచి సినిమా రాకపోవడంతో అభిమానులు నిరాశ చెందారని అఖిల్ అన్నారు. ఇంత పెద్ద గ్యాప్ వచ్చినందుకు ముందుగా అభిమానులందరికీ క్షమాపణలు చెబుతున్నాను. కానీ ఇకపై సినిమాల మధ్య ఇంత విరామం ఉండదు. వరుసగా సినిమాలు చేస్తాను. ఒకవేళ మళ్లీ ఇంత సమయం తీసుకుంటే మా ఇంటికొచ్చి నన్ను కొట్టండి. ఆ బాధ్యతను నేనే తీసుకుంటున్నాను అంటూ ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. 'లెనిన్' విడుదలైన వెంటనే ఇప్పటికే విన్న పలు కథల్లో మంచి ప్రాజెక్టులను ఎంపిక చేసి బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయనున్నట్లు వెల్లడించారు. గత చిత్రం ఏజెంట్ తర్వాత ఎందుకు కనిపించలేదన్న ప్రశ్నకు కూడా అఖిల్ సమాధానం ఇచ్చారు.సినిమా విడుదలైన మూడు నెలల తర్వాత ప్రమాదవశాత్తూ బాత్రూమ్‌లో జారి గాజు ముక్కలపై పడటంతో ఎడమ చేతికి తీవ్ర గాయమైందని తెలిపారు. ఆ ప్రమాదం కారణంగా రెండు శస్త్రచికిత్సలు చేయాల్సి వచ్చిందని, మొత్తం 48 కుట్లు పడ్డాయని చెప్పారు. ఆ గాయం నుంచి పూర్తిగా కోలుకోవడానికి దాదాపు 16 నెలలు పట్టిందని, అనంతరం సరైన కథ కోసం కూడా కొంత సమయం కేటాయించాల్సి వచ్చిందని వివరించారు.ఇటీవల విశాఖపట్నంలో జరిగిన 'లెనిన్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో కూడా అఖిల్ భావోద్వేగంగా మాట్లాడారు. ఈసారి నేను ఎక్కువగా మాట్లాడను. నా సినిమానే మాట్లాడుతుంది. గత కొద్ది రోజులుగా విశ్రాంతి లేకుండా పని చేస్తున్నా, అభిమానుల ప్రేమ, ఉత్సాహం నాకు కొత్త శక్తిని ఇచ్చాయి. ఈసారి నన్ను నమ్మండి అని ఆయన అన్నారు. దర్శకుడు మురళీ కిశోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న 'లెనిన్'లో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రాన్ని అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మించారు.ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన లభించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈ చిత్రంతో అఖిల్ తన కెరీర్‌లో బలమైన విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

వార్తాతరంగాలు



# రామమందిర విరాళాల దోపిడీకి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లే బాధ్యత వహించాలి

అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లే కారణమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. అధికారాన్ని నిలుపుకోవడానికి ఎస్ఐఆర్, డీలిమిటేషన్‌ను వాడుకుంటూ బీజేపీ సర్కార్ 'ఓట్ చోరీ' చేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం మతాన్ని వాడుకోవడమే కాకుండా, ఎన్నికల అవకతవకల ద్వారా ప్రజాస్వామ్య సంస్థలను కూడా బలహీనపరుస్తోందని మండిపడ్డారు. కర్ణాటకలోని చిక్కబళ్లాపురలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మల్లికార్జున ఖర్గే ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కేంద్రంలోని అధికార ఎన్‌డీఏ సర్కార్‌పై తీవ్ర విమర్శనాస్త్రాలు సంధించారు. “అయోధ్యలో దేవుడి పేరుతో ఎంత దోపిడీ జరుగుతోందో మీరు చూశారు. అయోధ్యలో ఏం జరిగింది? పేదవాళ్లు విరాళాలను దుర్వినియోగం చేశారా? దళితులు చేశారా? రైతులు చేశారా? ఎవరూ కాదు. ఆర్ఎస్ఎస్, బీజేపీలతో సంబంధం ఉన్నవారే ఈ దోపిడీ చేశారు. అయోధ్య రామ మందిరంలో సుమారు రూ. 20,000 కోట్ల విలువైన ఆస్తులను దోచుకున్నారు. రామ మందిరానికి విరాళంగా ఇచ్చిన బంగారం, వెండి, చివరికి ఇటుకలను కూడా దోచుకున్నారు. ప్రతిరోజూ దేవుడి నామం జపిస్తారు. కానీ దేవుడి పేరుతో దోపిడీకి పాల్పడుతున్నారు. “

**పాలనపై కాకుండా ఎన్నికలపైనే బీజేపీ దృష్టి : ఖర్గే**

బంగాల్, మహారాష్ట్ర, హరియాణా, అసోం వంటి రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ద్వారా బీజేపీ 'ఓట్ చోరీ'కి పాల్పడిందని ఖర్గే ఆరోపించారు. అధికారంలో కొనసాగడానికి కమలం పార్టీ రాజ్యాంగబద్ధ సంస్థలను దుర్వినియోగం చేస్తోందన్నారు. బీజేపీ/ఆర్ఎస్ఎస్ ఓట్లను చోరీ చేస్తున్నాయని దుయ్యబట్టారు. దేవుడి సంపదను దోచుకుంటున్నాయని విమర్శించారు. ఇటువంటి దుర్వినియోగాన్ని నివారించడానికి బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు, ఒకే దేశం- ఒకే ఎన్నిక బిల్లు వంటి వాటిని సభ ముందుకు తీసుకురావాలని బీజేపీ చూస్తోందన్నారు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, ఆహార భద్రతా చట్టం



వంటి సంక్షేమ చర్యలను ఎన్‌డీఏ సర్కార్ బలహీనపరుస్తోందని మండిపడ్డారు. మోదీ ప్రభుత్వం పరిపాలనపై కాకుండా కేవలం ఎన్నికలపైనే దృష్టి సారిస్తోందని ఎద్దేవా చేశారు.

“రాబోయే వర్షాకాల సమావేశాల్లో బీజేపీ డీలిమిటేషన్ బిల్లును తీసుకురావాలనుకుంటోంది. డీలిమిటేషన్ ద్వారా తమకు అనుకూలమైన రీతిలో పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాలను మార్చాలనుకుంటోంది. బీజేపీ ఇప్పటికే అసోంలో డీలిమిటేషన్ చేసింది. ఇప్పుడు దేశవ్యాప్తంగా దీనిని అమలు చేయాలని చూస్తోంది. కాంగ్రెస్ ఒకసారి దీనిని వ్యతిరేకించి, దానిని ఉపసంహరించుకునేలా బీజేపీని ఒత్తిడి చేసింది. అంబేద్కర్ ఆధునిక భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు రూపశిల్పి. బాబాసాహెబ్ అంబేద్కర్ 140 కోట్ల మంది భారతీయుల తలరాతను రాశారు. ఆయన లేకపోయి ఉంటే దళితులకు రాజకీయ హక్కులు, విద్య, ప్రాతినిధ్యం లభించేవి కావు. అంబేద్కర్ వల్లే ప్రతి భారతీయుడికి ఓటు హక్కు లభించింది. రాజ్యాంగ విలువలు బలహీనపడితే ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం ప్రమాదంలో పడుతుంది. రాజ్యాంగాన్ని ప్రజలు పరిరక్షించాలి. ఏ పేదవాడూ ఆకలితో ఉండకూడదనేది మన లక్ష్యం కావాలి. ప్రజలకు పని, ఆహారం, గౌరవం ఇవ్వాలి. కానీ బీజేపీ కేవలం ఓట్ల గురించే ఆలోచిస్తోంది”

**విరాళాల చోరీపై మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు : మాణికం ఠాగూర్?**

అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగంపై ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు మాణికం ఠాగూర్? ప్రశ్నించారు. రామమందిర విరాళాలకు సంబంధించి ఆర్థిక కుంభకోణం జరిగిందని ఆరోపించారు. ఈ అంశంపై ప్రధాని మోదీ ఇంతవరకు ఎందుకు స్పందించలేదని అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ ఆలయాలను ఉపయోగించి నిధులు సేకరిస్తున్నాయని విమర్శించారు.

**వీహెచ్‌పీది రాజకీయ ప్రేరేపిత లేఖ : ఆప్**

రామ మందిరంలో విరాళాల చోరీ గురించి ప్రతిపక్షాలు చేసే ఆరోపణలను కూడా పరిశీలించాలని విశ్వ హిందూ పరిషత్ అంతర్జాతీయ అధ్యక్షుడు అలోక్ కుమార్ అయోధ్య పోలీసులకు లేఖ రాయడంపై ఆప్ స్పందించింది. ఈ లేఖను రాజకీయ ప్రేరేపితమైనదిగా అభివర్ణించింది. శ్రీరాముడికి సంబంధించిన విషయాల్లో కూడా వివక్ష ఎందుకు? అని ప్రశ్నించింది. ఈ మేరకు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ వ్యాఖ్యానించారు.

**బీజేపీపై ఉద్ధవ్ ఫైర్**

అయోధ్య రామ మందిరంలో విరాళాల దుర్వినియోగంపై శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే ఆదివారం 'రామ రక్ష' ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అధికార బీజేపీయే లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. దోపిడీకి పాల్పడే హిందువులే అధికారంలో ఉన్నారని కాషాయపార్టీని ఉద్దేశించి ఆరోపించారు. రామాలయ విరాళాల చోరీపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. హిందుత్వను దుర్వినియోగం చేసి ఎవరైనా ఆలయాన్ని దోచుకుంటే, హిందువులు వారిని వదిలిపెట్టరని హెచ్చరించారు. “దోపిడీకి పాల్పడే హిందువులు దేశంలో అధికారంలో ఉండటం దురదృష్టకరం. ఒక దొంగను తన దోపిడీ గురించి విచారణ జరపమని అడగలేం. అయోధ్యలో విరాళాల చోరీ ట్రైలర్ మాత్రమే. కాశీ, మధుర ఇంకా చాలా మిగిలే ఉన్నాయి. కాశీ, మధురలో ఏం జరుగుతుందోనని నేను ఆందోళన చెందుతున్నాను. మేము ధైర్యవంతులం. దేశాన్ని ప్రేమించే హిందువులం, కానీ మూర్ఖులం కాదు” అని ఉద్ధవ్ పేర్కొన్నారు.

# అయోధ్య రామమందిర విరాళాల కేసులో దోషులకు కఠిన శిక్ష పడాలి

అయోధ్య రామ మందిర విరాశాల అవకతవకలపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్? (ఆర్ఎస్ఎస్) అధినేత ఆదివారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటన తీవ్రంగా ఖండించదగినదని, దోషులను కఠినంగా శిక్షించాలని ఈ సంస్థ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలే చేసిన ప్రకటననే ఆయన బలపరిచారు. ఇంతకు మించి అదనపు వ్యాఖ్యలు చేయడానికి ఆయన నిరాకరించారు. 'సన్మార్గ? మైండ్ వెల్నెస్?' ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా విలేకరులతో మాట్లాడిన ఆయన, ఒక రోజు క్రితం ఆర్ఎస్ఎస్ విడుదల చేసిన అధికారిక ప్రకటనను చూడాలని కోరారు.

శుక్రవారం హోసబలే మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. “తరాల పోరాటాలు, కోట్ల మంది రామభక్తుల అంకిత భావం, త్యాగం, బలిదానాల వల్ల శ్రీరామ జన్మభూమిపై నిర్మించిన ఈ అద్భుత ఆలయం యావత్ హిందూ సమాజానికి భక్తి, శ్రద్ధ, విశ్వాసాలకు కేంద్రంగా మారింది. అయితే ఈ అయోధ్య రామమందిరంలో ఉంచిన విరాళాల దొంగతనం ఒక దురదృష్టకర ఘటన. ఇది మొత్తం సమాజం, రామభక్తుల మనోభావాలను, భక్తిని గాయపరిచింది. మనందరినీ ఎంతగానో గాయపరిచింది. ఇది తీవ్రంగా ఖండించదగినది. కనుక దర్యాప్తులో దోషులుగా తేలిన ఎవరికైనా కఠినమైన శిక్ష పడేలా చూడడం అత్యవసరం” అని అన్నారు. మరోవైపు అయోధ్య రామ మందిరం విరాళాల దుర్వినియోగం ఆరోపణల కేసు రాజకీయంగా మరింత వేడెక్కుతోంది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ తాజాగా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. మరోవైపు విశ్వ హిందూ పరిషత్ (ఎవూ) ప్రతిపక్ష నేతలు చేసిన ఆరోపణలపైనా దర్యాప్తు జరపాలని డిమాండ్ చేసింది. దీంతో ఈ కేసు రాజకీయంగా కొత్త మలుపు తిరిగింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆదివారం రోజు మీడియాతో మాట్లాడుతూ బీజేపీపై విరుచుకుపడ్డారు. బీజేపీ రాజకీయ వ్యూహం ఇప్పుడు 'ఓటు చోరీ, సీటు చోరీ, చందా చోరీ' గా మారిందని విమర్శించారు. అయోధ్య రామ మందిరం కోసం భక్తులు సమర్పించిన వేల కోట్ల రూపాయల విరాళాల్లో భారీ



స్థాయిలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇప్పటివరకు స్పందించకపోవడం ఆశ్చర్యకరమని అన్నారు.

రామ మందిరం నిర్మాణానికి రాజకీయంగా క్రెడిట్ తీసుకున్న నాయకులు ఇప్పుడు ఈ ఆరోపణలపై ఎందుకు మౌనం వహిస్తున్నారని జైరాం రమేశ్ ప్రశ్నించారు. ' రామ మందిరం నిర్మాణం, అలాగే 2024 జనవరి 22న రామ మందిరం ప్రారంభోత్సవ ఘనతను తమ ఖాతాలో వేసుకున్న ప్రధాన మంత్రి- ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అయోధ్యను కోల్పోయినప్పటికీ- దీనిపై ఏదైనా ప్రకటన చేస్తారని మేం ఆశిస్తున్నాం. కానీ వారు పూర్తిగా మౌనంగానే ఉన్నారు.' అని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. ఈ కేసును సిట్టింగ్ సుప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని, నిందితులపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ 'చందా దో.. ధందా లో' అనే విధానమే బీజేపీ రాజకీయ సంస్కృతిలో భాగమని ఆరోపించారు. ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని సుప్రీం కోర్టు రద్దు చేసిందని, విరాళాల రాజకీయాలు బీజేపీ డీఎన్ఏలో భాగమని ఆయన ఆరోపించారు.

**'ప్రతిపక్ష నేతల్నీ విచారించాలి- ఆధారాలు లేకుంటే'**

ఇక ఇదే సమయంలో విశ్వ హిందూ పరిషత్ అంతర్జాతీయ అధ్యక్షుడు అలోక్ కుమార్ మరో కీలక డిమాండ్ చేశారు. రామ మందిరం విరాళాల దుర్వినియోగం కేసుపై బహిరంగంగా ఆరోపణలు చేసిన ప్రతిపక్ష నేతల్ని కూడా దర్యాప్తు అధికారులు విచారించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్, ఆప్ ఎంపీ సంజయ్ సింగ్, సమాజ్ వాదీ పార్టీ నేత రామ్ గోపాల్ యాదవ్ చేసిన వ్యాఖ్యల నిజానిజాల్ని పరిశీలించాలని సూచించారు. ఈ నేతలు తమ ఆరోపణలకు తగిన ఆధారాలు సమర్పిస్తే వాటిని దర్యాప్తులో భాగంగా పరిగణించాలని, ఆధారాలు లేకుండా ప్రజల్ని తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు చేసి ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలని అలోక్ కుమార్ తన లేఖలో పేర్కొన్నారు.

**అన్ని కోణాల్లో సిట్ విచారణ**

ఈ కేసులో యూపీ సర్కార్ ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (౹ు) విచారణను కొనసాగిస్తోంది. సిట్ ప్రాథమిక నివేదిక ఆధారంగా జూన్ 25న ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, ఇప్పటివరకు 8 మందిని అరెస్ట్ చేశారు. నిందితుల్లో ఆరుగురి వద్ద నుంచి సుమారు రూ. 80 లక్షల వరకు నగదు, కొంత విదేశీ కరెన్సీ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. మరోవైపు తీర్థ క్షేత్ర ట్రస్ట్ జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్, మాజీ ట్రస్టీ అనిల్ మిశ్రా ఇప్పటికే తమ పదవులకు రాజీనామాలు చేశారు. కేసుపై అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ సభ్యుడు మహంత్ దినేంద్ర దాస్ మహారాజ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి దోషులెవరైనా కఠినంగా శిక్షించాలని అన్నారు. రామ మందిరం విరాళాల దుర్వినియోగం అత్యంత తీవ్రమైన నేరమని పేర్కొన్న ఆయన, ఆలయంలో పూజా కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతున్నాయన్నారు. విరాళాల నిర్వహణలో పారదర్శకతను మరింత బలోపేతం చేశామని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుండగా, రాజకీయ ఆరోపణలు- ప్రత్యారోపణలు మరింత వేడెక్కుతున్నాయి.

# భారీ వర్షాలతో ముంబయి అతలాకుతలం

ముంబయిని భారీ వర్షాలు, ఈదురుగాలులు అతలాకుతలం చేస్తున్నాయి. దీనితో ఆదివారం ఇండిగోకు చెందిన నాలుగు విమానాలు రద్దు కాగా, వివిధ సంస్థలకు చెందిన 13 ల్యాండింగ్ విమానాలను సమీపంలోని విమానాశ్రయాలకు దారి మళ్లించామని, అవి సురక్షితంగా ముంబయిలోనే ల్యాండ్? అయ్యాయని అధికారిక వర్గాలు తెలిపాయి. భారీ వర్షాలు, ఈదురు గాలుల వల్ల ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరాల్సిన 90 శాతం విమానాలు గంటకు పైగా ఆలస్యంగా నడుస్తున్నాయి. రావాల్సిన విమానాల్లో 45 శాతం ఆలస్యంగా నడుస్తున్నాయి. దీనితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదానీ గ్రూప్?, ఎయిర్?పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) సంయుక్తంగా ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సదరు ఎయిర్‌పోర్టు అధికారులు ఇవాళ ఒక ప్రకటన విడుదల చేశారు. “ఉదయం సుమారు 10.17 గంటల సమంయలో గంటకు 42 నాట్స్ వేగంతో వీచిన బలమైన గాలులు, భారీ వర్షం కారణంగా విజిబిలిటీ తగ్గింది. ఈ ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల రన్?వే కార్యకలాపాలు ప్రభావం చూపాయి. నియమ, నిబంధనల ప్రకారం, ప్రయాణికులు, విమానాలు, గ్రౌండ్ సిబ్బంది భద్రతను దృష్టిలో ఉంచుకొని రన్?వే కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశాం” అని తెలిపింది. వాతావరణ పరిస్థితులు మెరుగుపడిన తర్వాత, ఒక గంట వ్యవధిలోనే రన్?వేపై సాధారణ కార్యకలాపాలు మళ్లీ ప్రారంభమైనట్లు వారు తెలిపారు. రద్దు అయిన నాలుగు ఇండిగో విమానాల్లో 6ఈ 395 (ఢిల్లీ-ముంబయి), 6ఈ 5273 (ముంబయి-ఇండోర్), 6ఈ 552 (ఇండోర్-ముంబయి), 6ఈ 6613 (ముంబయి-ఢిల్లీ) ఉన్నట్లు సమాచారం. ఎయిర్? ట్రాఫిక్ కంట్రోల్? (ఏటీసీ) వర్గాల సమాచారం ప్రకారం, ఈ విమానాశ్రయం రోజుకు 980 నుంచి 1000 విమానాల రాకపోకలను నిర్వహిస్తుంది. ఇక్కడ గంటకు సగటున 48 విమానాల రాకపోకలు జరుగుతుంటాయి.

**అంబానీ కాన్వాయ్‌కు తప్పిన ప్రమాదం**

ప్రముఖ వ్యాపారవేత్త ముకేశ్ అంబానీ కాన్వాయ్?కు ఆదివారం పెను ప్రమాదం తప్పింది. పశ్చిమ శివారులోని బంద్రా ప్రాంతంలో ఒక భారీ చెట్టు అంబానీ కాన్వాయ్ ముందే కూలిపోయింది. దీనితో అందులోని వారికి పెను ప్రమాదం తప్పింది. చెట్టు కూలడంతో కాసేపు ట్రాఫిక్? జామ్ ఏర్పడింది. అయితే అధికారులు సదరు చెట్టును తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేసింది. కుర్లాలోని కమాని ప్రాంతంలోని నవపాడలో ఒక చెట్టు కూలడంతో 63 ఏళ్ల యూనస్ కుందవాలా మృతి చెందాడు.

## హర్మూజ్‌లో ప్రయాణించే నౌకలకు రుసుం.. మిత్రదేశాలకు ఇరాన్ రాయితీ!



ప్రపంచ ఇంధన వాణిజ్యంలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిలో ప్రయాణించే వాణిజ్య నౌకలపై సేవా రుసుములు వసూలు చేయనున్నట్లు ఇరాన్ ప్రకటించింది. అమెరికాతో కుదుర్చుకున్న 60 రోజుల ఉచిత ప్రయాణ ఒప్పందం ముగిసిన తర్వాత ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. అయితే, కష్టకాలంలో తమకు మద్దతుగా నిలిచిన స్నేహపూర్వక దేశాలకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తామని తెలిపింది. చైనాలోని ఇరాన్ రాయబారి అబ్దుల్‌రెజా రహ్మానీ ఫజ్లీ శనివారం బీజింగ్‌లో జరిగిన వరల్డ్ పీస్ ఫోరంలో ఈ వివరాలు వెల్లడించారు. ఈ రుసుములను టోల్ ఫీజుగా పరిగణించరాదని, నౌకల భద్రత, ట్రాఫిక్ పర్యవేక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి సేవలు అందించినందుకు మాత్రమే వసూలు చేస్తున్నామని ఆయన వివరించారు. ఈ కొత్త ఏర్పాట్ల కోసం ఒమన్‌తో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. “హర్మూజ్ మా ప్రాదేశిక జలాల్లో భాగం కాబట్టి, మేము కచ్చితంగా సేవా రుసుములను వసూలు చేస్తాం” అని ఆయన అన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో అమెరికా-ఇరాన్ మధ్య జరిగిన యుద్ధం తర్వాత ఇరు దేశాల మధ్య సయోధ్య కుదిరింది. ఇందులో భాగంగా 60 రోజుల పాటు హర్మూజ్ జలసంధిలో నౌకల ఉచిత ప్రయాణానికి జూన్ మధ్యలో ఒప్పందం కుదిరింది. అయితే, ఈ జలసంధిలో ఎలాంటి రుసుములను అంగీకరించబోమని, అంతర్జాతీయ నౌకాయానానికి స్వేచ్ఛగా అందుబాటులో ఉండాలని అమెరికా వాదిస్తోంది. యుద్ధ సమయంలో ఇరాన్ ఈ జలసంధిని మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడి ధరలు పెరిగాయి. కాల్పుల విరమణ తర్వాత రాకపోకలు పునఃప్రారంభమయ్యాయి. ఇరాన్ తాజా నిర్ణయం ప్రపంచ షిప్పింగ్ ఖర్చులు, చమురు ధరలపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని అంతర్జాతీయ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.

## ఎన్నికల బరిలోకి ప్రశాంత్ కిశోర్



ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నారు. బీహార్‌లోని బంకిపుర్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉపఎన్నికలో ఆయన పోటీ చేయనున్నట్టు జన్ సురాజ్ పార్టీ (జేఎస్ పీ) చీఫ్ మనోజ్ భారతి ఆదివారం ప్రకటించారు. దశాబ్దాలుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న ఈ స్థానం నుంచి కిశోర్ బరిలో దిగుతుండటంతో ఆయన రాజకీయ అరంగేట్రంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గతంలో ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్లడంతో ఈ ఉపఎన్నిక అనివార్యమైంది. బంకిపుర్ స్థానంలో బీజేపీ దశాబ్దాలుగా వరుస విజయాలు సాధిస్తోంది. ఈ సందర్భంగా ప్రశాంత్ కిశోర్ మాట్లాడుతూ, పార్టీ పూర్తి విశ్వాసంతో, శక్తియుక్తులతో ఈ ఉపఎన్నికలో పోరాడుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయాలకు ఈ విజయమే పునాది వేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. “గత నాలుగేళ్లుగా జన్ సురాజ్ నా జీవితంగా మారింది. బీహార్‌లో మార్పు లక్ష్యం నెరవేరే వరకు ఇదే నా ధ్యేయం. బంకిపుర్ ఉపఎన్నికలో పోటీ చేసే బాధ్యతను ఆ లక్ష్యం దిశగా ఒక అడుగుగా భావిస్తున్నాను” అని కిశోర్ తెలిపారు. తనపై నమ్మకముంచిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బంకిపుర్ ఉపఎన్నికకు జులై 30న పోలింగ్ జరగనుండగా, ఆగస్టు 3న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో కిశోర్‌కు మద్దతిస్తామని కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. అయితే, బీజేపీ కంచుకోటను బద్దలుకొట్టే ప్రయత్నంలో రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) కూడా పీకేకు మద్దతు ఇస్తుందా లేదా అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

## గ్యాస్ సరఫరాపై అత్యవసర ఆంక్షలు ఎత్తివేత




సహజవాయువు సరఫరాపై విధించిన అత్యవసర ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. పశ్చిమాసియా నుంచి హర్మూజ్ జలసంధి ద్వారా ద్రవీకృత సహజవాయువు (ఎల్ఎన్‌జీ) రవాణా తిరిగి సాధారణ స్థితికి చేరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ శనివారం ప్రకటించింది. ఈ మేరకు 'నేచురల్ గ్యాస్ (సరఫరా నియంత్రణ) ఆర్డర్, 2026'ను సవరించినట్లు తెలిపింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా హర్మూజ్ జలసంధి మార్గంలో ఎల్ఎన్‌జీ నౌకల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో సరఫరా సంస్థలు 'ఫోర్స్ మేజర్' ప్రకటించాయి. ఈ నేపథ్యంలో, ఈ ఏడాది మార్చి 9న కేంద్రం అత్యవసర నిబంధనలను అమల్లోకి తెచ్చింది. దేశీయ గ్యాస్, దిగుమతి చేసుకున్న ఎల్ఎన్‌జీని గృహ అవసరాల (పీఎన్‌జీ), రవాణా రంగం (సీఎన్‌జీ), ఎల్పీజీ ఉత్పత్తి, ఎరువుల కర్మాగారాల వంటి కీలక రంగాలకు మాత్రమే కేటాయించింది. పెట్రోకెమికల్స్, విద్యుత్ ప్లాంట్ల వంటి ప్రాధాన్యత లేని రంగాలకు సరఫరాలో కోతలు విధించింది. ప్రస్తుతం పశ్చిమాసియాలో కాల్పుల విరమణ అమలు, శాంతి చర్చలు జరుగుతుండటంతో పరిస్థితులు చక్కబడ్డాయని, సముద్ర మార్గంలో రవాణా సాధారణ స్థితికి చేరుకుందని మంత్రిత్వ శాఖ వివరించింది. అందుకే, అత్యవసర చర్యలు ఇక అవసరం లేదని పేర్కొంది. సంక్షోభ సమయంలో విధించిన మూడు అత్యవసర నిబంధనల్లో ఇది చివరిది. ఇప్పటికే రిఫైనరీలు ఎల్పీజీ ఉత్పత్తిని పెంచాలన్న ఆదేశాలను, బల్క్ డీజిల్ అమ్మకాలపై ఆంక్షలను ప్రభుత్వం ఉపసంహరించుకుంది.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137